Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 37 | మంగళవారం | డిసెంబర్ 2, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No :37 | Tuesday | 2 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi, visakhapatnam Circulated at Andharapradesh & Telangana



## సభలో డ్రామాలు వద్దు..

- పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవు
- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించాలని వ్యాఖ్యలు
- భారత్ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక ప్రగతిని ప్రపంచం గమనిస్తోందని వెల్లడి

2 పేజీలో..



# వైసీపీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

- కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
- పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి
- విజన్ తోనే అభివృద్ధి - కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ
- 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు
- చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం
- ఉంగుటూరులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు





ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించాం :** ఈ నెల 14వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతుంది. ఇప్పటి వరకూ పింఛన్ల కోసం రూ. 50,763 కోట్లు ఖర్చు చేశాం. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు.

2 పేజీలో..



మణిపూర్ జిఎస్‌టి బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా

## సీతారామన్

న్యూఢిల్లీ : నేటి నుంచి డిసెంబర్ 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల తొలిరోజైన నేడు లోకసభలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మూడు బిల్లలును ప్రవేశపెట్టారు. మణిపూర్ జిఎస్‌టి (రెండవ సవరణ) బిల్లు 2025తోపాటు సెంట్రల్ ఎక్సైజ్ చట్టం, హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025లను సవరించే బిల్లును కూడా ఆమె ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ఆరోగ్యకర సమాజంతోనే

వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలు

# సాధ్యం




- నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల పీహెచ్‌సీలలో ఏఆర్టీ మందులు
- 42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.

వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు.

2 లో

## నేనున్నాను..అన్ని పరిష్కరిస్తా...



- టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్
- ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు.

2 పేజీలో..

**వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి :** దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ

ప్రైవేటు ఆలయాలపై ప్రత్యేక

# దృష్టి పెట్టండి

## పండుగల సీజన్ వస్తోంది...రద్దీ ఉంటుంది

- ఆలయ నిర్వాహకులు చేసే ఏర్పాట్లపై పర్యవేక్షణ పెట్టండి
- ఆలయానికి వచ్చే భక్తుల రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తుల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు వస్తున్నాయి, కాబట్టి అన్ని ఆలయా ల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

2 పేజీలో..





శ్రీలంకలో 334కి చేరిన

## మృతుల సంఖ్య

కొలంబో : దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడుతోంది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంత య్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరి యలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సు మారు 11లక్షలకు పైగా ప్రజలు తుపా నుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది

- మిగతా 2లో..

ఎందుకు అనారోగ్య సమస్యలు

# తలెత్తుతున్నాయి..

- తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా
- తాళ్లవలసలో వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యారోగ్య శాఖ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు.

తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలుకుం టున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు.


2 పేజీలో..

## సంపాదకీయం

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమిా ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పలకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్‌ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలను చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులు ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాలు నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమిగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పలను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమిని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరిం చనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవు. అప్పుల తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తోన్న భరోసా దారుణం.

# సభలో డ్రామాలు వద్దు..



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో డ్రామాలు వద్దని, దేశానికి అవసరమైన 'డెలివరీ' (ఫలితాలు) పైనే దృష్టి పెట్టాలని సోమవారం స్పష్టం చేశారు. నినాదాలు చేయడానికి బయట చాలా వేదికలు ఉన్నాయని, పార్లమెంటును మాత్రం విధాన రూపకల్పనకు పరిమితం చేయాలని ఆయన గట్టిగా సూచించారు. సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ఎదుట మాట్లాడిన ప్రధాని, ఫలవంతమైన చర్చలు జరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ఈ శీతాకాల సమావేశాలు కేవలం ఒక సంప్రదాయం కాదని, దేశాన్ని శరవేగంతో ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నాలకు కొత్త శక్తినిచ్చే మార్గమని ప్రధాని అన్నారు. "భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తితో జీవిస్తోంది. ఇటీవలి బీహార్ ఎన్నికల్లో భారీగా పోలైన ఓటింగ్, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ప్రజాస్వామ్యం ద్వారా ఫలితాలు సాధించగలమని భారత్ నిరూపించింది. ప్రపంచం మన ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల బలాన్ని నిశితంగా గమనిస్తోంది" అని ఆయన వివరించారు.

విపక్షాల వైఖరిని ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. "దేశం కోసం పార్లమెంటు ఏం ఆలోచిస్తోంది, ఏం చేయాలనుకుంటోంది అనే దానిపై ఈ సమావేశాల్లో దృష్టి సారించాలి. ఇటీవలి ఎన్నికల ఓటమి బాధ నుంచి విపక్షాలు బయటకు వచ్చి, తమ బాధ్యతను నిర్వర్తించాలి. కానీ దురదృష్టవశాత్తూ కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటమిని అంగీకరించలేకపోతున్నాయి" అని మోదీ విమర్శించారు. బీహార్ ఎన్నికలు ముగిసి రోజులు గడిచినా, వారి మాటలు వింటుంటే ఓటమి బాధ ఇంకా వదిలినట్టు లేదని ఆయన ఎద్దేవా చేశారు.సభలో కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.

"తొలిసారి ఎన్నికైన వారు, యువతరం ఎంపీలు సభలో మాట్లాడలేకపోతున్నారు. తమ ప్రాంత సమస్యలను వినిపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికి అనుకూలంగా మాట్లాడినా వారిని అడ్డుకుంటున్నారు. వారికి అవకాశం కల్పించడం మనందరి బాధ్యత" అని ఆయన అన్నారు."డ్రామాలు చేయడానికి చాలా చోట్లున్నాయి, ఎవరైనా అక్కడ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ జరగాల్సింది డెలివరీ, డ్రామా కాదు. నినాదాలు చేయడానికి దేశం మొత్తం ఉంది. ఎక్కడ ఓడిపోయారో అక్కడ నినాదాలు చేశారు, రేపు ఎక్కడ ఓడిపోతారో అక్కడ కూడా చేయొచ్చు. కానీ పార్లమెంటులో మాత్రం విధానాలపైనే దృష్టి పెట్టాలి" అని ప్రధాని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో నెగిటివిటీ పనికొస్తుందేమో గానీ, దేశ నిర్మాణానికి సానుకూల దృక్పథమే అవసరమని ఆయన హితవు పలికారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేకత కారణంగా సొంత రాష్ట్రాల్లో పర్యటించలేని స్థితిలో ఉన్నాయని, అలాంటి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.పి. రాధాకృష్ణన్‌కు ప్రధాని అభినందనలు తెలిపారు.

# వైసీపీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం

63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50 వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533 మందికి రూ.3 కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2 నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అర్హులందరికీ సంక్షేమం వర్తింపు**

ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు**

వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. వాటర్ సెక్యూరిటీ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ద్వారా సాగును లాభసాటి చేసేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలి. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

**20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు**

మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అందుకు ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయతే కారణం. దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం మొదటిసారి. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఓసారి జాబ్ మేళాలు నిర్వహిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్ లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి ఊసే లేదు**

గత పాలకులకు దోచుకోవడం, దాచుకోవడమే తెలుసు. అభివృద్ధి అంటే వారికి నచ్చదు. గతంలో నేను ముఖ్యమంత్రిగాచేసిన అభివృద్ధిని తర్వాత వచ్చినవాళ్లు అడ్డుకోలేదు. గత పాలకులు మాత్రం రాష్ట్రాన్ని గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. గంజాయి డాన్ గా మారిన ఓ మహిళ కూడా ఇప్పుడు బయట పడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఘటన ఒక్కటే చాలు. బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే తరహా నేరాలు రాష్ట్రంలో నడిపిస్తున్నారు. గత ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు జరిగాయి. ఆలయాలు, ప్రార్థనా మందిరాలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. జనవరి కల్లా గుంతలు పడిన రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టును తీసుకొచ్చాం. ప్రతి ఒక్కరి హెల్త్ కార్డులను డిజిటలైజ్ చేసే ప్రక్రియ చేపట్టాం. తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా మనదేశం నిలుస్తుంది. అప్పటికి మన స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. అంతకుముందు ప్రజా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రైవేటు ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి



జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవేక్షణపైన కూడా దృష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వదినాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు ఆలయ నిర్వాహకులు చేపడుతున్న చర్యల గురించి ముందుగా అధికారులకు తెలియజేయాలని ఆదేశిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భక్తుల రద్దీ నియంత్రణకు ముందుస్తుగా పోలీసుల అనుమతి తీసుకుని, అక్కడ తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. తద్వారా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా నిరోధించాలని అధికారులకు సూచించారు. వైకుంఠ ఏకాదశి, ధనుర్మాసం తదితర పర్వదినాలు, పండుగల వేళల్లో ఆలయాలకు వచ్చే భక్తులు రద్దీ నియంత్రణకు, ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి ఒక నిబంధనావళిని రూపొందించి అన్ని ప్రైవేటు ఆలయాలకు జారీ చేయాలన్నారు. ప్రైవేటు ఆలయాలు తమ పరిధి కాదనే నిర్లక్ష్యం అధికారుల్లో ఉండకూడదన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఆలయ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్తలదే అయినప్పటికీ, రద్దీ సమయాల్లో ఆయా ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో పరిశుభ్రతకు పెద్ద పీఠ వేయాలని విజయానంద్ ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో ఆలయాల్లో పారిశుధ్యలోపం రాకుండా, తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రబీకి ఎరువుల కొరత ఉండదు :** రబీ సీజన్‌కు ఎరువుల కొరత ఉండకుండా అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని విజయానంద్ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. దీనిపై వ్యవసాయశాఖాధికారులు స్పందిస్తూ ఇప్పటికే ఎక్కడా కూడా ఎరువులు కొరత లేకుండా చేశామని, రైతులకు ఎరువులు సమృద్ధిగా లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే రబీ సీజనలో రైతులకు సమృద్ధిగా ఎరువులు లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నామని, రబీ సీజన్‌లో ఎరువుల కొరత అనే సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలంతా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను మరింతగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, సీఈఓ ప్రఖర్ జైన్, ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ గీతాంజలి శర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ జాయింట్ డైరెక్టర్ మాలికా గార్గ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలు సాధ్యం

పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్‌ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతం కు తగ్గిందన్నారు. ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు. అయినా దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఘణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికి అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో 2030 నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 25 సంవత్సరాల క్రితం ఆనాడు హెచ్‌ఐవి సోకిందంటే ఒక డిప్రెషన్ కు లోనై జీవితం ఇక అయిపోయిందనే భావంతో ఉండేవారన్నారు. నేడు ధైర్యంగా నిలబడి ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపి హెచ్‌ఐవి సోకిన వారిలో ఆత్మస్థైర్యం నింపేవిధంగా అనేక మంది పని చేస్తున్నారు.. అలాంటి వారిలో నెట్ వర్క్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ లాంటివారిని ఉదాహరించవచ్చన్నారు. హెచ్‌ఐవి అంటే ప్రాణాలు పోతాయి అనే భావన ఇవాళ లేదని, ఎందుకంటే తాను గుంటూరులో మొదటిసారి ఏఆర్టీ సెంటర్ 2004 సంవత్సరంలో ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదటగా ఎవరైతే రిజిస్టర్ చేసుకున్నారో వారు ఇంకా జీవించి ఉన్నారన్నారు. ఎయిడ్స్ సోకడం వల్ల ప్రాణాలు పోవట్లేదు కదా అనే నిర్లక్ష్యం పనికిరాదని ఆ నిర్లక్ష్యం ఖరీదు ప్రాణం కాకూడదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా యువత గుర్తించుకోవాలన్నారు. కొంతమంది ఏ తప్పిదం లేకపోయినా రమణ లాంటి చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం అన్నారు. గత ఏడాది కొత్తగా నమోదైన ఎయిడ్స్ కేసుల్లో విచిత్రంగా ఐటీ ఉద్యోగస్థులు ఉండటం ఆందోళకర విషయమని అన్నారు. నేడు ఐటీ ఉద్యోగస్థులలో కూడా కేసులు పెరుగుతున్నాయంటే రెండో వైపు దీని తీవ్రతను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన, ప్రాణం పోతుందని భయపడాల్సిన అవసరం నేడు లేదన్నారు. సేఫ్ సెక్స్ మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లితండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లలకి సేఫ్ సెక్స్ గురించి ఎయిడ్స్ వ్యాప్తి పై ఖచ్చితంగా అవగాహన ఏర్పరచాలన్నారు. పాఠశాలల్లో ఎయిడ్స్ సోకిన విద్యార్థులు ఎవరన్నా ఉంటే వారి పట్ల వివక్ష చూపరాదని అది కూడా అన్ని రోగాల లాగా డయాబెటిస్, హైపర్టెన్షన్ లాంటి ఒక రోగంలా ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. దాదాపు 42 వేల మంది హెచ్‌ఐవీ వ్యాదిగ్రస్తులకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇవాళ పెన్షన్లు అందిస్తుందని, త్వరలో మిగిలిన అర్హులైన వారికి కూడా పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్‌ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. తొలుత స్నేహ, వాసవ్య మహిళా మండలి, శాంతి కల్చరల్ సొసైటీ కళాజాత లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# నేనున్నాను..అన్ని పరిష్కరిస్తా...

హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# ఎందుకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి..

చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు.

గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని %=ఔ% ద్వారా పరీక్షించగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, %ాజు (=ఔ%) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ %ఐవీఎూ%, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా...? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు... సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# శ్రీలంకలో 334కి చేరిన మృతుల సంఖ్య

నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

మంగళవారం, డిసెంబరు 02, 2025




# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్.యాసిన్

ప్రజాభూమి, వేంపల్లె

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్. యాసిన్ పేర్కొన్నారు. సోమవారం సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. అనంతరం యాసిన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇతరత్రా హామీలు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వమిదేనని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉందని యాసిన్ తెలిపారు.



# భవితకు బంగారు బాటవేస్తాం మనోధైర్యంతో ఉండండి...

## ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులు కండి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

తల్లిదండ్రులను కోల్పోయినంత మాత్రన మీరు అనాధులు కారని మేమందరం మీకు అండగా ఉండి భవిష్యత్కు బంగారు బాటలు వేస్తామని మనోధైర్యంతో ఉన్నత విద్యాను అభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేందుకు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అనాథ చిన్నారులకు భరోసా ఇచ్చారు..ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోగల వాసవ్య మహిళా మండలి నందు సోమవారం ఆనాధుల బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీశ పాల్గొన్ని చిన్నారులతో మమేకమై అల్పాహారం స్వీకరించారు. చిన్నారులు తమ కుటుంబం గురించి చెప్పిన కొన్ని మాటలకు కలెక్టర్ చలించి పోయారు. బాలలతో ముచ్చటిస్తూ మీరు ఆనాధులు కారని మేమందరం మీకు తల్లిదండ్రులమని మీ అలానే పాలన చూడవలసిన భాధ్యత మాపై ఉందన్నారు. మనోధైర్యంతో ముందడుగు వేసి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని అన్నత చదువులు చదివితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేదని సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని చెబుతూ పిల్లలకు జీవితంపై భరోసా కల్పిస్తు మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ లైగింక జీవితంలో కొందరు తాత్కాలిక సుఖానికి లోనై అడ్డదారులు తొక్కడం ద్వారా ఎయిడ్స్ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారన్నారు. తద్వారా వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాక ప్రాణాలు కోల్పోయి బిడ్డలను ఆనాధులను చేయడం దురదృష్టకరమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా రూపుమాపి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి బయపడి కొంత ముంది వ్యాధిగ్రస్తులు చికిత్స చేయించుకోవడంలేదన్నారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారు పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులను పౌష్టికాహారాన్ని తీసుకుని వ్యాధిని నివారించుకోగలుగుతారన్నారు. వ్యాధిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించి కండోమ్స్ వాడకంపై చైతన్య వంతులు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న విస్తృత ప్రచార కారణంగా ఎయిడ్స్ వ్యాది పట్ల అవగాహన పెరిగిందని, తద్వారా ఎయిడ్స్ వ్యాధి బాధితుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. మనం సమాజం నుంచి ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయాలే తప్ప వ్యాధిగ్రస్తులను కాదన్నారు. ఎయిడ్స్ వ్యాధికి గురైనా వారి చిన్నారులను వాసవ్య మహిళా మండలి అక్కున చేర్చుకుని ఆదరించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సంతోషంగా జీవించేందుకు ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని చిన్నారులకు జిల్లా కలక్టర్ లక్ష్మీశ సూచించారు.



వాసవ్వ మహిళ మండలి కార్యదర్శి డా. జి రష్మి మాట్లాడుతూ అనాధ పిల్లలను చేరదని సంర క్షించే భాధ్యతను 2003 సంవత్సరంలో చేపట్టడం జరిగిందని 2006 సంవత్సరంలో బిల్ క్లింటన్ పౌండెషన్ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు దాదాపు 3 వేలకు పైగా ఆనాధ పిల్లలను చేరదీసి వసతి, భోజన సౌకర్యం కల్పించడంతో పాటు ఉన్నత విద్యను అందించామని, తద్వారా అనేక మంది ఉద్యోగాలు అవకాశాలు పొందారన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి భారిన పడిన వారికి ఉచిత మందులను పాస్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. జి. సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. ది కీర్తి, కార్యదర్శి జి. రష్మి, మెడికల్ డైరెక్టర్ డా.పి. దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి. నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జున రావు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యము - కార్యాచరణ- సాధన మార్గదర్శనం



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేటలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే లక్ష్యంతో మూడు ప్రముఖ విద్యాసంస్థలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. లక్ష్యము- కార్యాచరణ-సాధన అనే స్ఫూర్తిదాయక థీమ్తో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, శ్రీ రామ్ అమ్మానీ కళాశాల, మరియు వాగ్దేవి జూనియర్ కళాశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు.లయన్స్క్లబ్ అధ్యక్షుడు, శ్రీరామ్ బదరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి,షేక్ సైదా , సభకు హాజరైన వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా, పాఠశాల/కళాశాలల ప్రిన్సిపాళ్లు లక్ష్మీ సుజాత, సుధీర్ కుమార్, మరియు సురేష్ — ఈ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను మరియు ' లక్ష్యము- కార్యాచరణ- సాధన ' యొక్క ప్రాముఖ్యతను వివరించారు.రంగాపురం నర సిం హా రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లయన్ రవి కుమార్, కోశాధికారి ,సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ముఖ్య వక్తగా, లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అయిన లయన్ అన్నపరెడ్డి కోటి రెడ్డి హాజరై విద్యార్థులను విశేషంగా ప్రభా వితం చేశారు. విద్యార్థులు తమ విద్యా జీవి తంలో లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలి మరి యు ఆ లక్ష్యాలను చేరుకోవడానికి అనుసరించాల్సిన పద్ధతులను ఆయన అనేక ఉదాహరణలతో వివరించారు.

ముఖ్యంగా, విద్యార్థులు తమలో ఆత్మవిశ్వాసాన్ని మరియు సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని, అలాగే లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యాచరణ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడమే కాక, వారిలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపి, లక్ష్యసాధన దిశగా వారిని ప్రేరేపించేలా ఉందని పలువురు వక్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు.పెనుగంచి ప్రోలు మండలం, కొల్లికుళ్ళ గ్రామంలో రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రాజగోపాల్ మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, ప్రజల ఇళ్ల దాకా తీసుకెళుతోందని అన్నారు. సామాన్యుడి జీవిత ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభు త్వం ప్రతి రంగంలో అభివృద్ధి–సంక్షేమాలను సమ న్వయంతో అమలు చేస్తోందన్నారు. గ్రామీ ణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్య–వైద్య రంగాల్లో నాణ్యత పెంపు, రైతులకు సమయానుకూలంగా మద్దతు ధరలు మరియు సబ్సిడీల చెల్లింపు వంటి చర్యలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికేనని అన్నారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అడ్డంకులు లేకుండా చేరేలా మేము నిరంతరం కృషి చేస్తాంఅని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచి ప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వెల్ది శ్రీనివాస రావు,రెక్కల ప్రభాకర్, కుంటముక్కలు ఉమామహేశ్వరావు, గాలం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

## - జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వారికి ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారు సగం మందికి పైగా యువతి, యువకులే ఉన్నారని, భారత దేశంలో సుమారు 50 లక్షలకు పైగా హెచ్ఐవి వైరస్ సోకిన వాళ్ళు ఉన్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాడుటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.



# భవన నిర్మాణం కోసం వ్యాపారవేత్త రమేష్ నాయుడు 25 వేలు విరాళం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్డు సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు కె. వెలమ వారి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రమేష్ నాయుడు 25 వేల రూపాయలు విరాళం మొత్తానికి ఆయన కార్యాలయం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు వెల కట్టలేనివి అని ఆయన అన్నారు. అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం) అమోఘం అని, విద్య, వైద్య, పర్యావరణ సంరక్ష ణ రంగాలలోనూ విశిష్ట సేవలు అందిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవలను విస్తృతికి భవన నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అందుకు నావంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నాను అని ఆయన తెలిపారు. భవిష్యత్ లో ఈ సంస్థ కి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం లో భాగస్వాములు అయిన రమేష్ నాయుడు కి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి బృందం , మాల్యాద్రి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

## - ప్రభుత్వ ఆసుపత్రి ఎస్పిడీ డాక్టర్ సాగర కుమారి

ప్రజాభూమి, వేంపల్లె

ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాగర కుమారి పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ సోకిన వారిలో సగం మంది పైగా యువతే ఉన్నారన్నారు. భారత దేశంలో దాదాపు 50 లక్షలకు పైగా హెచ్ఐవి బారిన పడ్డారన్నారు. ఇది అంటూ వ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని అన్నారు.



ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి సోకకుండా జాగ్రత్తలు, వీటికి వ్యతిరేకంగా పోరాడడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నిహారిక, డా.వైద్యనాథ్, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, అంకయ్య, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు, పుష్పరాజ్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌అనే మహమ్మారిని ప్రారదోలుదాం

## ఎయిడ్స్ అంతం మనందరి పంతం

ప్రజాభూమి,పులివెందుల

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు విద్యార్థులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తల చే నిర్వహించిన ర్యాలీ ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్,మెడికల్ ఆఫీసర్ శాంతకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి అంతం మనందరి పంతం గా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్ష చేయించుకోండి, సమాచారం తెలుసుకోండి, సురక్షితం గా ఉండండి అనే నినాదాలతో ఈ ర్యాలీ మహిళా డిగ్రీ కళాశాల నుండి శ్రీరామ థియేటర్, పాత బస్టాండ్ మీదుగా పూల అంగళ్ళ వరకు చేరుకుని అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో డి పి ఎం సుబ్బారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్ కుమా ర్,హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, కౌన్సిలర్ లు వెంకట సుబ్బ య్య, బాదల్ వల్లి, సుమలత, సూప ర్ వైజర్ భాగ్యలక్ష్మి,నాగల నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి డి ఎస్ మేనేజర్ వల్లి,టెక్నీషియన్ నాగేష్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మండల పూజ మహోత్సవంలో స్వామి వారి లడ్డు వేలంపాటలో 1,20,000 రూపాయలు

ప్రజాభూమి,పులివెందుల

అయ్యప్ప మండల పూజ మహోత్సవం సందర్భం గా ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి లడ్డూను పట్టణంలోని శివాలయంలో వేలంపాట సోమవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో అయ్యప్ప స్వామి లడ్డును ఒక లక్ష ఇరవై వేల రూపాయలు కు వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జస్వంత్ రెడ్డి, తుపాకుల మహేంద్ర, కొండయ్య, ఇంద్రసేన రెడ్డి లు వేలంపాట పాడి లడ్డు దక్కించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి లడ్డును వేలంపాటలో దక్కించుకోవ డం అయ్యప్ప కృపా కటాక్షమే అని అన్నారు.



# వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సాంబశివరావుకు రాష్ట్ర స్థాయిలో అవార్డు

## ఎయిడ్స్ నియంత్రణ కోసం క్షేత్ర స్థాయిలో నిరంతరం కృషీవలుడు సాంబశివరావు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఎయిడ్స్ నియంత్రణ చర్యలు కోసం నిరంతర కృషీవలుడు ఉడతా సాంబశివరావు పట్టుదల, అంకితభావంతో రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపిక అయ్యారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులు మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు.వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మేనేజర్.సాంబశివరావుకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భావానిపురం లో నివాసముంటున్న ఆయన కృష్ణా డిస్ట్రిక్టు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా సాంబశివరావు మెమొంటో, సర్టిఫికెట్లను అందుకోవడం జరిగింది. బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినందుకు గాను సాంబశివరావుకు ఈ అవార్డును ఇవ్వడం జరిగింది. ఇదే అంశాలపై గతంలో జిల్లాస్థాయి అవార్డును పలుమార్లు అందుకొన్న సాంబశివరావు ఎయిడ్స్ నియంత్రణ కోసం తమ స్తాయిలో అధికారుల మొప్పుపొందడం అదీను రాష్ట్ర స్థాయిలో అవార్డును సొంత చేసుకోవడం పట్ల సహచర సిబ్బంది సాంబశివరావు ని అభినందించారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 1, డిసెంబర్ 2025

# 2వ డివిజన్ పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా విరామమెరుగక నిత్యం పరిశ్రమిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేక్రమంలో అర్హులందరికీ ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్లను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారితో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏలూరు 2వ డివిజన్‌లో డిసెంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని లబ్దిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన



ఎమ్మెల్యే బడేటి చంటి వారికి పెన్షన్ సొమ్ములను అందించారు. ఇదేసమయంలో కూటమి ప్రభుత్వ పనితీరుపై లబ్దిదారుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారికి వివరించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పెన్షన్‌దారుల ఇళ్ళకు వెళ్ళిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రతినెలా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అధికారులను అప్రమత్తం చేస్తూ, లబ్దిదారుల్లో భరోసా నింపుతూ వస్తున్నామన్నారు. ఈ నెల 27 స్పౌజ్ పెన్షన్లు, 5 బెడ్ పేషెంట్ పెన్షన్లను కొత్తగా మంజూరు చేసినట్లు పేర్కొన్న ఆయన వారం దరిలోనూ ధైర్యాన్ని నింపామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జవాబుదారీ పాలనకు నాంది పలికామన్న ఎమ్మెల్యే చంటి అదేలక్ష్యంతో కూటమి ప్రభుత్వ పనితీరును పెన్షన్‌దారుల అభిప్రాయాలు, స్పందనల రూపంలో తెలుసుకున్నామన్నారు. అధికారంలో లేనప్పుడూ, ఉన్నప్పుడూ అంకితభావంతో పార్టీ కోసం శ్రమించిన ప్రతిఒక్కరికీ న్యాయం చేసేందుకు కృషిచేస్తున్నానని, ఎవరి స్థాయికి తగ్గట్టు వారికి హోదా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ జున్నూరు కనక నరసింహారావు, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జ్ నాగులపల్లి గంగాధర్ రావు, కో - ఇంచార్జ్ లంకలపల్లి సతీష్, పాల్గొన్నారు.

## గీతా జయంతి సందర్భంగా పాముల వారి గూడెంలో పారాయణం



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గీతా పారాయణం చేస్తే ఎంతోకంత పుణ్యం కలుగుతుంది అంటూ పాముల వారి గూడెం లోని స్థానిక రామాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పారాయణం నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడు కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి గీతోపదేశం చేశాడు. అందులో ఏడువందలకు పైబడిన శ్లోకాలు, పద్దెనిమిది అధ్యాయాల్లో ఉన్నాయి. గీతాజయంతినాడు కొందరు గ్రంథాన్ని పూజిస్తారు. మరికొందరు పారాయణలు చేస్తారు. అవేమీ కాకుండా భగవద్గీతను ఏ కొద్దిగా అయినా అధ్యయనం చేయగలిగితే... జన్మ ధన్యం అవుతుందని పెద్దలు చెబుతుంటారు. గీతను సాధనా సర్వస్వంగా ఎంచుకోవాలి. గీతాశాస్త్రాన్ని పూర్తిగా మథించలేకపోయినా, దానిలోని పద్దెనిమిది అధ్యాయాల్లో మణిమకుటం వంటి ఒక్కొక్క శ్లోకాన్నైనా ఎంచుకుని, ఆచరణలో పెట్టగలిగితే చాలు. 'నేను గీతను ఆశ్రయించుకుని ఉంటాను. గీతయే నా ఉత్తమగృహం. గీతాజ్ఞానాన్ని అనుసరించి, నేను మూడు లోకాలనూ పాలిస్తూ ఉంటాను' అని భగవానుడు చెప్పాడు.

## పెన్షన్లు పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో ఎన్టీఆర్ బరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వ్యక్తికి పారదర్శకంగా, ఎలాంటి అవరోధాలు లేకుండా చేరవేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ డీ శాంతి బాధ్యతలు

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం



స్వీకరించారు గతంలోవి జిల్లా పరిషత్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవో జి ఎస్ డబ్ల్యు ఎస్ పదోన్నతి పొందారు ఎం పి డి ఓ కె ఎస్ ఆర్ కృష్ణ ప్రసా ద్ ఈమెకు బాధ్యతలను అప్పగించారు. పైఅధికారులు మరియు ప్రజాప్రతినిధుల సహకారం తో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నావంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## కొత్త పట్టిసీమలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..

ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం



పోలవరం మండలంలో కొత్త పట్టి సీమలో సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు సమక్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు. ఉదయం 6 గంటల నుండి పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి సచివాలయం సిబ్బంది పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు పూడి వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు కొత్తగా వీరపురాజు లక్ష్మి కుమారి అనే మహిళకు వితంతు పింఛన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి అధ్యక్షులు కోటి శ్రీనివాసులు సొసైటీ డైరెక్టర్ మొగల్ తుత్తి నాగేంద్ర, మంగపతి, దవళ వీరన్న, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కె కోట డిగ్రీ కళాశాలలోఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాలవిద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ గురించి తెలియజేశారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఎయిడ్స్ నివారణ మార్గాలను తెలియజేయడంతో పాటు ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు మరియు విద్యార్థులంతా కలిసి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన కల్పిస్తూ పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్ విభాగం కో- ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య ఒక్కటే ప్రతి ఒక్కరి జీవితాలను మారుస్తుంది

### కోఆప్షన్ సభ్యులు పెదబాబు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు




విద్య ఒక్కటే ప్రతి ఒక్కరి జీవితాలను మారుస్తుందని. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఏం ఆర్ పెదబాబు,చోడే వెంకటరత్నం అన్నారు. స్థానిక కస్తూరిబాయ్ గర్ల్స్ హైస్కూల్లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విజయకేతనం స్టడీ మెటీరియల్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగ ఎస్ ఎం ఆర్ పెదబాబు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ పిల్లలకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్,లెక్కలు, సైన్సు,సోషల్ 6 సబ్జెక్టులు కలిపి విజయ్ కేతనం పేరుట 100 రోజులు ప్రోగ్రాం గా ఒకే పుస్తకంలో ఇంపార్టెంట్ క్వశ్చన్, ఆన్సర్స్ తో ముద్రించిన పుస్తకాన్ని విద్యార్థినులకు అందచేశారు. వీటిని చదివిన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ అవుతారన్నారు. పాస్ అవ్వడమే కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిల్లలను ఆయన కోరారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 10 హై స్కూల్స్ లో పదవ తరగతి చదువుతున్న 1250 మంది విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి వారికి స్నాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రం లో చదువుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు,ఇతర దేశాలకు వెళ్ళనవసరం లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రానికి తరలివస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు సంపాదించుకొని మన రాష్ట్రంలోనే ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,స్కూల్ ఉపాధ్యాయినిఉపాధ్యాయులు ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జాగృతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

నిడదవోలు జాగృతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని పాతూరులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రామాలయం వద్ద డాక్టర్ లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గ్రామానికి చెందిన 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో కొందరికి కంటి, చూపు లోపాలు ఉన్నట్టు గుర్తించారు. 12 మందికి కళ్లజోళ్లు వేశారు. ఒకరికి శస్త్ర చికిత్స అవసరం ఉందని గుర్తించారు. మిగిలిన వారికి మందుల తో పాటు ఐ డ్రాప్స్ అందజేశారు.

# పింఛన్లు పంపిణీ చేసిన కొండ్రెడ్డి కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ దార్శనికులు సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు వర్తింపచేస్తోందన్నారు వృద్ధులు వికలాంగులు వితంతువులు, గీత నేత కార్మికులతో పాటు సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రతి నెలా నాలుగు వేల రూపాయల నుంచి పదిహేను వేల ఆర్థిక సాయం పింఛన్ రూపంలో లభిస్తుందన్నారు ఎన్టీఆర్ భరోసా దీపం 2.0 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి పదిహేను వేలు రూపాయలు స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం రైతులకు 'అన్నదాత సుఖీభవ కింద ఇరవై వేల రూపాయల పెట్టుబడి సాయం ఆటోడ్రైవర్ల సేవలో కింద ఆటో సోదరులకు పదిహేను వేలు రూపాయలు ఐదు రూపాయలకే టిఫిన్ భోజనం అందించే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు వైసిపిలో పెన్షన్లు అదనంగా పెంచలేదు సరికదా ఉన్నవి తీసేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటిపెద్ద మరణిస్తే వెంటనే అతడి భార్యకు పెన్షన్ ఇస్తున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం ఐటీ శాఖ మంత్రి



నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరు రామచంద్రరాజు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు కౌన్సిలర్ తెల్లగారపు జ్యోతి బొబ్బర రాజ్ పాల్ షేక్ ముస్తఫా గుమ్మడి ప్రసాద్ రావూరి కృష్ణ రాజాన సత్యనారాయణ కోటగిరి ప్రమీల షేక్ హసీనా మస్తాన్ గెడా సుబ్రహ్మణ్యం కంచర్ల రమేష్ కరణం రాంబాబు కోనేటి చంటి చేను ప్రసాద్ యడ్లపల్లి ఏడుకొండలు ఈర్ని సూరిబాబు తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు

# పేదల పెద్ద కొడుకు చంద్రన్న

- పెన్షన్లు పంపిణీలో దేశంలోనే రికార్డ్
- డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రజాభూమి ప్రతినిధి -జంగారెడ్డిగూడెం

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ద్వారా పేదలకు పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తున్నారు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు ఈరోజు ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డి గూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు మరియు సచివాలయం సిబ్బందితో కలిసి ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేసి వారితో మాట్లాడారు ఈసందర్భంగా శేషు మాట్లాడుతూప్రతి నెల ఒకవట తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పేదల వద్దకు వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం ద్వారా పేదవారి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది అని ఆయన అన్నారు పదిహేడు



నెలలుగా ఇప్పటి వరకు కేవలం పెన్షన్ల కోసమే 50,763 కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని ఇది దేశంలోనే అతిపెద్ద డీబీటి కార్యక్రమం అని మరే రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేయలేదని ఆయన అన్నారు అలాగే రైతుల కోసం పంచ సూత్రాలతో కార్యక్రమం రూపొందించారని అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాల్లో అనుకున్న సమయానికి ఇస్తున్నారని ధాన్యం కొనుగోలు చేసిన నాలుగు గంటల వ్యవధిలోనే వారి ఖాతాల్లో సొమ్మును జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్ క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీనివాసరావు కార్యదర్శి తడికల దావీదు మండల బీసీసెల్ ప్రధాన కార్యదర్శి రాగాని రామకృష్ణ పులపాకుల ప్రసాద్ దాసరి లోకేష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఉండ్రాజవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ



ప్రజా భూమిప్రతినిధి- దెందులూరు

దేశంలో క్రమం తప్పకుండా ప్రతినెల 1వ తేదీన సామాజిక పింఛన్లు అందించడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ యువ నేత, పోతునూరు పంచాయతీ ఉండ్రాజవరం టిడిపి కో యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను తెలుగు యువత నాయకుడు ఎన్నింటి పండు, సున్నా గిరి,సున్నా రాంబాబు, గరక సుధాకర్, కాళ్ళ చింటూ, అనకాపల్లి శివ, గరక గంగాధరరావు, మద్దుల నాగు, డొకర రాంప్రసాద్, జనసేన నాయకులు కనకాల హేమంత్, కడగల సత్యనారాయణ, బొబ్బాది ఆనంద్, కూటమి నాయకులతో కలిసి రాంప్రసాద్ పంపిణీ చేశారు.

## ఆకివీడులో 'వరల్డ్ ఎయిడ్స్ డే' ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆకివీడు

'వరల్డ్ ఎయిడ్స్ డే' పురస్కరించుకొని ఆకివీడు సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి గుండా ర్యాలీ జరిగింది. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగిస్తూ సరైన పోషకాహారం తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం




ఈ సందర్భంగా 30 మంది ఎయిడ్స్ వ్యాది గ్రస్తులకు బియ్యం, కిరాణా సరుకులను లైన్స్ క్లబ్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో డి సి గొంట్ల కృష్ణమూర్తి,ఆదర్శ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం జె ఎఫ్ ఎల్ కె. చంద్రశేఖర్ , కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, కోశాధికారి పి. వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

మంగళవారం 1, డిసెంబర్ 2025

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

**కలెక్టర్.ఆర్.మహేష్ కుమార్**



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అర్జీల పరిష్కారంలో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, పీ.జీ.ఆర్. ఎస్ కు గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన అర్జీదా రులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో వారి సమ స్యను క్షుణ్ణంగా విచారించి శత శాతం పరిష్కారాలు చూపాలని సూచించారు. నరైన విధంగా ఎండార్స్మెం ట్లు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ మంచి ప్రజాభిప్రాయం వచ్చేలా చిత్తశుద్ధి, క్రమ శిక్షణతో పనిచేయాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన వరంగా అధికారులు సమ న్వయంతో వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, నమస్య పరిష్కార అధికారి గ్రీవెన్స్ రెడ్రెన్సల్ అథారిటీ స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేయాలన్నారు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ అత్యంత పారదర్శకంగా జవాబుదారీ తనంతో నిర్వహిస్తున్నామని తెలి పారు, ప్రజాదర్బా ర్లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్య క్రమానికి గైర్హాజరైన అధి కారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుండి మొత్తం 135అర్జీలు వచ్చా యన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే మాధవి జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, డి ఎల్ డి ఓ రాజేశ్వరరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రవరంలో ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేసిన కూటమి శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి –ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలు మేరకు కూటమి నాయకులు సోమవారం యర్రవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ని ప్రతి ఇంటికి తిరిగి పెన్షన్స్ ఇచ్చారు. అలాగే స్పౌజీ పెన్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్సా ప్రసాద్ మైరాల కనకారావు,ఆకుల నాని కోన సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీఓ వర్మ వి ఆర్ ఓ మణికంఠ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల నుంచి సింహాచలం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎంపిటీసి లక్ష్మీ రమణి

### ప్రత్తిపాడులో ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరుపుల




ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

2024 శాసనసభ ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని పాదయాత్రగా వెళ్ళి దర్శించుకుంటానని మొక్కుకున్న ద్వారకాతిరుమల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి తన మొక్కు తీర్చుకునేందుకు ద్వారకాతిరుమల నుంచి సింహాచలం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా ఆమె బృందం సోమవారం ప్రత్తిపాడు చేరుకుంది. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రత్తిపాడు వద్ద లక్ష్మీ రమణి వారి బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన వసతి మరియు ఇతర సౌకర్యాలను ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ లక్ష్మీ రమణి చేపట్టిన పాదయాత్ర సజావుగా కొనసాగాలని సింహాచలం భగవంతుని దర్శనం సఫలమై పాదయాత్ర విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

## పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ

కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

ఆలమూరు – కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం చొప్పెల్లలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. నియోజకవర్గంలో 52 వితంతు నూతన పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. ఆత్రేయపురం మండలంలో 09, రావులపాలెం మండలంలో 13, కొత్తపేట మండలంలో 14, ఆలమూరు మండలంలో 16 మొత్తం 52 మంది లబ్ధిదారులకు డిసెంబర్ నుంచి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 42,257 మందికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.43 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనంద హేళ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ, లబ్ధిదారుల్లో ఆనంద హేళ నెలకొందని టిడిపి సీనియర్ నాయకులు బీరపు ప్రకాశరావు నాగూర్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశం మేరకు, సోమవారం మండలంలో గ్రామ గ్రామాన ఉదయం నుంచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ మేరకు రేఖపల్లి పంచాయతీ ముమ్మిడివరం గ్రామంలో, టీడీపీ నాయకులు బీరక సూర్య ప్రకాశరావు, సవలం రాజేంద్రప్రసాద్, సోడి వెంకట రమణమూర్తి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారనీ, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని, అభివృద్ధికి నిర్వచనం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది సికిల్ సెల్ అనీమియా వలన వచ్చు ఇబ్బందులను వాటిని ఎలా అధిగ మించా లో ప్రజల్లో అవగాహన కల్పించారు ఈ వ్యాధి వంశపారం పర్యంగా ముఖ్యంగా గిరిజన ప్రజలలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తించి మందులు వాడటం అవగాహన కలిగి ఉండడం మొదలగు వాటి వలన వ్యాధిని కొంతవరకు తగ్గించవచ్చు,అని డాక్టర్ తెలియ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్ సూపర్వైజర్ శ్రీనివాస్, యంఎల్ హెచ్ ఓ, ఏ ఎన్ ఎం,ఎం పి హెచ్ ఏ (ఎం), ఆశాలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి, చికిత్స లేదు నివారణ ఒక్కటే మార్గం.



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

ఎయిడ్స్ ప్రాణాంతక మైన వ్యాధి అని, దీనికి చికిత్స లేదనీ నివారణ ఒక్కటే మార్గమని, రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు నిలోఫర్ అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్నీ, రేకపల్లి పిహెచ్సి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నా లక్ష్యం ఎయిడ్స్ లేని సమాజం, ఎయిడ్స్ వ్యాధి కి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం, ఆరోగ్యం మే మహా భాగ్యం, ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు అంటిచుకొనే వ్యాధి, తరిమి కొడదాం తరిమి కొడదాం ఎయిడ్స్ వ్యాధిని తరిమి కొడదాం అంటూ నినాదాలు చేస్తూ రేకపల్లి జంక్షన్ వరకు ర్యాలీ చేసి, జంక్షన్ వద్ద మనవహారం నిర్వహించారు. అలాగే కేజీబీవీ హాస్టల్లో పిల్లకు ఎయిడ్స్ వ్యాధి గురించి ఎయిడ్స్ వ్యాధులు లైంగిక సంబందాలా వలన లేదా సిరంజీలు వలన, రక్త మార్పిడి వలన వచ్చును అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ స్వర్ణలత, పీహెచ్ఎన్ భద్రకాళి, ఎం ఎల్ హెచ్ పి లు మంగ, పోచమ్మ, అనూష, హెచ్ ఏ లు శ్రీనివాస్, రత్తయ్య, సత్యనారాయణ, సతీష్, ఏఎన్ఎంలు చంద్రమ్మ, పార్వతి, వెలుగు సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగరంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ ఫెన్షన్ ల పంపిణీలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జనసేన నాయకులు మేడిశెట్టి బాబి సోమవారం పాల్గొన్నారు. స్థానిక ఐదవ వార్డ్ లో కూటమి పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సత్యప్రభ లబ్ధిదారులకు ఫెన్షన్ పంపిణీచేపట్టారు. నూతనంగా మంజూరైన ఫెన్షన్లను ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యప్రభ, మేడిశెట్టి బాబీ చేతుల మీదుగా అందించారు. ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి, భార్యను కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు, దయనీయ స్థితిలో ఉన్న ఆమెకు 50 కేజీలు బియ్యం అందించారు. వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ నాయకులు బోధిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, వైస్ చైర్మన్ ముసిరపు బుజ్జి, కాన్సిలర్లు పెంద్ర శ్రీను,ఎండగుడి నాగబాబు, కోణాల వెంకట రమణ,మండల టీ డి పి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, గట్టిం వెంకట రమణ,రెడ్డి రాజు,వాగు రాజేష్,జొన్నాడ వీర బాబు, రుచి రమేష్,కరణం సుబ్రమణ్యం, గాబు సుభాష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు మీకు దండాలు, మా స్థానికత ఎటువైపు

- ప్రతి నెల రేషన్ బియ్యం కోసం అగచాట్లు పడుతున్న కొండరెడ్డి గిరిజనులు.
- రేషన్ బియ్యం కోసం ఏలూరు జిల్లా నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వరకు రావాల్సిన దుస్తితి.
- ఎక్కడికి దొక్కాదని మాకు రేషన్ బియ్యం కోసం వేలు ఖర్చు పెట్టాల్సిన దుస్తితి ఏంటి.



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

అధికారులు మీకు దండాలయ్య, మాస్థానిక ఎటువైపు ఉన్నదో మాకు చెప్పండి మహాప్రభో అంటూ, ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలో పునరావాస కేంద్రంలో నివాసం ఉంటున్నటువంటి పోలవరం నిర్వాసిత కొండరెడ్లు వేడుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వి.ఆర్.పురం మండలంలోని తుమ్మిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొండేపూడి, కొల్లూరు, తుమ్మిలేరు, పోచవరం., చొక్కనపల్లి. గ్రామాలకు ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలో పోలవరం నిర్వసితులకు పునరావాస కాలనీలు కట్టించారు. ఈ 5 గ్రామాల నిర్వసితులకు మేము అన్ని సాకర్యలు కల్పిస్తాము మీరు అక్కడకు వెళ్ళండి అని చెప్పి అధికారులు నిర్వసితులను తరలించటం జరిగింది. నిర్వసీతులు పునరావాస కాలనీకి వెళ్లి మూడు సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నామని, కానీ ఇక్కడ వసతులు సూన్యం అని, ముఖ్యంగా చెప్పాలంటే మమ్మల్ని తరలించారు కానీ మారేషన్ కార్డులు మాత్రం మార్చలేదని వాపోతున్నారు. దీంతో రేషన్ బియ్యం కోసం పాత గ్రామానికి సుమారు 290 కిల్లోమిటర్లు వెళ్లి కిరాయి బండికి 16000/రూపాయలు చెల్లించి రేషన్ బియ్యం తీసుకొని వస్తున్నామని, ప్రతి నెల బియ్యం కోసం ఇన్ని అగచాట్లు పడాల్సివస్తుందని, ప్రయాణ మార్గంలో ఏదైనా జరగరానిది జరిగితే మా కుటుంబానికి భరోసా లేదనీ, అలాగని మా కాలనీ వరకు రేషన్ బదిలీ చేసి ఇవ్వండి అని ఆంటే అధికారులు మొండి వైఖరితో అది చెయ్యటం లేదనీ వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. మా స్థానికత విషయానికి వస్తే మేము 10వ తరగతి. ఇంటర్మిడియేట్. డిగ్రీ చదువులు అల్లూరి సీతారామరాజు జిల్లా వైపే మా చదువులను కొనసాగించాము, ఇప్పుడు మాకు ఏలూరు జిల్లాలోని కలిపితే మా పిల్లల భవిష్యత్ అంధకారమే మాకు అక్కడి స్థానికత వర్తించదు, ఉపాధి. ఉద్యోగ. చదువుల విషయంలో మాకు నిరాశ మాత్రమే మిగులుతుందఅని నిర్వాసిత కాలనీ గ్రామస్థులు వాపోతున్నారు. మేము ఆ జిల్లా నుండి ఈ జిల్లా వరకు పోలవరం నిర్వశితులుగా వచ్చిన వారము 5 గ్రామాల వారము మాత్రమే ఉన్నాము, మాకు అన్ని విధములుగా నిరాశ మాత్రమే ఎదురవుతున్నదనీ, అలాగే తెలుగు దేశం. బి. జె. పి. జెనసేన. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తాము అని అన్నారు, దీని ప్రకారంగానే రంపచోడవరం కేంద్రంగా రంపచోడవరం నియోజకవర్గంలోని ఉన్నా 12 మండలాలు కలిపి జిల్లాగా చెయ్యటం చాలా సంతోషం, కానీ పోలవరం జిల్లా అని నామకరణం చేసి, పోలవరం నియోజకవర్గంలో ఉన్నా ఏజెన్సీ మండలాలను కలప కుండా పోలవరం జిల్లా అని పేరు పెట్టడం సమంజసం కాదు, కాబట్టి రంపచోడవరం పోలవరం నియోజకవర్గాన్ని కలిపి ఏజెన్సీ జిల్లాగా చెయ్యాలి అప్పుడే పోలవరం నిర్వసితులకు అన్ని విధములుగా న్యాయం జరుగుతుందని, రామన్నగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కొండారెడ్డి సంఘం ప్రతి నిది వేట్ల ముత్యాల రెడ్డి, స్థానిక సర్పంచ్ అందెల సీతారామి రెడ్డి, విన్నెల పోసి రెడ్డి, వాళ్ళ రాజేంద్ర రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన మానవహారం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఐసీటీసీ సి హెచ్ సి ఏలేశ్వరం, ఎస్ ఏ ఎస్ ఎస్ ,వారు, ఎన్ ఏ సి ఓ ఏపీ ఎస్ ఏ సి ఎస్, దిశ , ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారిపై మానవహారగా ఏర్పడ్డారు, బాధ్యత కలిగిన పౌరునిగా నా కుటుంబ సభ్యులకి తోటి వారికి హెచ్ ఐ వి, ఎయిడ్స్ గురించి అవగాహన కల్పిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రి నందు హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా చేయబడతాయని తెలిపారు. ప్రతి ఒకరు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎయిడ్స్ బాధిత రోగులు పట్ల వివక్షత చూడకూడదని సూచించారు. ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా చూసేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ నాయకులు బొద్దిరెడ్డి గోపి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, సి హెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ డాక్టర్ లావణ్య, రాజ్యలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ రవి శ్రీనివాస్ అభి, పరిమళ మధుబాబు ఆదిబాబు త్రిమూర్తులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు మున్సిపాలిటీలో.. పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- రాత్రిపూట కూడా పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ - ఎన్. భవాని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

గుంతకల్లు పట్టణాన్ని పట్టిపీడిస్తున్న పారిశుద్ధ్య సమస్యను అధిగమించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దాని అమలుకు శ్రీకారం చుట్టామని గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నంగినేని భవాని వెల్లడించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆమె చాంబరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, సహాయ కమిషనర్ లక్ష్మీదేవి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్. రామలింగప్పతో కలసి మాట్లాడారు. గుంతకల్లు మున్సిపాలిటీలో ఉన్న 37 వార్డులలో ప్రస్తుతం లక్ష 39 వేల 118 మంది జనాభా, 34,644 నివాస గృహాలు ఉన్నాయన్నారు. మొత్తం నాలుగు శానిటేషన్ డివిజన్లు ఉన్నాయన్నారు. గుంతకల్లు మున్సిపాలిటీ 40.87 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి ఉందన్నారు. మున్సిపాలిటీలోని 37 వార్డుల్లో పారిశుద్ధ్య పనులకు మొత్తం 300 మంది కార్మికులు అవసరం కాగా.. 84 మంది పర్మినెంట్ కార్మికులు, ఆప్కాస్ సంస్థ తరఫున 109 మంది, అదనంగా మరో 40 మంది కలిపి మొత్తం 233 మంది పనిచేస్తున్నారన్నారు. ఇంకా మరో 50 మందిని అదనంగా తీసుకోవాల్సి ఉందన్నారు. మున్సిపాలిటీలో సంపూర్ణ పారిశుద్ధ్య మెరుగునకు ఇకపై రాత్రిపూట కూడా పారిశుద్ధ్య చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం గుంతకల్లు మున్సిపాలిటీకి పారిశుద్ధ్య పనులకు 15 ట్రాక్టర్లు, 3 ఆటోలు, ఒక పెద్ద కంపాక్టర్, 2 మినీ ట్రాక్టర్లు, రెండు ఫాగింగ్ మిషన్లు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని ఏ, బి, సి, డి అనే నాలుగు విభాగాలుగా విభజించామన్నారు. ఏ విభాగాన్ని పారిశుధ్యం పూర్తి అధ్వానంగా ఉన్న ప్రాంతంగా పరిగణించి దాని మెరుగునకు చర్యలు చేపడుతున్నామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడానికి ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకుపోవడానికి ప్రధానంగా ఆవులు, కుక్కలేనని అన్నారు. చెత్త దిబ్బల్లో ఉన్న చెత్తను ఆవులు, కుక్కలు రోడ్లమీదకు తేవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తుతోందన్నారు. ఈ కారణంగా ముందుగా ఆవులను రోడ్లమీదకు వదలకుండా వాటి యజమానులకు పిలిపించి నోటీసులు ఇస్తున్నామన్నారు. వాటిని ఇళ్లల్లో ఉంచుకోకపోతే మున్సిపాలిటీ తరపున గోశాలకు తరలిస్తామని చెప్పారు. అలాగే కుక్కల సంతతి పెరగకుండా వాటి నివారణకు అవసరమైన చర్ల గురించి పరిశీలిస్తున్నామన్నారు. ఇకపోతే రాత్రిపూట కూడా పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రి 8 గంటలనుండి తెల్లవారుజామున 5 గంటల వరకు ప్రత్యేకంగా కార్మికులను నియమించి పారిశుద్ధ్య పనులకు పురమయిస్తున్నామన్నారు. తద్వారా ఉదయాన్నే చెత్త దిబ్బల వద్ద చెత్త ఉండే ఆస్కారం లేదని దీనివల్ల ఆవులు అక్కడ చేరే అవకాశం లేదన్నారు. అలాగే రోజు మార్చి రోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నావన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య నిర్మూలనకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ప్రత్యేకంగా చర్చలు జరిపి ఒక కార్యాచరణను రూపొందించామని, సత్వరం అమలులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.



## పేదలకు ఎన్టీఆర్ పింఛన్‌తో ఆర్థిక భరోసా.. కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



పేదలకు ఎన్టీఆర్ పింఛన్ పథకం ఆర్థిక భరోసాను ఇస్తుందని ధర్మవరం 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి సూచనలతో ధర్మవరంలోని 36వ వార్డు కొత్తపేట నందు సోమవారం ఆయన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు ప్రతి నెలా 1వ తేదీన ఎలాంటి ఆలస్యం లేకుండా వేకువజామునే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు అన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పేద ప్రజల కోసం ఎలాంటి ఆలస్యానికి తావులేకుండా పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాలన అర్హులైన ప్రతిఒక్కరూ వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



బుక్కరాయసముద్రం మండలంలోని రేకుల కుంట గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో 1వతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. 1వతేదీ పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి సునీత, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్, డిప్యూటీ ఎంపిడిఓ సదాశివ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలు విడుదల.. రోటరీ క్లబ్


ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలం మేడాపురంలోని జడ్పీఎస్ పాఠశాలలో ఈనెల ఏడవ తేదీ ఆదివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ రత్నశేఖర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. క్యాంపుకు వచ్చువారు బీపీ షుగర్ ఎక్కువ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. బీపీ, షుగర్ లేని వారు నేరుగా రావచ్చుగాని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చిగిచెర్ల నారాయణమ్మ, కీర్తిశేషులు చిగిచెర్ల పెద్ద నారప్ప, కుమారుడు చిగిచెర్ల గురుమూర్తి, కోడలు చిగిచెర్ల విజయలక్ష్మి, మనవడు చిగిచెర్ల సాయికృష్ణ ,చిగిచెర్ల భవ్య శ్రీ ,హెడ్మాస్టర్ మధురవాణి, స్కూల్ చైర్మన్ రాధా సర్పంచ్ రామాంజనేయులు దాతృత్వంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సాంస్కృతిక మండలి లో శిబిరం కరపత్రాలను విడుదల చేశారు.శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్లు మూడు ఫోటోలు తీసుకుని రావాలని తెలిపారు. కంటి వైద్య పరీక్షలతో పాటు ఆపరేషన్, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున చెన్నై కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్న కుమార్, సోలి గాళ్ళవెంకటేశులు, బండారు వెంకటచలం ,కొండయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సేవలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి, ధర్మవరం



పేదవారి సేవ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం 27 వ వార్డ్ వైయస్సార్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులో గల వృద్ధులకు, వితంతువులకు, బెడ్ పేషెంట్లకు పరిటాల శ్రీరామ్ చేతుల మీదగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వృద్ధులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారికి జీవితాంతం రుణపడి ఉంటామని వృద్ధాప్యంలో పలు రకాల జబ్బులతో బాధపడుతున్న మాకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం ద్వారా షుగర్ మందులకు బిపి టాబ్లెట్ కు ఎంతో ఉపయోగకరంగా ఉందని వృద్ధులు పరిటాల శ్రీరామ్ తో అన్నారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ గారి సహకారంతో నారాచంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేస్తున్నామని శ్రీరామ్ అన్నారు. భవిష్యత్తులో అర్హులైన వారికి కూడా కొత్త పెన్షన్లు అందజేస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ తెలియజేశారు.

## ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి (ఉరవకొండ)







ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో సోమవారం "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా తిరిగి పెన్షన్లను పంపిణీ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం బూదిగవి గ్రామంలో ఆర్.ఎం.ఎస్.ఏ కింద 43.75 లక్షల రూపాయల అంచనాతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రారంభించారు. అనంతరం బూదిగవి గ్రామ ప్రాథమిక పాఠశాలను మంత్రి తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామంలో శివాలయం, సూర్యనారాయణ స్వామి దేవాలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతూకంలో ముందుకు తీసుకుపోవడానికి పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రతిరోజు దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లో ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరంతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టుల మీద, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలను, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మీద దృష్టి కేంద్రీకరించారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకుని అవసరమైన మేరకు కేంద్ర సహాయాన్ని తీసుకొని ఎంతోకాలంగా ఎదురుచూపులుతో మిగిలిపోయిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులలో ఒక గంపమన్ను తవ్వలేదని, ఒక మీటర్ కాలువను తీయలేదన్నారు. హంద్రీనీవా, గాలేరు- నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు కావచ్చు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లుగానీ చేయలేదని, గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్ళీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తి చేసామని, ఇందులో రెండవ దశ లైనింగ్ అంతా పూర్తి చేయడం జరిగిందని, ఇంకా ఎక్కువ నీళ్లన్నీ ఏ రకంగా తీసుకురావాలనేది ఈ జిల్లా వాసిగా చూస్తున్నామన్నారు. ఇవన్నింటితో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీల మీద ఈ ప్రభుత్వం దృష్టి పెట్టబోతోందన్నారు. గత ఐదేళ్ల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని, ఒక్కో విద్యార్థికి ఏడాదికి 90 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, డిఈ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరు కృష్ణమూర్తి

### సీనియర్ అసిస్టెంట్ బ్రహ్మకల కృష్ణమూర్తి కిట్టు పదవీ విరమణ సభలో వక్తలు

ప్రజా భూమి,అనంతపురం ప్రతినిధి





విధి నిర్వహణలో ఎన్ని ఒత్తుడులు ఎదురైనా క్రమశిక్షణతో నిజాయితీగా నిక్కిచ్చిగా పనిచేసిన ఘనత కృష్ణమూర్తి కి దక్కుతుందని పదవీ విరమణ సభలో వక్తలు వ్యాఖ్యానించారు. ఆదివారం అనంతపురం నగరంలో మొదటి రోడ్డు శివాలయము నందు జరిగిన పదవీ విరమణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఉద్యోగులు, స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు. ఉద్యోగ పదవీకాలంలో ఎన్నో ఒత్తుడులు ఎదురైనా సరే నిజాయితీతో , ముక్కుసూటిగా పనిచేశారని వారు పేర్కొన్నారు. చాలా కాలం పాటు అనంతపురం నగరపాలక సంస్థలో విధులు నిర్వహించిన కృష్ణమూర్తి కి ప్రత్యేక గుర్తింపుందన్నారు. నగరపాలక సంస్థ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బ్రహ్మకల్ కృష్ణమూర్తి ఆదివారం పదవీ విరమణ చేసారు. వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి అందరి మన్నలు పొంది నేడు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా మా మిత్రుడు ప్రస్తుతం నగరపాలక సంస్థ లో విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ చేయుచున్న బ్రహ్మకల్ కృష్ణమూర్తి కిట్టు సేవలు కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసే అంచలంచలగా ఎదిగి అందరిమన్నలు పొంది మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి నేడు పదవి విరమణ చేయుచున్న మా నాన్న బ్రహ్మకల్ కృష్ణమూర్తి (కిట్టు) కి కుటుంబ సభ్యులు భార్య బ్రహ్మకల్ అనంత కుమారి, కుమారుడు బ్రహ్మకల్ భరత్ , కుమార్తె దేశాయి నేత్ర, అల్లుడు దేశాయి సుబ్బారావు, మనమడు దేశాయి సాయి రోహంత్, మనవరాలు దేశాయి సాయి రిషిత, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ బ్యాచ్ 1979-1981 ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కలసి చదువుకున్న మిత్రులు ప్రజా భూమి ప్రతినిధి డి రాజా హొన్నూర్, శ్రీరామ ప్రింటింగ్ ప్రెస్ అధినేత గోవింద ప్రసాద్, ఆర్కె జ్యువెలర్స్ ప్రొప్రైటర్ కృష్ణమూర్తి, అగ్రికల్చరల్ సూపర్డెంట్ జగన్, సర్వే డిపార్ట్మెంట్ ఆదిశేషు, డిస్టిక్ కోర్ట్ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మైసూర్ శాండిల్ రాయలసీమ జోన్ సత్య రామ్, ఓలేటి నాగార్జున, రిటైర్డ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, రియల్ ఎస్టేట్ అతావుల్లా, రిటైర్డ్ కోటక్ మహీంద్రా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, దేవ ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, రైస్ మర్చంట్ మసూద్, రిటైర్డ్ ఆర్టీవో జాన్, రిటైర్డ్ వెల్ఫేర్ రామాంజనేయులు, పాల్ డాక్టర్ రామన్న, గోల్డ్ స్మిత్ మహబూబ్ బాషా, రిటైర్డ్ టీచర్ నజీర్, రామకృష్ణ, ఆర్టీవో ఏజెంట్ దుర్గాప్రసాద్, హోటల్ నాగభూషణం, రిటైర్డ్ ఆర్వో శ్యామరాజు, సీనియర్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ బాబు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ మేనేజర్ విజయభాస్కర్, రమేష్ బెంగళూరు తదితరులు పాల్గొని పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ఆర్థికంగా ఎన్ని కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు ఆపడం లేదు

- దేశంలో ఒకటవ తేదీ ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది
- పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లిలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ
- ఒక ముఖ్యమంత్రి నేరుగా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారన్న సునీత



ప్రజా భూమి, ధర్మవరం



రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ ఒకటవ తేదీన పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఏపీ తప్ప ఎక్కడా లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం దామాజి పల్లిలో ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారి స్పందన అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడి సంక్షేమ పథకాలు ఏవి అందుతున్నాయి.. ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకటవ తేదీ వచ్చిందంటే పింఛన్ దారుల ఇంటిలో వద్ద ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఒక ముఖ్యమంత్రి నేరుగా పేదవాడి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్నారంటే.. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటన్నది అర్థం చేసుకోవచ్చన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. దీంతోపాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తున్న ఒక్కో మహిళకు 3వేల రూపాయలు ఆదా అవుతోందన్నారు. దీనిపై ఎక్కడ చూసినా మంచి స్పందన కనిపిస్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద 14 వేల రూపాయల సాయం అందిందన్నారు. మరో 6వేల రూపాయలు రైతులకు త్వరలోనే అందజేస్తామన్నారు. రంజాన్ కు ముందే ఒక్కో మసీదుకు లక్షా 82వేల రూపాయలు.. ఈ ప్రభుత్వ అందించిందన్నారు. గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. త్వరలో ఆ పనులు చేపడుతామన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని.. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని.. రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు....

## దిత్వ తుఫాను నేపథ్యంలో... కంది పంటలో తగు జాగ్రత్తలు పాటించాలి : శ్రీరామ్ ప్రవీణ్



ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు (చిప్పగిరి):

దిత్వ తుఫాను నేపథ్యంలో కంది పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చిప్పగిరి మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ రైతులకు పలు సూచనలు చేశారు. ముంపునకు గురైన పొలాల్లో మురుగునీరు వీలైనంత త్వరగా తొలగించాలన్నారు. ఇనుపధాతు లోపం కనిపించే అవకాశం ఉంది కావున దాని నివారణకు అన్న బేది 50 గ్రాములు ం నిమ్మ ఉప్పు 5 గ్రాములు ం యూరియా 100 నుండి 150 గ్రాముల ను 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే ఇనుప ధాతు లోపం నివారణతో పాటు పంట సమర్థవంతంగా కోల్పోవడానికి దోహదపడుతుందన్నారు. పంట కోలుకోవడానికి 1 శాతం 19 : 19 : 19 లేదా పొటాషియం నైట్రేట్ ను పిచికారి చేయాలన్నారు. ఎండు తెగులు లక్షణాలు కనిపించినట్లయితే కాపర్ ఆక్సి ఫ్లోరైడ్ 3 గ్రాముల మందును ఒక లీటరు నీటికి కలిపి వేర్లు తడిచేటట్లు చెట్టు మొదళ్లలో పోయాలన్నారు. పంట పూత దశలో ఉన్నట్లయితే, మారుక మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉంది. దీనికి క్లోరిపైరిఫాస్ 20 ఇ. సి 2.5 మిల్లీలీటర్లు లేక నోవాల్యూ రాన్ 10 ఇ. సి 1.0 లీటరు లేదా స్పైనో సాడ 0.3 మిల్లీలీటర్లలో ఏదో ఒక మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కంది పండించే అన్ని ప్రాంతాల్లో కాయ ఈగ వల్ల ఎక్కువ నష్టం కలిగిస్తుంది. కాయ ఈగ ఆశించినప్పుడు నష్టం బయటకు కనిపించదు. గింజ గట్టి పడే దశలో డైమిథోయేట్ 2.0 ఉల్లి లీటర్లు/ లీటరు లేదా ప్రొఫెనోపాస్ 2.0 మిల్లీ లీటర్లు/ లీటరు లేదా లుఫెన్యూ రాన్ 1.0 మిల్లి లీటర్లు/ లీటరుకు అంతర్వాహిక కీటక నాశనాలను 15 రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు పిండ దశలో పిచికారి చేసి నష్టాన్ని తగ్గించవచ్చున్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 02 డిసెంబర్ 2025

# కడప జిల్లాలోనే ఒంటిమిట్ట-సిద్ధవటం కొనసాగించాలని వైఎస్ఆర్సీపీ నాయకుల డిమాండ్



ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కడప జిల్లాకు చెందిన ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని ఒంటిమిట్ట వైఎస్ఆర్సీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు సోమవారం ఒంటిమిట్ట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి



ఆధ్వర్యంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాల విలీనంపై స్థానిక ప్రజల్లో 95 శాతం మంది వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. "ప్రజల అభిప్రాయాన్ని పక్కనబెట్టి మండలాలను కొత్త జిల్లాలో చేర్చడం అన్యాయం" అని వ్యాఖ్యానించారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "భవిష్యత్తులో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఈ రెండు మండలాలను మళ్లీ కడప జిల్లాలోకి తీసుకొస్తాం" అని ఆయన స్పష్టం చేశారు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి మాట్లాడుతూ, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం కడప జిల్లాకు ముఖ్య ఆధ్యాత్మిక గుర్తింపు అని తెలిపారు. "ఇతిహాస%–%ఆధ్యాత్మిక విలువ కలిగిన ఈ కేంద్రాన్ని కడప నుండి వేరుచేయడం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీస్తోంది" అని అన్నారు. అలాగే చారిత్రక సిద్ధవటం కోట కూడా కడప జిల్లాకు ప్రత్యేక గుర్తింపునిస్తుందని వివరించారు రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కడప జిల్లా కేంద్రం ఈ రెండు మండలాలకు అత్యంత సమీపంలో ఉండటం వల్ల ప్రజలు దశాబ్దాలుగా అన్ని ప్రభుత్వ సేవలను సులభంగా పొందుతున్నారని చెప్పారు. "వృద్ధులు, వికలాంగులు, సామాన్య ప్రజలు చికిత్స, అధికార కార్యాలయాలు, ఇతర సేవల కోసం ఎప్పుడూ కడపనే ఆధారపడ్డారు. ఇప్పుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నమయ్య జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి రావడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు" అని అన్నారు నాయకులు ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మండలాల విలీనాన్ని పునర్విచారించాలని, కడప జిల్లాకు ఈ రెండు మండలాలను తిరిగి చేర్చాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల పూజా మహోత్సవం

- కలశములు చేత పట్టి గ్రామోత్సవంలో పాల్గొన్న కన్య స్వాములు
- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన పులివెందుల



ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో 40వ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్స వ కార్యక్రమాన్ని సోమవారం శ్రీ సమస్త అయ్యప్ప స్వామి సేవ భక్తమండలి ఆధర్వంలో వైభవంగా నిర్వహించారు. మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం లో అరటి మొద్దులతో మండపాలు చేసి ఆ మండ పాలలో అయ్యప్ప,గణపతి,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు మఠం శివ స్వామి,రుద్ర స్వామి లు తెల్లవారుజామునే శ్రీ గణపతి పూజ నిర్వహిం చారు. అనంతరం అయ్యప్ప స్వామికి పంచామృ తాభిషేకాలు నిర్వహించారు. అలాగే అయ్యప్ప 18 మెట్లకు పూలతో అలంకరించి పడిమెట్లకు దీపాల తో పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదుకల లో అయ్యప్ప మాల ధరించిన భక్తులు భక్తి గీతా లను, భజనలను ఆలపించారు. స్వామియే శరణ మయ్యప్ప అంటూ శరణాలతో స్వామిని వేదుకుని పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నా రు. భక్తులందరికీ అన్న మహాప్రసాదం(భిక్ష) ఏర్పాటు చేశారు.



**కలశాలు చేతబట్టి గ్రామోత్సవంలో పాల్గొన్న కన్య స్వాములు**

మొదటిసారి మాల ధరించిన అయ్యప్ప భక్తులను కన్నె స్వాములు అంటారు. కన్నెస్వాములను అయ్యప్పతో సమానంగా చూస్తారు సోమవారం మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మండల పూజ కార్యక్రమంలో దాదాపు 500 మంది కన్య స్వాములు కలశములు చేతపట్టుకొని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. కన్నె స్వాములు తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షతో భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు.

**గ్రామోత్సవంలో మణికంఠుడు :** అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం లో భాగంగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ గ్రామోత్సవం లో చిన్నారులు, యువతులు కలశములతో పాల్గొన్నారు. కన్నె స్వాములు కలశములు చేత పట్టి గ్రామోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే గ్రామోత్సవంలో కేరళ వాయిద్యం అందరినీ ఆకట్టుకుంది. స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషలతో పులివెందుల పురవీధులు మారుమ్రోగాయి.

# బాలల బంగారు భవితకు భద్రత భగవద్గీత

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బాల్యం నుంచే బాలలకు భగవద్గీత నేర్పించాలని తద్వారా మంచి పౌరులుగా ఎదుగుతారని కడప జిల్లా టిటిడి మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు తుపాకుల శ్రీనివాసులు అన్నారు పోరుమామిళ్ల పట్టణం లోని స్థానిక వేణుగోపాలస్వా మి దేవస్థానంలో గీత జయంతిని పురస్కరించుకొని గీతా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బాలలకు భగవద్గీత పై పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చెడులు, ధర్మ ధర్మాలు పాప పుణ్యాలు వాటి భేదాలు తెలుసుకోవలే నన్నచదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలన్నా పెద్దలను తల్లిదండ్రులను గురువులను గౌరవించాలన్న మంచి ప్రయోజకులుగా తయారు కావాలన్నా భగవద్గీత నేర్చుకోవడం తప్పనిసరి అన్నారు సమాజంలోని అక్రమాలు అన్యాయాలు దుర్మార్గాలు, దురాక్రమంలు కేసులు కోర్టులు, ఉగ్రవాదాలు ఆత్మహత్యలు పెరికితనాలుఅన్ని తొలగిపోయి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలన్న భగవద్గీత శరణ్యమన్నారు అనంతరం విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రవికేశ్వరరావు, గురుమూర్తి, చెన్న కృష్ణయ్య, పోకల సుబ్బారెడ్డి, జడ్జీలుగా నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# హరహరునికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణములో కొలువై ఉన్న శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం హర హరునికి విశేష పూజలు శివ ,రుద్ర స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమ వారం మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ రుద్ర చేతుల మీదుగా ఉదయాస్తమాన పరమశివునికి, అయ్యప్పకు పంచామృత అభిషేకం, సహస్రనామా ర్చన, బిల్వార్చన, భష్మాభిషేకం తదితర పూజ కైంకర్యాల అనంతరం పరమశివుడు అయ్యప్ప ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడు తూ ప్రతి సోమవారం మిట్టమల్లేశ్వర స్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వ హించి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా అయ్యప్ప స్వామి మండల పూజలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో, శివనామస్మరణతో మారుమోగాయి. అనంతరం ఆలయ నిర్వహణ వారు ఏర్పాటు చేసిన అన్నదానం,తీర్థ ప్రసాదాల ను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంటపంపల్లి పంచాయతీలో జడ్పిటిసి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మంటవంపల్లి పంచాయతీ పరిధిలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి, మంట పంపల్లి ఎంపిటిసి సుంకేసుల భాష ఆధ్వ ర్యంలో వృద్ధులు, వికలాంగులు, వితంతు వులు, ఒంటరి మహిళలతో సహా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు ఈ సందర్భంగా జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ప్రజలు భద్రతగా, స్వేచ్ఛగా జీవించే వాతావరణం నెలకొందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన అమల్లో ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాల పరంపర ప్రారంభమైందని తెలిపారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పేదల గృహ నిర్మాణాలకు ఉచిత ఇసుక అందించడం వంటి కీలక పథకాలు ప్రజలకు పెద్ద ఊరటనిస్తున్నాయని కృష్ణారెడ్డి అన్నారు. విద్య, వైద్యం రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అనేక సంస్కరణలు చేపడుతున్నట్టు వివరించారు కార్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి కి వెండి కిరీటం బహుకరణ

### - అయ్యప్ప స్వామి భక్తుడు మల్లె రవిశేఖర్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని హనుమాన్ జంక్షన్ సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఓ అయ్యప్ప భక్తుడు వెండి కిరీ టాన్ని బహుకరణగా అందించి నట్లు అయ్యప్ప స్వామి దేవాల య కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం వేంపల్లె కు చెందిన మల్లె. రవిశేఖర్ అనే అయ్యప్ప స్వామి భక్తుడు లక్ష రూపా యలు విలువ గల వెండి కిరీటాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామి కి బహు కరించారు. దీంతో పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు హర్షం వ్యక్తం చేసి వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ అయ్యప్ప స్వామి కరుణా కటాక్షములు, దీవెనలు కలుగవలెనని ప్రార్థించారు.

# ప్రతిభ పోటీల్లో మెరిసిన రవితేజ కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాభూమి,పులివెందుల



గత నెల 29, 30 తేదీలలో బాలల దినోత్సవం 3.0 సందర్భంగా కడపలోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలలో పులివెందులకు చెందిన రవితేజ కాన్సెప్ట్ హైస్కూ ల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ ఈ సందర్భంగా వేస్ట్ ఫ్రమ్ బెస్ట్ అనే అంశంపై ప్రాజెక్టు తయారీ పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భవ్య శ్రీ రెడ్డి విద్యార్థిని అత్యంత ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. రైమ్స్ అనే అంశంపై ఆంగ్లంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మూడో తరగతి చదువుతున్న హేమ వదన అనే విద్యార్థిని ప్రతిభ చూపి మూడవ స్థానంలో నిలిచింది. తెలుగులో వ్యాసరచన పోటీ ల్లో 8వ తరగతి చదువుతున్న ముస్కాన్ అనే విద్యార్థి ప్రతిభ చూపి మూడవ స్థానం, తెలుగులో డిక్టేషన్ పోటీ విభాగంలో 9వ తరగతి చదువుతు న్న గంగా శ్రీనిధి విద్యార్థి ప్రతిభ చూపి కన్సిలైజ్ ప్రైజ్ దక్కించుకుంది. ఈ మేరకు ప్రతిభ చూపిన ఆ విద్యార్థులు ప్రముఖుల చేతుల మీదుగా బహుమ తులు అందుకున్నారు. ఇందుకు ఆ పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడు రహమతుల్లా ఆ విద్యార్థులను సోమవారం అభినందించారు.

# మానవాళి మనుగడకు మార్గదర్శక గ్రంథం భగవద్గీత

## - పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



భగవద్గీత మానవాళి మనుగడకు శాశ్వత మార్గదర్శక గ్రంథమని ఒంటిమిట్ట శ్రీ పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ పేర్కొన్నారు. భగవద్గీత జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం కడప ఆకులవీధిలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలో శ్రీ బిట్రా పట్టాబి రామయ్య భగవద్గీత సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు ద్వాపర యుగంలో చెప్పబడిన గీతా సారం నేటి కలియుగంలో భారతదేశానికే కాదు ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో ప్రచురింపబడి మానవజాతికి మార్గనిర్దేశం చేస్తోందని శంకర్ అన్నారు. యుగాలు మారినా, కాలం గడిచినా భగవద్గీతలోని ఒక్క శ్లోకమూ ప్రాసక్తి కోల్పోదని, ప్రతి శ్లోకం మనిషి జీవితానికి అన్వయించుకునేదేనని వివరించారు. కవి నారాయణరెడ్డి రచించిన "నా దేశం భగవద్గీతం" వంటి పంక్తులను ఆయన ఉదహరించగా సభలో చప్పట్ల వెల్లువ నెలకొంది అంతకుముందు సత్సంగం అధ్యక్షుడు కాకునూరు సుబ్బారెడ్డి తొలి పలుకులతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జ్యోతి ప్రజ్వలనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్సంగం కోశాధికారి సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహణ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త, ఉపాధ్యక్షులు కిషోర్ కుమార్, రమణమూర్తి, మూడే చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ స్టేట్ స్పోక్స్ పర్సన్ గా అన్వర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్టేట్ స్పోక్స్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ పోరుమామిళ్లకు చెందిన డాక్టర్ అన్వర్ ను నియమించింది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యువకులకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని, బిజెపి ప్రభుత్వం అయితే ఏకంగా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి11 సంవత్సరాలు పూర్తి కావస్తున్న చెప్పిన దానిలో నాలుగోవంతు ఉద్యోగ కల్పన కూడా చేయకపోవడం దుర్మార్గమని ఇవన్నీ కూడా యువకులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసం అని ఈ విషయాలన్నీ ప్రతి ఒక్క యువకునికి చేరే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ సీనియర్ నాయకులకు, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మమత నాగిరెడ్డి, లెనిన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంటిమిట్ట మండలంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య.**

ప్రజాభూమి ఒంటిమిట్ట:





మండల పరిధిలో సోమవారం నాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య, మండల అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి, బొబ్బిలి రాయుడు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కట్ట సుబ్బరాయుడు, నేతృత్వం వహించారు. మండలంలోని దర్జిపల్లి, గొల్లపల్లి,తప్పటవారిపల్లి, పెన్నాపేరూరు,గ్రామాల్లో పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతు,ఒంటరి మహిళలకు పెన్షన్లు అందజేశారు ఈ సందర్భంగా తుమ్మలకుంట ఈశ్వరయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ ు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజాకేంద్రిత పాలన జరుగుతోందని అన్నారు. విద్య, వైద్యం, మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు కీలక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు గత ప్రభుత్వ కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీవనావసరాలు సులభతరం అయ్యాయని ఈశ్వరయ్య పేర్కొన్నారు. "ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం టిడిపిదే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది" అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవ సందర్భంగా బి.కోడూరు మండలం, సగిలేరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గణంగా ఎయిడ్స్ డే జరిగింది. స్కూల్ నుండి డ్యాం వరకు ర్యాలీగా ప్లే కార్డ్స్ చేతబట్టుకొని ఎయిడ్స్ నినాదానాలతో పోయి, అక్కడ మానవహారంగా నిలబడి విద్యార్థులతో స్లొగన్స్ చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బయ్య, సైన్స్ ఉపాధ్యాయులు, చిన్నయ్య, హుస్సేన్, సుధాకర్, బాలగంగాధర్, విజయ్, బాలయ్య, మరియు బొల్లు రామ్మోహన్, చిన్నయ్య, నాగేశ్వరరావు, గంగన్న, శివనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, పిఈటి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం పంపిణీలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రంగసముద్రం పంచాయతీలోని నర్సింగ్ పల్లె, నర్సింగ్ పల్లి హరిజనవాడ, కమ్మవారిపల్లె పలు ప్రాంతాల్లో పాల్గొని పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా నూతన పెన్షన్స్ మంజూరైన వాళ్లకి కూడా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగసముద్రం ఎంపీటీసీ కలవకురి రమణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు, పోరుమామిళ్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డ, కల్వకురి పాపయ్య, చెరుకూరి కేశవ పాల్గొనడం జరిగినది.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 02 డిసెంబర్ 2025


## దిత్వా తుఫానులోను ఆగని పెన్షన్

### పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దొరబాబు నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు కేవిబి పురం మండలంలోని తుమ్మ సముద్రం గ్రామపంచాయతీలో టిడిపి సీనియర్ నేత స్థానిక సర్పంచ్ దొరబాబు నాయుడు బాబు నాయుడు సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు

## గిరిజనులకు వెంటనే ఇండ్ల స్థలాలను కేటాయించండి

### - సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

మదనంబేడు గ్రామ గిరిజనులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సత్యవేడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు



రమేష్ గిరిజనుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సత్యవేడు డిప్యూటీ తహసిల్దార్ కు గిరిజనుల తరపున వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రమేష్ మాట్లాడుతూ ప్రపంచం రోజురోజుకీ మౌలిక వసతుల కల్పనలో ముందుకు దూసుకెళ్తున్న నేపథ్యంలో మదనంబేడు గ్రామ గిరిజనులు కనీసం నివసించడానికి ఇంటి స్థలాలను లేని స్థితిలో ఉండటం దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ గ్రామంలో సుమారు 35 కుటుంబాలకు పైగా గిరిజనులు నివసిస్తూ ఉండగా వారు ఒక్కొక్క గుడిసెలో సుమారు నాలుగు కుటుంబాల చొప్పున నివసిస్తూ ఉండటం శోచనీయమన్నారు. రోజంతా కష్టపడి కులో నాలో చేసుకొని అలసిపోయిన గిరిజనులకు ఇరుకు గుడిసెలలో విశ్రాంతి కరువవ్వడం బాధాకరమన్నారు. సామాజికంగా వెనకబడిన గిరిజనుల జీవనోపాధిని పెంపొందించే ప్రత్యేక సబ్ ప్లాన్ లను పక్కన పెడుతున్న ప్రభుత్వాలు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందనడానికి ఈ సంఘటన నిదర్శనం అన్నారు. ప్రజా ఆమోదంతో ప్రతి ఐదు సంవత్సరాలకి అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ లని, సర్వేలని, ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాలు అధికారుల చేత చేపడుతున్నప్పటికీ కనీసం ఇండ్లు కూడా లేని దౌర్భాగ్య స్థితిలో గిరిజనులు కానరావడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు సర్వేలు చేపడుతున్నటువంటి అధికారులు చిత్తశుద్ధితో నిష్పక్షపాతంగా పని చేసుంటే ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండదన్నారు. మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వాలు-ఇప్పటి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవ చేశారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకులు నిర్లక్ష్యం వీడి నివసించడానికి గిరిజనులకు ఇంటి జాగాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ మునుస్వామి, కెపిఎస్ మండల కార్యదర్శి విజయ్ భాస్కర్, అంజేరమ్మ, ఎలుమలై, చిన్న రాసు, జ్యోతి, నదియా, శేఖర్, పోలమ్మ, మనీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కోట మండలం డిప్యూటీ ఎంపీడీవో (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) గా..ఎస్.కే అలీ భాషా

### మర్యాద పూర్వకంగా కలిసిన తిన్నెలపూడి పంచాయతీ సెక్రటరీ ఎస్.కే రియాజుద్దీన్



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు నూతనంగా నియమింపబడిన డిప్యూటీ ఎంపీడీవో (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) ఎస్.కే అలీ భాషాను తిన్నెలపూడి పంచాయతీ సెక్రటరీ ఎస్.కే రియాజుద్దీన్, డిజిటల్ కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కే షాముల్లా, మరియు తిన్నెలపూడి సచివాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సెక్రటరీ ఎస్.కె రియాజుద్దీన్ మాట్లాడుతూ.. మీరు చేసిన కృషికి డిప్యూటీ ఎంపీడీవోగా ప్రమోషన్ రావడం సంతోషంగా ఉంది అన్నారు. మున్ముందు ఇలాంటి ప్రమోషన్లతో మీరు ఎంపీడీవోగా ప్రమోషన్ పొందాలని ఎస్.క్ అలీ భాషాను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిన్నెలపూడి పంచాయతీ సెక్రెటరీ ఎస్.కే రియాజుద్దీన్, డిజిటల్ కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కే షాముల్లా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తబితా, మరియు తిన్నెలపూడి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు పెద్దపీట

### - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- మదనంబేడులో రైతులకు ఉచిత వేరు శెనగ విత్తనాలు పంపిణీ
- తదుపరి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కోనేటి సత్యవేడు మండలం మదనంబేడుకు చేరుకొని రైతులకు ఉచిత వేరు శెనగ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా ఎన్టీఆర్ బరోసా ఫించన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటకుండా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని అన్నీ మండలాల పోలీసు, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలతో పాటు మిగిలిన అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తుఫాను కారణంగా ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. పై కార్యక్రమాలకు అధికారులు, కూటమి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనారు.

## ఎయిడ్స్ సోకినా వారికి ధైర్యం నింపాలి

- ఎయిడ్స్ నివారణ, చికిత్స, సంరక్షణ పద్ధతులను మెరుగు పరచాలి
- ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ఎయిడ్స్ సోకినా వారిలో ధైర్యం నింపడమే కాకుండా, వారితో కలసి, మెలసి ఉండి, కరుణచూపుతూ సమైక్యతతో మెలగాలని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి కోరారు. తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల ప్రాంగణంలో ప్రపంచ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని అంతరాయాలను అధికమించడం, అందరూ కలసి అంతం చేయడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ తో మరణించిన వారిపట్ల సానుభూతితో కాండిల్ లైట్ ద్వారా సంతాపం చెలియ చేయడం జరిగింది. వరల్డ్ ఎయిడ్స్ డే రూపొందించిన పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణ, చికిత్స, సంరక్షణ పద్ధతులను మెరుగు పరచడం, కొత్త పద్ధతులను కనుగొనడం, ప్రజలకు మరింత చేరువయ్యే లా చూడడం మన అందరి బాధ్యతన్నారు. ఎయిడ్స్ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో వచ్చే అడ్డంకులను అధిగమించి, దానిని మరింత ప్రభావవంతంగా మార్చలన్నారు. నర్సింగ్ సంరక్షణ, తల్లి, బిడ్డలకు సమానంగా వుండాలని, అందరిని ఒకే భావనతో చూడాలని, వారికి ధైర్యం నింపాలని, మానసిక సామర్థ్యం కొరకు, స్ట్రెస్ ను తగ్గించేందుకు ధ్యానం, శారీరక ఆరోగ్యం కోసం యోగా ఆసనాలు తెలపాలన్నారు. పౌష్టికఆహారం అందించాలని, తల్లి బిడ్డలను సురక్షితంగా చూడాల్సి బాధ్యత మనందరి పై వున్నదన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో వారిని సురక్షితంగా ఇంటికి చేర్చే వరకు మనం కలసి పని చేయాలని తెలియలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. కే రాధ, ప్రొఫెసర్ డా. సి. అనురాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. బాలాజీ నాయక్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా శ్రీకర్ రాజు, లెక్చరర్ డా అనంత నిర్మలమ్మ, సూపరింటెండెంట్ కళావతి నర్సింగ్, హెడ్ నర్సెస్, స్టాఫ్ నర్సెస్, నర్సింగ్ స్టూడెంట్స్, ఆశా కార్యకర్త లు,తల్లుల కుటుంబ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి నేరుగా ఇంటి వద్దకే పెన్షన్

- దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి-సంక్షేమం రెండూ సమాన ప్రాధాన్యతతో కొనసాగుతాయి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తాం
- రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్





ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:

ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల జీవకోన 48, 49 వార్డులలో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో,స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మౌర్య,ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. వికలాంగులకు 6,000, డయాలసిస్ పేషెంట్లకు 10,000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15,000 పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి విస్తృతమైన పెన్షన్ పథకం లేదని, ఇది కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 51,000 కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో పంపిణీ చేశామని, తిరుపతి జిల్లాలో ఒక నెలకు 2.62 లక్షల మందికి సుమారు 113 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని, ఇది పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి గారి 2047 "వికసిత భారత్" లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశును కూడా "సువర్ణాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐ సమిట్‌లో 12 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగ అవకాశాల ప్రకటన ఒక చారిత్రాత్మక ముందడుగని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ం విశాఖపట్నం జోన్, సెంట్రల్ జోన్, రాయలసీమ జోన్‌గా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల నూతన టౌన్షిప్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, టూరిజం హబ్బులు ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం కూడా లభించినట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు హ్యాపీ, హెల్తీ, వెల్తీ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో మొత్తం 2,62,108 మంది పెన్షన్లకు గాను 112 కోట్ల 69 లక్షల 33వేల 500 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి ప్రతి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. వృద్ధులకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి, ఆరోగ్యపరంగా వారికి కావలసినటువంటి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డి ఆర్ డి ఎ పిడి శోభన్ బాబు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ, యాదవ్, మాజీ ఎమ్మెల్యే పనబాక లక్ష్మి, హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, నాయి బ్రహ్మణ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊక విజయకుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, దూది కుమారి, నరసింహాచారి, ఎస్.కె బాబు, నరేంద్ర, వరికుంట్ల నారాయణ, తహసీల్దార్. సురేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ తో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- 'దిత్వా' తుఫాను ప్రభావంతో ఇళ్ల నుండి బయటకు రాకండి. అప్రమత్తంగా ఉండాలి
- విద్యుత్తు వైర్లు, చెట్ల కింద ప్రజలు ఉండరాదు : తహసీల్దార్ సుధీర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

"థిత్వా తుఫాను" నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో వరదయ్యపాలెం మండలం పరిధిలోని ప్రజలు ఇళ్ళ నుండి,బయట ఊరు ప్రయాణాలు ఆపుకోవాలని తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల తహసీల్దార్ ఒ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వరదయ్యపాలెం తహసీల్దార్ సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 30,1వ తేదీల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని ఈ నేపథ్యంలో 'దిత్వా' తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు దృష్ట ప్రజలందరూ కాచినవేడి నీళ్లు తాగాలని, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మండల పరిధిలో ఉన్న ప్రజలకు తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. పశువులు మరియు గొర్రెలు కాపలాదారులు మేపెందుకు తీసుకొని వెళితే పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని తహసీల్దార్ తెలిపారు. కురుస్తున్న భారీ వర్షాల తుఫాను కారణంగా వాగులు కట్టల పై నది పై చెరువుల కట్ట పక్కన గాని రోడ్డు పై వెళ్లే వాహనదారులు తగు జాగ్రత్తగా వెళ్లాలని వారికి సూచించారు. ఈదురు గాలులు ఎక్కువగా వీస్తుండటంతో విద్యుత్ వైర్లు, చెట్ల కింద ఉండరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఉద్దేశించి తహసీల్దార్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు...

## సత్యవేడు నియోజకవర్గం టిడిపి మండల అధ్యక్షుల నియామకం పై జాబిత రెడీ..

### -ప్రకటించేందుకు టీడీపీ పార్టీ కసరత్తు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో వివిధ మండలాల సంబంధించి టిడిపి మండల అధ్యక్షులు నియామకం పై ఇప్పటికే కసరత్తు పూర్తయినట్టు సమాచారం. దీనికి సంబంధించి గత2, 3, నెలలుగా వివిధ మండలాల ముఖ్య నాయకులతో నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి.శంకర్ రెడ్డి పెద్ద ఎత్తున కసరత్తు చేశారు. దీంతో పాటు ఆయా మండలాల్లో టిడిపి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు కూడా సేకరించినట్టు సమాచారం. ఈ క్రమంలోని టిడిపి మండల అధ్యక్షులు ఎవరన్నది మరో వారంలో తేలే అవకాశాలు మెండుగా కనిపిస్తుంది. ఇందుకు సంబంధించిన జాబితా కూడా దాదాపుగా కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు.. సత్యవేడు టిడిపి మండల అధ్యక్షుడుగా శివకుమార్ నాయుడు, బాలకృష్ణపురం గ్రామం, నారాయణవనం మండల అధ్యక్షుడుగా గిరిబాబు, కేవిబి పురం మండల అధ్యక్షులుగా మునస్వామి యాదవ్, పిచ్చాటూరు మండల అధ్యక్షులుగా తిరుమలరెడ్డి, నాగలాపురం టిడిపి మండల అధ్యక్షులుగా ప్రణీత్ రెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ మండలం టిడిపి అధ్యక్షులుగా మునిచంద్ర నాయుడు, నియమతులయ్యే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. వరదయ్యపాలెం మండలానికి సంబంధించి అక్కడ నిర్మల్, పవన్ యుగంధర్ రెడ్డిల మధ్య పోటీ నెలకొన్నట్టు విశ్వనీయ సమాచారం. మరో 2, 3 రోజుల్లోనే పరిష్కారం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సత్యవేడు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో టిడిపి మండల అధ్యక్షులు నియామకాలు కూడా పూర్తి కావడంతో పాటు పదవి ప్రమాణాలు కూడా చేసేసారు. సత్యవేడు నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు నేపథ్యంలో టిడిపి మండల అధ్యక్షులు నియామకాలు, నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి జాప్యం అని వార్యమైనట్టు తెలుస్తుంది. వచ్చే10 రోజుల్లో నియోజకవర్గంలో వివిధ మండలాల టిడిపి అధ్యక్షులు నియామకానికి సంబందించి అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరొక ముఖ్య విషయం కూడా ప్రచారం జోరుగా వినిపిస్తోంది మండల అధ్యక్షులు 1,2 పేర్లు మారే అవకాశాలు కూడా లేకపోలేదు అని పార్టీ అధినేతలు చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం...

## జోరు వర్షంలో సైతం లెక్క చేయకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనలతో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందజేస్తాం..!

### కోట మండలం బిసి సెల్ అధ్యక్షులు పురిని శ్రీనివాసులు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలో దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ..ఒక వైపు జోరుగా వర్షం కురుస్తున్న ముఖ్యమంత్రి పిలుపుతో వర్షంలో సైతం లెక్కచేయకుండా గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనలతో తిన్నెలపూడి గ్రామ పంచాయతీలో లక్ష్మక్కకండ్రిగా నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు కోట మండలం బిసి సెల్ అధ్యక్షులు పురిని శ్రీనివాసులు, తిన్నెలపూడి గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా. జనార్దన్, కట్టా.శివశంకర్, సచివాలయ సిబ్బందితో కలసి పంపిణి చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్షన్ పంపిణీ తీరును పరిశీలించారు. కోట మండల అభివృద్ధికి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ కే సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు, నాలుగు వేల రూపాయలు పెంచిన ఘనత దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలొ భాగంగా..గ్రామంలో ఇంటి వద్దకే వచ్చి, పెన్షన్ పంపిణీ చేశారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, పెన్షన్స్ ను సకాలంలో అందుతుందా ఎంత వస్తుంది మీ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సహకారంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు...

# మాజీ మంత్రి, వైసీపీ నేత ప్రసన్న కౌంటర్ కు ఎమ్మెల్యే పాశిం ఎన్ కౌంటర్

- గూడూరును తిరుపతిలో కలిపేటప్పుడు ఆనాడు ప్రసన్న కుమార్ రెడ్డి ఆమరణ దీక్ష చేయచ్చుగా...
- విభజన పాపం మీ వైసీపీ ప్రభుత్వం చేసేందేగా
- గూడూరు ప్రజల కోసం ఏమైనా చేసేందుకు నేను సిద్ధం - ఎమ్మెల్యే పాశిం
- జెఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న శాంతి యుత పోరాటానికి నా మద్దతూ - ఎమ్మెల్యే పాశిం
- మీ దొంగ సేవలు మా గూడూరు ప్రజలకు వద్దు..ప్రసన్న కుమార్ రెడ్డి అంటూ పాశిం కౌంటర్
- ప్రసన్న కుమార్ రెడ్డి..మా చంద్రబాబు, లోకేష్ బాబుపై "విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోము"
- ప్రసన్న కుమార్ రెడ్డి మీకు రాజకీయ బిక్ష పెట్టింది టీడీపీ
- ఎన్టిఆర్, చంద్రబాబు దయతో ఎమ్మెల్యే, మంత్రి అయ్యావ్ ప్రసన్న కుమార్ రెడ్డి
- మీరు అంటే గౌరవం. కానీ మా నాయుకులు పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోము
- మీ జగన్ కాలర్ పట్టుకోండి - జగన్ ఇంటి ముందు ఆమరణ దీక్ష చేయండి
- మీరు చేసిన పాపాలకు నన్ను ఎందుకు లాగుతారు.. ప్రసన్నకుమార్ రెడ్డి
- ఇప్పుడు ఎందుకయ్యా.. డ్రామాలు ప్రసన్న కుమార్ రెడ్డి
- గూడూరు ప్రజల ఆకాంక్ష చంద్రబాబు నెరవేర్చాలని కోరుకుంటున్నాం
- త్వరలో జెఏసి ఆధ్వర్యంలో సియం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేస్తాం

ప్రజాభూమి ఆర్సి ఇంచార్జ్
కట్టా.జనార్దన్ – గూడూరు

జగన్ జమానాలో జరిగిన వ్యవస్థల విధ్వంసంలో జిల్లాల పునర్విభజన ఒకటి. జగన్ సర్కారు పోయినా..ఆయన చేసిన తప్పులకు ప్రజలు ఇప్పటికీ కష్టాలు పడుతున్నారు. నాడు ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారు. పారదర్శకతకు, శాస్త్రీయతకు చోటు లేకుండా..రాజకీయ ప్రయోజనాలు, స్వలాభం కోసం, అస్మదీయులకు లబ్ధి కలిగేలా వ్యవహరించారు. జగన్ నిర్వాకం వల్ల గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అన్న తేడా లేకుండా రాష్ట్రమంతా ప్రజలు నరకయాతన అనుభ విస్తున్నారు. ఒకే అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలను వేర్వేరు జిల్లాలలో కలిపేశారు. ప్రతీ లోక్‌సభ స్థానాన్ని ఓ జిల్లాగా ఏర్పాటు చేస్తానన్న మాటను కూడా జగన్ నిలబెట్టుకోలేదు. జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న ప్రాంతాలను మరో జిల్లాలో కలిపారు. ప్రజల సౌకర్యం గురించి ఆలోచించకుండా సుదూర ప్రాంతాలను కలిపి జిల్లాగా ఏర్పాటు చేశారు. ఇలా చెబుతూ పోతే జిల్లాల పునర్విభజనలో ఎన్నో లోపాలు ఉన్నాయి. చాలా జిల్లాలలో ఇదే పరిస్థితి. కొత్త జిల్లాల కేంద్రాలలో ఇప్పటికీ కార్యాలయాలు లేవు. నాడు జగన్ చేసిన తప్పులను సరిదిద్దుతామని ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పలు సభల్లో హామీ ఇచ్చారు. నాడు జిల్లాల విభజన ద్వారా జగన్ తెచ్చిపెట్టిన కష్టాల నుంచి కూటమి ప్రభుత్వం విముక్తి కల్పిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. జగన్ చేసిన తప్పిదాలను సరిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.





గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని పోరుబాట

అన్ని వనరులు ఉన్న గూడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లా నుండి నెల్లూరు జిల్లాలో కలపాలని పోరు బాట జరుగుతుంది. ఇటీవల వరకు గూడూరును నెల్లూరు జిల్లా లో కలుపుతామని సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఉన్నఫలంగా గూడూరు నియోజకవర్గంను తిరుపతిలోనే కొనసాగేలా మంత్రి వర్గ సమావేశంలో వెల్లడించడంతో గూడూరు నియోజకవర్గ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సైతం గూడూరు ప్రజలకు మద్దతు ప్రకటించారు. ప్రజలు, ఉద్యోగస్తులు, వ్యాపరులు, ప్రజా సంఘాలు జెఏసి ఏర్పాటు చేసి గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు. ప్రజలు చేస్తున్న ఉద్యమానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మద్దత్తు తెలుపుతున్నారు. సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబులు పునః పరిశీలన చేసి గూడూరు ప్రజల చిరకాల కోరిక గూడూరును నెల్లూరు జిల్లాలో విలియనం చేయాలని కోరుతున్నారు.

**మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తీరు పై ఎమ్మెల్యే పాశిం ధ్వజం**

అడ్డగోలుగా విభజన చేసి గూడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లాలో కలిపిన జగన్ తీరు పై మాజీ మంత్రి, వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి విమర్శలు చేయకుండా 5 ఏళ్ళ పాటు సైలెంట్ గా ఉండి ఇప్పుడు గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి లేకపోతే గూడూరు రోడ్ల పై ఆమరణ దీక్ష చేస్తానని ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడటం పై ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఓ రేంజ్ లో విరుకుపడ్డారు. మాజీ మంత్రి, వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యస్పదంగా ఉన్నాయి. అడ్డగోలుగా విభజన చేసి ఇప్పుడు గూడూరు రోడ్ల పై ఆమరణ దీక్ష చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇన్ని ఏళ్ల నుండి గూడూరు ప్రజలు ఇబ్బంది పడుతూ ఉంటే ఏనాడూ స్పందించని ప్రసన్న కుమార్ రెడ్డి ఇప్పుడు గూడూరు ప్రజల గురుంచి మాట్లాడుతూ..ఉంటే గూడూరు ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి మీరు అంటే గౌరవం ఉంది. కానీ మీ చేసే స్వార్థ రాజకీయాలల్లోకి నన్ను లాగద్దు, మా చంద్రబాబు, లోకేష్ బాబుల పై విమర్శలు చేస్తే మీకు తగిన గుణపాఠం చెబుతాం, నీకు రాజకీయ బిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ, ఆనాడు ఎన్టిఆర్, చంద్రబాబు లేకుండా ఉంటే నీవు ఎమ్మెల్యే, మంత్రివీ అయ్యి ఉండే వాడివి కాదు, అది గుర్తు పెట్టుకో.. గూడూరు నియోజకవర్గంను నీవు వదిలి వెళ్లి పోయావ్.. గూడూరు ప్రజలను పటించుకొనే ధఖాలాలు ఉన్నాయా.. ఇప్పుడు గూడూరు మీద దొంగ ప్రేమ చూపడం ఏమిటి ప్రసన్న కుమార్ రెడ్డి అంటూ పాశిం ఓ రేంజ్ లో విరుచుకు పడ్డారు. ప్రసన్న కుమార్ రెడ్డి నిన్ను నమ్మే పరిస్థుతులల్లో గూడూరు ప్రజలు లేరు, కోవూరు నియోజకవర్గంలో మీ పరిస్థితి ఏమిటో అందరికి తెలుసు.. మా ప్రశాంతమ్మ ఎంత మెజారిటీ తెచ్చుకోందో మీకు తెలుసు.. ముందు మీ నియోజకవర్గంను చక్క దిద్దుకోండి.. గూడూరుకు వస్తా రోడ్ల పై ఆమరణ దీక్ష చేస్తా.. చంద్రబాబు, లోకేష్ బాబుల పై విమర్శలు చేస్తాను అంటే చూస్తూ ఊరుకోము..మీ స్వార్థ రాజకీయాల్లోకీ నన్ను లాగితే పద్ధతిగా ఉండదనీ ఎమ్మెల్యే పాశిం హెచ్చరించారు.

**రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో 13 పెద్ద జిల్లాలున్నాయి.**

ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం -1974 ప్రకారం కొత్త జిల్లాలను ప్రజా ప్రయోజనాలు, పాలనా అవసరాల మేరకు ఏర్పాటు చేయాలి. ప్రాంతాల జనాభా వెనుకబాటుతనం తదితర కారణాలను పరిగణనలోకి తీసుకోవాలి. రాజకీయ ప్రయోజనాలు, వాటి కారణాల ప్రాతిపదికన జిల్లాల విభజన జరగకూడదని చట్టం చెబుతోంది. బ్రిటీష్ పాలకులు కూడా ఈ నియమాన్ని పాటించారు. గ్రామాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ల పునర్‌వ్యవస్థీకరణలో ఈ సూత్రమే ప్రామాణికం. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల ప్రజలకు దూరభారం తగ్గించాలి. జిల్లా కేంద్రానికి తక్కువ సమయంలో చేరుకునేలా ఉండాలి. కానీ 2022లో నాటీ సీఎం జగన్ రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకుసాగారు. సీఎస్ నేతృత్వం లో అధ్యయన కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ సిఫారసులను పక్కన పెట్టి, సొంత రాజకీయ అజెండాతో ముందుకెళ్లారు. 2022 జనవరిలో 26 జిల్లాలు ఏర్పాటు చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్‌లు ఇచ్చారు. జగన్ నిర్ణయాల పై తీవ్ర స్థాయిలో ప్రజా వ్యతిరేకత వచ్చింది. సొంత పార్టీ నేతలు, కేడర్ కూడా జిల్లాల విభజనను తప్పుపట్టారు. దీంతో ప్రజాభిప్రాయం తీసుకొని సవరణలు చేస్తామని ఓ పెద్ద నాటకానికి తెరలేపారు. జిల్లాలు, డివిజన్ల కూర్పును సవరించాలని వచ్చిన 18 వేల విన్నపాలను జగన్ బుట్టదాఖలు చేశారు. సొంత పార్టీ నేతలు, అందులోనూ సొంత కోటరీ చెప్పినట్టు చేశారు. తనకు ఇష్టం వచ్చినట్లుగా..ఓ రాజు తరహాలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీస్తూ జిల్లాల విభజన పై ఏప్రిల్‌లో తుది నోటిఫికేషన్‌లు ఇచ్చారు.ఆ తర్వాత కూడా సొంత మనుషుల సిఫారసుల మేరకు కొత్త డివిజన్‌లు ఏర్పాటు చేశారు. 13 జిల్లాలను 26కి పెంచారు. 65 రెవెన్యూ డివిజన్లను 77 చేశారు. వీకేంద్రీకరణ పేరిట ప్రజలకు తీవ్ర కష్టాలు కొనితెచ్చిపెట్టారు. మచ్చుకు కొన్ని ఉదంతాలు..

**జిల్లా కేంద్రం 150 కి.మీ. దూరంలో**

కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు దూరాభారం తగ్గాలి. కానీ గూడూరు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని11 మండలాల ప్రజలు తమకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలోని గూడూరు, సూళ్లూరుపేటను వేరు చేసి తిరుపతి జిల్లాను ఏర్పాటు చేశారు. తిరుపతికీ గూడూరు డివిజన్ లోని గ్రామాలు 150. దూరంలో ఉంది. పునర్విభజనకు ముందు గూడూరు, సూళ్లూరుపేట కేంద్రం నెల్లూరుకు చేరుకోవాలంటే 80 నుంచి 30 కి.మీ. వెళ్తే సరిపోయేది. ఇప్పుడు తిరుపతికు వచ్చి వెళ్లాలంటే ఒక రోజు పడుతుంది...

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:




ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మహతి ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి బాధితులకు సంఘీభావం గా ర్యాలీ ను జండా ఊపి ప్రారంభించినారు ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆఫీసు నుండి మహతి ఆడిటోరియం వరకు జరిగినది. ఈ కార్యక్రమంలో ఉత్తమ పని తీరును కనబరిచిన సిబ్బంది కి, వైద్యులు, ఐసీటీసీ%-%ఏఆర్టీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ .బాలకృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ,హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు. పుట్టబోయే శిశువులకు వ్యాధి సోకకుండా నెవిరిపిన్ సిరప్ వినియోగం అవసరమని సూచించారు. హెచ్ఐవి నిర్మూలనకు జిల్లా వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. 1988లో ఎయిడ్స్ మొదట గుర్తించబడినప్పటి నుంచి ప్రతి డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నినాదం "హెచ్ఐవి కోసం పరీక్షించుకోండి, హెచ్ఐవి సమాచారం తెలుసుకోండి %-% సురక్షితంగా ఉండండి" అని తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్, టిబి నివారణ అధికారి డాక్టర్. శైలజ మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. రాధ, ఎస్ వి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. రవి ప్రభు, దిశ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడంలో..

**తుఫాను సైతం లెక్కచేయని అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు**

ప్రజాభూమి ప్రతినిధి –
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని ఈబీసీ – గిరిజన కాలనీలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తుఫాను, వరదలు, వాన వంటి విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడినా పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం.సుధాకర్ నాయుడు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్లు అందేలా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దిత్వ తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రాకూడదని రైతులు పొలంలోకి వెళ్ళేటప్పుడు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని చెట్ల కింద ఉండరాదని తెలియజేశారు. అధికారుల ద్వారా సకాలంలో పెన్షన్లు అందించడం సేవా స్ఫూర్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వెస్ట్ వర్తూరు సచివాలయ పరిధిలోని నెలవాయి గ్రామంలో ఉదయం 6 గంటలకు వర్షం పడుతున్నా అవ్వ, తాతలకు పెన్షన్ అందజేసిన అధికారులు ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో, ఎంఆర్ఓ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు గ్రామంలోని ఎస్టీ కాలనీ నందు సోమవారం నాడు వాకాడు ఎంపీడీవో ఎం.సాయి ప్రసాద్, మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ,టీడీపీ నాయకుడు కాటంరెడ్డి రామలింగారెడ్డితో కలిసి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వాకాడు-1 సచివాలయం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులు సిబ్బంది అటెండెన్స్ పరిశీలించారు. సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ విషయంలో ఎటువంటి జాప్యం జరగకుండా వారి ఇంటి వద్దనే సకాలంలో పంపిణీ చేయవలసిందిగా సచివాలయం సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. గూడూరు శాసనసభ్యులు పాశం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని నాయకుల సమక్షంలో పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ పెన్షన్ల కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.సాయి ప్రసాద్ తో పాటు మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, తెదేపా నాయకులు కాటం రెడ్డి రామలింగారెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...



## పెన్షన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి – నగరి:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్లను నగరి నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సోమవారం పంపిణీ చేశారు. అందులో భాగంగా నింద్ర మండలంలోని చవరం బాకం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పెన్షన్ లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు చేపట్టిన పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



నగరి నియోజకవర్గంలో పండుగలా ఎన్. టి. ఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా పుత్తూరు మున్సిపాలిటీ 3 వ వార్డులో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు చేపట్టిన పెన్షన్ కార్యక్రమంలో భాగంగా నగరి శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ పెన్షన్లు పంపిణి చేశామని తెలిపారు.

## తిరిగి లేచే ధైర్యానికి అండగా వరద బాధితులకు బియ్యం పంపిణీ

**కలత్తూరు గ్రామంలో 600 కుటుంబాలకు వేలూరు సర్పంచ్ శేఖర్, ఆర్బీకే డైరెక్టర్ అబ్రహం చేతులమీదుగా సహాయం**

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



కెవి పురం మండలం కలత్తూరు గ్రామాన్ని ఇటీవల ముంచెత్తిన వరద వల్ల తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తూ పిచ్చాటూరు మండలం వేలూరు గ్రామ సర్పంచ్ శేఖర్ చేసిన సేవాప్రవర్తనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వరదతో ఇళ్లలో ఆహార ధాన్యాలు దెబ్బ తిన్న నేపథ్యంలో బాధితుల కోసం మొత్తం 125 బియ్యం బస్తాలను సమకూర్చి, కేవీబీ పురం మండలం కళ్లత్తూరు గ్రామంలోని 600 కుటుంబాలకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి 5 కేజీల చొప్పున బియ్యం అందజేయడం ద్వారా బాధితుల ఆహార అవసరాల్ని తీర్చే ప్రయత్నం చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని ఆర్బీకే డైరెక్టర్ అబ్రహం సమన్వయం చేశారు. వేలూరు సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ వరద సమయంలో ప్రజల పక్కన ఉండటం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

## సంక్షేమ సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ చేసిన పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య**

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:-



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ ఆదేశాల మేరకు ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామ పంచాయతీలో సచివాలయ సిబ్బందితో కలిసి కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు, టిడిపి నాయకులు ఏందోటి నారాయణరెడ్డి డాక్టర్ దారా అంకయ్య ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను స్థానిక గ్రామపంచాయతీ ప్రజలకు వివరించారు.

## సిద్ధార్థ్ ఇన్నిట్యూట్‌లో 'క్వాంటమ్ కంప్యూటింగ్' పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

పుత్తూరు సిద్ధార్థ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) ఇంట్రడక్షన్ టు క్వాంటమ్ కంప్యూటింగ్ అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం మరియు జేఎన్టీయూఏ, అనంతపురం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.డిసెంబర్ 01 నుండి 05 వరకు జరిగే ఈ కార్యక్రమంలో క్వాంటమ్ కంప్యూటింగ్ యొక్క ప్రాముఖ్యత, ప్రాథమిక సిద్ధాంతాలు, ఆధునిక పరిశోధనా ధోరణులు మరియు అనువర్తనాలపై నిపుణులు అధ్యాపకులకు శిక్షణ అందించనున్నారు.సాంకేతిక రంగంలో వేగంగా విస్తరిస్తున్న క్వాంటమ్ టెక్నాలజీలపై అధ్యాపకులు అవగాహన పెంపొందించుకోవడం, బోధనలో నూతన అభ్యాసాలను ప్రవేశపెట్టడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి 40 మంది అధ్యాపకులు హాజరయ్యారు, ముఖ్య అతిథిగా తిరుపతి ఐఐటి అసోసియేషన్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ డా .రితీష్ కుమార్ గంగ్వార్, ఐఐఎస్ఈఆర్ అసోసియేషన్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ డా .చిత్రసేన్ జేనా హాజరై నూతన సాంకేతికతలపై పరిశోధన మరియు శిక్షణ అనివార్యమని, ఈ తరహా కార్యక్రమాలు అధ్యాపకుల అకడమిక్ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, డా .బి .మధు, డా.ఎం .జనార్ధనరాజు, %ఎ.నా.ఐం% డా.ఆర్. ఎం. మల్లిక, డా.ఈ.మురళి ,డా. ఆర్.జి కుమార్ , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. హేమబాల, ఆర్గనైజింగ్ కమిటీ కోఆర్డినేటర్ డా. డి.నాగరాజు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## యన్ టి ఆర్ భరోస పెన్షన్ల పంపిణీ- లబ్ధిదారుల ఇంటివద్దే సేవలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో 2025 నవంబర్ 1వ తేదీ సోమవారం ఉదయం 6.30 గంటలకు "యన్ టి ఆర్ భరోస" సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నాయకుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. తిరుచానూరు టిడిపి అధ్యక్షులు కిషోర్, చిత్తూరు పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ హరే రామ్, జనరల్ సెక్రటరీ సాయి నేతృత్వంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు పార్టీ నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి బాధ్యతగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ.. ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడమంటే పేదలు, వృద్ధులు, వికలాంగుల పట్ల నిజమైన సేవ. ఇలాంటి పనులు తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఈ సేవలో పాలు పంచుకోవడం నాకు ఆనందంగా ఉంది అని తెలిపారు. పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ హరే రామ్, మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తూ నిజమైన సంక్షేమ పాలన అందిస్తోంది. రాష్ట్ర ప్రజలంతా కూటమి వైపే ఉన్నారు. పేదల పక్షాన నిలుస్తున్న చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే నానికి ప్రజలు ఆశీర్వాదాలు అందిస్తున్నారు అని తెలిపారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలోని లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉదయం 6.30 గంటల నుంచే పెన్షన్ పంపిణీ కొనసాగిందని పెన్షన్ పొందిన ప్రతి లబ్ధిదారుడు కూటమి ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడుని, ఎమ్మెల్యే నానిని హృదయ పూర్వకంగా దీవిస్తున్నారని జనరల్ సెక్రటరీ సాయి తెలిపారు...

## మొబైల్ ఐసిటిసి వాన్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:




వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మొబైల్ ఐ సి టి సి వాన్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపులకు హెచ్ ఐ వి పరీక్షలు నిర్వహించడానికి వీలుగా మొబైల్ ఐ సి టి సి వాన్ ను ప్రారంభించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేప్రోసి ఎయిడ్స్, టిబి నివారణ అధికారి డాక్టర్. శైలజ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దిశా సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ పంపిణీ చేసిన తిన్నెలపూడి పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా. జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి – కోట



దిత్వా తుఫాను నేపథ్యంలో కోట మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ.. జోరుగా వర్షం కురుస్తున్న లెక్క చేయకుండా ముఖ్యమంత్రి పిలుపుతో.. గూడూరు శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ సూచనలతో జోరుగా, హుషారుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు తిన్నెలపూడి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా.జనార్దన్ నూతన వితంతువు పెన్షన్ అందజేశారు. సోమవారం కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయితీలొ పర్యటించి పెన్షన్ పంపిణీ తీరును పరిశీలించారు. కోట మండలం అభివృద్ధి గూడూరు శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ కే సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు, నాలుగు వేల రూపాయలు పెంచిన ఘనత దక్కుతుందని కట్టా.జనార్దన్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగ గ్రామంలో ఇంటి వద్దకే వచ్చి, పెన్షన్ పంపిణీ చేశారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, పెన్షన్స్ ను సకాలంలో అందుతుందా ఎంత వస్తుంది మీ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సహకారంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిన్నెలపూడి పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్ తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### -టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ప్రతి నెల 1వ తేదీన వికలాంగులకు 6000, వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4000 రూపాయలు చొప్పున భర్తకు పింఛను వస్తూ భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛను ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని సచివాలయ అధికారులు తుఫాన్ కూడా లెక్క చేయకుండా అర్హులైన వారికి ఉదయం ఆరు గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం గర్వంగా ఉందని ఇలగనూరు పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేస్తుండగా పింఛన్లు రానివారు వారి సమస్యను వివరించగా త్వరలోనే నూతన పింఛన్లు కూడా విడుదల చేస్తారని మీరు భయపడాల్సిన అవసరం లేదని మురళీ నాయుడు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకయ్య, డిజిటల్ అసిస్టెంట్ సేతు మాధవన్, కొణతనేరి పంచాయతీ కార్యదర్శి చంద్రిక, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

## పెన్షన్ పంపిణీ చేసిన నెలమల్లి ముత్తురాజా

### -యువ నాయకులు సాయి కిరణ్

ప్రజాభూమి – చిట్టమూరు



చిట్టమూరు మండలం ఆరూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నెలమల్లి ముత్తురాజా ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది. ముత్తురాజా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు .చిట్టమూరు టీడీపీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సూచనలతో దిత్వ తుఫాను ఎక్కువ ఉన్నా సరే అవ్వ,తాత లకు పెన్షన్ అందాలనే సంకల్పంతో జోరునా వాన సైతం లెక్కచేయకుండా ఉదయం 6:20 నిమిషాల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ అందించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఎంతో చురుగ్గా అలుముకుందని , ద్విత్వా తుఫాను ముక్కు ఎక్కువ ఉండడం వల్ల అత్యవసరమైన సమయంలో తప్ప బయటకు రావద్దని సూచించారు, అదేవిధంగా ఏటువంటి సమస్యలైనా సంభవించినట్లయితే వెంటనే మాకు తెలియజేయాలని సూచించారు.

## నాయుడు పేట నుంచి శ్రీకాళహస్తికి బస్సులు లేక ప్రయాణికులు అవస్థలు

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లాలోని నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు బస్సులు కొరత. తక్కువ సర్వీసులు, రద్దీ, టికెట్లు పెరుగుదల, బస్సులలో యూపీఐ సేవలను సరిగా అందించడం లేదని ప్రయాణికులు వాపోయారు, ముఖ్యంగా ఆర్డినరీ సర్వీసులు సరిగ్గా లేక ఉన్నవి గ్రామాల మీద వెళ్లక ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నటువంటి బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం వలన బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. భారతదేశం డిజిటల్ వైపు పరుగులు పెడుతున్న తరుణంలో ఆర్టీసీలో మాత్రం ఏ మాత్రం ఆలోచనలు లేకుండా యూపీఐ సేవలకు సానుకూలంగా స్పందించడం లేదని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ప్రయాణికులు ప్రశ్నిస్తే చార్జింగ్ అయిపోతుంది, నెట్వర్క్ బిజీగా ఉంటుంది, అంటు కుంటూ సాకులు చెపుతున్నారు. టికెట్స్ ను మాన్యుల్ గానే ఇస్తున్నారు. ఒక వేళ ప్రయాణికులు చేతిలో డబ్బులు లేకపోతే నిర్లక్ష్యంగా నడి రోడ్డులో దిగేమంటున్నారు. చిల్లర ఉంటే ఎక్కమంటున్నారు, యుపిఐ పని చేయడం లేదు అని చెపుతున్నారు. దీని మీద ఆర్టీసీ ధీయం వివరణ ఇవ్వాల్సి ఉంది ఇవ్వాల్సిఉంది అని ప్రయాణికులు కోరుతున్నారు...

## వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం- స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ, మాట్లాడుతూ..ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతోనే అరికట్టడానికి సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. హెచ్.ఐ.వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అని చెప్పడం జరిగింది. 20 మంది వ్యాధి గ్రహస్తులకు ఇంటికి సరిపడా నిత్యవసర సరుకులు, న్యూట్రిషన్ పౌడర్, మరియు



దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయినటువంటి సురేష్ కి 5000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఐసీటీసీ కౌన్సిలర్ భారతి, డి.ఎస్ఆర్ సీ కౌన్సిలర్ ఉష, ఆర్ట్ కౌన్సిలర్ రాధిక, ల్యాబ్ అడ్వకేట్స్ టెక్నీషియన్ మునిస్వార్, అడ్వకేట్ లాయర్స్, మల్లికార్జునయ్య, రాజేశ్వ రరావు, సుధాకర్ రెడ్డి, మరియు స్టెప్స్ సంస్థ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి ప్రజలు వ్యాధులు బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి అన్ని చెప్పడం జరిగింది.ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి / ఎయిడ్స్ ఏ విదంగా వస్తుంది, హెచ్ ఐ వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ - పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 6:30 గంటల నుండి శ్రీకాళహస్తి



పట్టణంలోని 19వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నెల మొదటి తారీకునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 4000, 6000, 10000, 15000, రూపాయల పింఛను ఇస్తున్న ప్రభుత్వము ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వమని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చెప్పిన హామీలు అమలు పరచటంలో సూపర్ సిక్స్, సూపర్ హిట్ అయిందని ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకి సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని సంవత్సరమునకు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నారో వారి అందరికీ తల్లికి వందనం ఇస్తున్నారని రైతన్నలకు సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున ఇస్తున్నారని డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారని అనేక పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించారని పోలవరం అమరావతి రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని విశాఖకు రైల్వే జోన్ తెచ్చారని విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకుండా ఆపారని ఎన్నో సెంట్రల్ విశ్వ విద్యాలయాలు ఆంధ్ర రాష్ట్రానికి తీసుకొచ్చారని వైయస్సార్సీపి ప్రభుత్వంలో గుంతలు పడిన రోడ్డును బాగు చేశారని ఎన్నో సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్నాయని వీటిని అన్నింటినీ ప్రజలు గమనించి తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## వైకాపా పాలనలో గూడూరును తిరుపతి జిల్లాలో కలిపినప్పుడు నిద్రపోతున్నారా..?

ప్రజాభూమి ప్రతినిధి – కోట





గత వైకాపా పాలనలో గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపివుడు ఇవుడు మాట్లాడుతున్న వైకాపా నాయకులు అప్పుడు నిద్రపోతున్నారా..అని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాక్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటవ తేదీన సచివాలయ సిబ్బందితో కలసి సామాజిక పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ..గత వైకాపా పాలనలో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఆ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల అభీష్టానికి విరుద్ధంగా అనేక ప్రాంతాలను కొత్త జిల్లాలలో విలీనం చేసి ఆయా ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఆ క్రమంలో నెల్లూరుకు 38 కిలో మీటర్ల దూరంలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని 92 కిలో మీటర్ల దూరంలో ఉన్న తిరుపతి జిల్లాలో విలీనం చేశారన్నారు. ఆ విలీనాన్ని అప్పటి గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, ప్రస్తుత గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ తో పాటుగా అప్పటి గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి.వరప్రసాద్ కూడా తీవ్రంగా వ్యతిరేకించి ప్రజల భాగస్వామ్యంతో నిరసన తెలిపినా వైకాపా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోలేదన్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా గూడూరు ను తిరుపతి జిల్లాలో విలీనం చేసిన విషయాన్ని డాక్టర్ పాశం.సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎన్నికల ప్రచారం సందర్భంగా తిరుపతి పార్లమెంటుకు గూడూరు అసెంబ్లీకి కూటమి అభ్యర్థులుగా పోటీ చేసిన డాక్టర్ వెలగపల్లి.వరప్రసాద్, డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ల సమక్షంలో ఎన్నికల అనంతరం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గూడూరు నియోజకవర్గాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు హామీ ఇచ్చారన్నారు. అదే సమయంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయక పోవడం పట్ల కోవూరు మాజీ శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కుల ప్రస్తావన తేవడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. అదే సమయంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఇపుడు చెబుతున్న ప్రసన్న కుమార్ రెడ్డి వైకాపా పాలనలో గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపినపుడు కనీసం నిరసన కాదు కదా అభ్యంతరం తెలపక పోగా ఇపుడు ఆమరణ దీక్ష చేస్తామనడం నీతి బాహ్యమన్నారు. తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న శవ రాజకీయాల వలెనే ప్రసన్న కుమార్ రెడ్డితో పాటుగా కొందరు వైకాపా నాయకులు గూడూరు నియోజకవర్గం విషయంలో చేస్తున్న ప్రకటనలను చూసి ప్రజలు ఛీ..ఛీ.. అనుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ వర్గ ప్రజలు జిల్లా కేంద్రమైన తిరుపతికి వెళ్లి రావడం కష్టంతో, ఖర్చుతో, శ్రమతో కూడుకున్నది అవుతున్నందున నియోజకవర్గ ప్రజలందరి కోరిక మేరకు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుకి తూపిలి రాధాకృష్ణారెడ్డి గూడూరు నియోజకవర్గ ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు...

## ఎన్టీఆర్ బరోసా పింఛన్లతో పేదలకు చేయూత - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### - బ్రాహ్మణతాంగల్ లో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ - స్మశానానికి దారి ఏర్పాటుకు ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



ఎన్టీఆర్ బరోసా ఫించన్ లు పంపిణీ చేయడం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. సోమవారం నారాయణవనం మండలం బ్రాహ్మణతాంగల్ ఒడ్డి ఇండ్లులో ఎమ్మెల్యే ఎన్టీఆర్ బరోసా ఫించన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అర్హులు గా ఉండి ఫించన్ రాకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే పక్కా ఇల్లు నిర్మించుకోవాలనే వారు హౌసింగ్ శాఖకు దరఖాస్తు చేసుకోవాలని, ఎక్కడైనా అధికారులు ఇబ్బంది పెడితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బ్రాహ్మణతాంగల్ ఒడ్డి ఇండ్లు శ్మశానం ను ఎమ్మెల్యే పరిశీలించిదారి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ ఇంటింటికి వెళ్లి స్వయంగా అందజేత శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఉరందూరు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల. వెంకట సుధీర్ రెడ్డి. తుఫాను వంటి పరిస్థితులు ఉన్నా సకాలంలో పింఛన్లు అందించడం సీఎం నిబద్ధతకు నిదర్శనం. ముఖ్యంగా, దయాలసిస్ పింఛన్‌ను 5 వేల రూపాయలు నుంచి 10,000 రూపాయలు పెంచి మాట నిలబెట్టుకున్నాము. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటాము అని తెలిపిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల. వెంకట సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

మంగళవారం 02 డిసెంబర్ 2025

# బుచ్చినాయుడుపల్లి హరిజనవాడలోఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీచేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేసి..కాలనీ లోని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- బుచ్చినాయుడు పల్లి పంచాయతీలో 385 మందికి
- 15 లక్షల 98 వేలురూపాయలు మంజూరైనట్లు తెలిపిన ఎమ్మెల్యే ..





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని... కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కోసం ప్రపంచ దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు ఏర్పరుచుకుని ఆర్థిక రాబడిని రాబట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మన అధినాయకులు గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలి



పారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి డిసెంబర్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులి వర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని బుచ్చి నాయుడుపల్లి పంచాయతీ హరిజనవాడలో అధికారులు, స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పింఛను పంపిణీ చేసి, కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి మండలంలో డిసెంబర్ నెలలో 15 నూతన పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో 100% పింఛను పంపిణీ పూర్తి చేయడానికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసినవారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుంది అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సబ్బు తయారీ శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట టౌన్



ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో సహజ సోప్ మేకర్స్ ఆర్గనైజేషన్ సహకారంతో సూళ్లూరుపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఉచిత సబ్బు తయారీ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థినులు, గృహిణులు 70 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రీజినల్ ప్రెసిడెంట్ ముఖేష్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ యొక్క విజన్, మిషన్ గురించి వివరించారు. యువత, నిరుద్యోగులు మరియు మహిళల నైపుణ్య అభివృద్ధి కోసం ఇంపాక్ట్ సంస్థ శ్రద్ధగా పని చేస్తోందని తెలిపారు. ప్రతి ఇంటిలో ఒక స్పీకర్, ప్రతి గ్రామంలో ఒక ట్రైనర్ ఉండాలని అలా నైపుణ్యాల ఆధారిత అభివృద్ధి జరిగితేనే సమాజ అభివృద్ధి, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎంపీడీఓ మురళి మాట్లాడుతూ..ఇంపాక్ట్ సంస్థ చేస్తున్న సేవలను అభినందించి



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సూళ్లూరుపేట ఫ్లెమింగో క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించారు. క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, క్లబ్ కార్యదర్శి రామానుజం, జి.వి.రామనాయణ, శరద్, శ్రీనివాస్, సుధాకర్ తదితర సభ్యులు శ్రమించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ, చిన్నబ్బాయి, జాన్సీ, వివిధ సంస్థలు, ముఖ్యంగా మెప్మాతో సమన్వయం చేస్తూ అద్భుతమైన మొబిలైజేషన్ చేశారు. చిన్నబ్బాయి మాట్లాడుతూ..ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత మరియు సామాజిక అభివృద్ధి కోసం నిర్వహించడం తమకు ఎంతో ఆనందం కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్గా విచ్చేసిన కవిత, మహిళలకు ప్రాక్టికల్ హ్యాండ్స్ - ఆన్ శిక్షణ అందిస్తూ..సబ్బులు తయారు చేసే ప్రక్రియను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు. ఈ శిక్షణ మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత, ఇంటి ఆధారిత వ్యాపార అవకాశాల పురోగతికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులకు, పాల్గొన్న మహిళలకు మరియు నిర్వాహకులకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

## జోరునా వానలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### -మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు

### - ఎంపీడీవో ఉమ మహేశ్వరావు



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగం గా వాన సైతం లెక్కచేయకుండా మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, ఎంపీడీవో ఉమ మహేశ్వరావు స్వయంగా సోమవారం ఉదయం పింఛన్ల పంపిణీ లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో పింఛన్లను పంపిణీ చేస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే, సచివాలయ సిబ్బంది, నేరుగా వెళ్లి పెన్షన్ ఇస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. చిట్టమూరు మండలంలో 5761 పెన్షన్లకు, రెండు కోట్ల 45 లక్షల 37వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గా చిట్టమూరు మండల ప్రజలు ధీత్వ తుఫాన్ దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని, కలెక్టర్ వెంకటేశ్వర్లు అదేశాల మేరకు మండల కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసున్నారని ఏదేమైనా ప్రమాదాలు సంభావిస్తే వెంటనే 9666091789 నెంబర్ కు తెలియజేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఉమా మహేశ్వరావు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డా.పాశిం.సునీల్ కుమార్ ద్వార మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. కోట పట్టణంకి చెందిన పోలే.రమణయ్యకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేసిన 2,23,815/- వేల రూపాయలు అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనార్టి సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ చేతుల మీదుగా వారికి చెక్కును అందజేయడం జరిగింది. షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. నమ్ముకున్న వారికి తెలుగుదేశం పార్టీ ఎలప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన స్వర్గీయ రమణయ్య కుమార్తె మాధవి మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యే సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని వారు చేసిన సహాయం ఏప్పటికీ మర్చిపోమని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి షేక్. జలీల్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్.నౌషద్ భాష, ఎంపీటీసీ సభ్యులు దార సురేష్, తల్లం.శ్రీనివాసులు, నంద మోహన్, కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు.మధుబాబు మరియు తదితరులు పాల్గొన్నారు....

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రజాభూమి ప్రతినిధి - నగరి




హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి తగ్గలేదని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని ఏర్పరడచం ప్రతి ఒక్కరి భాద్యతని నగరి ఎంఎస్ఎంఎన్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. సోమవారం ఎయిడ్స్డేను పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాప్తి కేవలం నెమ్మదించిందని పూర్తిగా నిర్మూలన కాలేదన్నారు. ఎయిడ్స్ వ్యాప్తికి కారణాలు, మార్గాలపై యువత అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని, ప్రధానంగా ఇది లైంగిక సంబంధాల ద్వారా వ్యాప్తి చెందుతూ ఉందని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి బ్రహ్మానందం, రెడ్రిబ్బన్ అధికారి వెంకటేధశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటాచలపతి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, రెడ్రిబ్బన్ క్లబ్ ఆధ్వరంలో విద్యార్థులతో కలిసి పట్టణ పరిధిలో ఎయిడ్స్ అవగాహన ఏర్పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయను మాట్లాడుతూ ఎయిడ్స్ ఒకప్పుడు ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేసిందని అయితే ప్రజలలో అవగాహన పెరిగి నియంత్రణలోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ ఔషదాలు లేని వ్యాధిగానే కొనసాగుతోందన్నారు.అవగాహన పెంచుకోవడంతో ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వినాయకపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశన్నకుమారి, రెడ్రిబ్బన్క్లబ్ కోఆర్డినేటర్ హరిబాబు, ఎన్ఎస్ఎస్ అధికారి ఇలంగోవన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని సదుపాయాలు ఉన్న గూడూరు పాత డివిజన్ జిల్లా చేయండి

### -ఎన్నికల హామీ ప్రకారం గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం నెల్లూరు జిల్లా కలపండి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



జిల్లా కేంద్రంగా ఉండాల్సిన అన్ని సదుపాయాలు ఉన్న గూడూరు పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు అన్నారు. గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కోట మండల కేంద్రమైన కోట బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం గూడూరు రెవిన్యూ డివిజన్ లోని వెంకటగిరి నియోజకవర్గంలోని మండలాలను ముక్కలు ముక్కలుగా చేసి కలవాయి



రాపూరు సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోను బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి, మండలాల్లో తిరుపతి జిల్లాలోను కలిపి అస్తవ్యస్తంగా చేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు గూడూరు పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గూడూరును నెల్లూరు జిల్లాల కలపతామని హామీ ఇచ్చారని అదేవిధంగా గూడూరు నియోజకవర్గం కోట మండల కేంద్రంలో నారా లోకేష్ బాబు నిర్వహించిన యువగళం పాదయాత్రలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని అయితే అ హామీనీ తుంగలో తొక్కి తిరుపతి జిల్లాలోనే కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. గూడూరు పాత రెవిన్యూ డివిజన్ ను నెల్లూరు జిల్లాలో కలిపేంత వరకు ఉద్యమిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని గూడూరు పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోట మండలం బిజెపి అధ్యక్షులు సురేష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పామంజి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...

## తనియాలి వంతెనను పరిశీలించిన ఆర్డిఓ కిరణ్మాయ్

- దొరవారిసత్రం ఎమ్మార్వో శైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్, ఎంపిడిఓ గోవర్ధన్ తో పాటు వంతెన నీటిమట్టం పరిశీలన
- ప్రభావిత గ్రామాల పర్యటన, అప్రమత్తంగా ఉండాలని సూచనలు

ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం



దిత్వా తుఫాన్ నేపథ్యంలో దొరవారిసత్రం మండలంలో మళ్లీ వర్షాల భారీనీ, కళాంగి నదిలో నీటి ప్రవాహం పెరుగుదలనీ దృష్టిలో ఉంచుకొని అధికారులు సోమవారం పర్యటించారు. సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కిరణ్మాయ్, దొరవారిసత్రం తహసిల్దార్ శైలాకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, ఎస్సై అజయ్ కుమార్, ఇరిగేషన్ ఏ ఈ దొరవారిసత్రం రెవెన్యూ సిబ్బంది, తదితర అధికారులు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. కళాంగి నది ప్రవహించే తనియాలి గ్రామం సమీపంలోని వంతెన వద్ద నీటి మట్టాలను అధికారులు స్వయంగా తనిఖీ చేశారు. నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభావిత గ్రామాల ప్రజలకు అవసరమైన ముందు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించారు. వర్షాలు అధికమైతే వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ విభాగానికి సమాచారం అందించాలని కోరారు. మండలంలోని ఇతర గ్రామాల పరిస్థితులను కూడా పర్యవేక్షిస్తున్నామని, అత్యవసర పరిస్థితులకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

**తుపాను దృష్ట్యా ప్రజలకు ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఎస్సై అజయ్**

దొరవారిసత్రం మండలం ఎస్సై అజయ్ కుమార్ దిత్వా తుఫాన్ దృష్ట్యా తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలు మేరకు, నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు పర్యవేక్షణలో మండల వివిధ శాఖ అధికారులతో సమన్వయ పరుచుకుంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుస్త చర్యలు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాడు. అంతేకాకుండా నేర నియంత్రణ చర్యలను కఠినంగా చేపడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలుపరుస్తూ చట్ట వ్యతిరేక వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తూ ఇటు ఉన్నతాధికారులచే, ప్రజలచే మన్ననలు అందుకుంటు అండగా అజయ్ కుమార్ అనే ధైర్యం ప్రజలకు ఇవ్వగలిగి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ప్రజలచే అభినందనలు అందుకుంటున్నారు.

## రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నగరి పిసిఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల పట్టేడ గ్రామం లో ఇంటింటికి వెళ్లి ఎయిడ్స్ నిర్మూలన పై కర పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం నగరి మండపం వద్ద మానవహారం వేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్ పాల్ వెంకటా చలపతి, వినాయకపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసన్న రాజ కుమారి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ హరిబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇలంగోవన్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ

### పాల్గొన్న పిఏసీఎస్ ఛైర్మన్ ముప్పాళ.శ్రీహరి రెడ్డి

ప్రజభూమి ప్రతినిధి - దొరవారిసత్రం



కూటమి ప్రభుత్వం ప్రజలకు చేరువగా తీసుకొస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం దొరవారిసత్రం మండలం లో కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న ఈ కార్యక్రమం సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల. విజయశ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. దీని భాగంగా ఏకొల్లు పంచాయతీ పరిధిలోని కుప్పారెడ్డిపాలెం గ్రామంలో సచివాలయ సిబ్బంది ఈశ్వరయ్య, నెలబల్లి పిఏసీఎస్ చైర్మన్ ముప్పాళ. శ్రీహరి రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు మారంరెడ్డి. గొపాల్ రెడ్డి, డక్కిలి వీరాస్వామి, కిన్నెర రమణయ్యతో కలిసి ఇంటింటికి వెళ్లి పదవీ విరమణ, వితంతువు, వైకల్య తదితర విభాగాల పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు కూటమి ప్రభుత్వం సాగిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చర్యలను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజల అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు...

## యర్రావారిపాలెం మండల తహశీల్దార్గా వాసుదేవ కుమార్



ప్రజాభూమి -యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండల తహశీల్దార్ గా సోమవారం యస్.వాసుదేవ కుమార్ భాద్యతలు చేపట్టారు. ఇటీవల పదవీ విరమణ చేసిన పరమేశ్వరస్వామి స్థానంలో వాసుదేవ కుమార్ తహశీల్దార్ గా నియమితులయ్యారు. తాహశిల్దార్ మీడియాతో మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని అన్నారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారి విషయంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా సర్టిఫికెట్లను మంజూరు చేస్తామని తెలియజేశారు. సమగ్ర భూ సర్వేని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ సిబ్బంది లంచాలకు పాల్పడితే, వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో వర్షంలోను లెక్క చేయకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పాపా నాయుడుపేట, మర్రిమంద, గోవిందవరం, ఎండి పుత్తూరు,



రాజులకండ్రిగ, సదాశివాపురం, ఏర్పేడు, కోబాక, అమందూర్ గ్రామాలలో పర్యటించి పెన్షన్ పంపిణి చేసిన టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం.నాగరాజు నాయుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి.గురువారెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి.క్రిష్ణవేణి, క్లస్టర్ ఇంచార్జి క్రిష్ణప్ప మొదలియర్, యూనిట్ కేశినేని.సుబ్రహ్మణ్యం, రాచేటి. సుబ్రహ్మణ్యం, సీతపతి ఆచారి, గిరి రెడ్డి, మునిరెడ్డి, తంబిశేఖర్, భూపతి నాయుడు, నరేంద్ర రాయల్, దొరస్వామి యాదవ్, రమేష్, వెంకట సుబ్బయ్య, కేశవయ్య, చింత దొరస్వామి, మురళిరాజు, చెంగలరాజు, సాంబశివరాజు, మునెయ్య, శివనాద నాయుడు, సూరినాయుడు, అమందూర్ సర్పంచ్ గుణాయాదవ్, ముసలిపేడు బూత్ ఇంచార్జి వై.మనోహర్ నాయుడు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాలుగున్నారు...

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయం

### - పూర్తిగా చిద్రమైన కాలు



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

తిరుపతి చెన్నై హైవే కైలాసపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోహనకుమారి (27) అనే మహిళ తీవ్రగాయాలకు లోనైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తమిళనాడు వాలాజాకు చెందిన మోహనకుమారి తన తండ్రి శభరికొండకు వెళుతుండటంతో ఆ వేడుకల్లో కలుసుకునేందుకు భర్త వెంకటేశ్తో కలిసి ద్విచక్రవాహనంలో ఆదివారం శ్రీకాళహస్తికి విచ్చేసింది. సోమవారం ఉదయం మళ్లీ ఇరువురు వాలాజాకు ద్విచక్రవా హనంపై బయలుదేరారు. మార్గమధ్యంలో పుత్తూరు మండలం కైలాసపురం వద్ద ద్విచక్రవా హనానికి సిమెంటు ట్యాంకర్ పక్కనే వెళుతున్న సమయంలో లారీ తగిలి స్కిడ్ అవడంతో మోహనకుమారి కాలిపైనుంచి ట్యాంకర్ వెళ్లింది. ఈ ప్రమాదంలో మోహనకుమారి కుడికాలు పూర్తిగా చిద్రమైంది. వెంకటేశ్ చిన్నగాయాలతో బయటపడ్డాడు. స్థానికులు సమాచారం అందించడంతో 108లో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం చెన్నై ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

## ఈ నెల 13న లోకధాలత్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి

ఈ నెల 13వ తేదీన నేషనల్ లోకధాలత్ నిర్వహిస్తున్నట్లు నగరి ఇన్చార్జి పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి కె.రమ్యసాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసులు పెండింగ్ ఉన్నవారు లోకధాలత్ను సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలన్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, డిసెంబరు 02, 2025 12


## ట్రిపుల్ ఐటీలో ఎయిడ్స్ డే దినోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ లోని ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో సోమవారం ఎయిడ్స్ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ అనే వైరస్ వల్ల వస్తుంది. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను దెబ్బ తీస్తుంది, దీని వలన శరీరం అంటువ్యాధులను ఎదుర్కోవడం కష్టమవుతుంది. ప్రస్తుతం ఎయిడ్స్‌కు నివారణ లేదు. నియంత్రణ ఒకటే మార్గం. కావున అసురక్షిత లైంగిక సంబంధాలకు దూ రంగా ఉండటం, సూదులు మరియు సిరంజిలను పంచుకోకపోవడం మరియు హెచ్ఐవి సంక్ర మణను నిరోధించడానికి మందులు వాడటం వంటివి.

హెచ్ఐవి ఉన్నవారు, గర్భం దాల్చిన వారు మందులు తీసు కోవడం ద్వారా శిశువుకు సంక్రమించడాన్ని నివారించవచ్చు. ఎయిడ్స్ ను నివారించడానికి అవగా హన మరియు అప్రమత్తత చాలా ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కు మారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డా. రవికుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, పరీక్షల విభాగపు అధికారి అరుణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె దీప్తి, ఇతర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, అధ్యాపకు లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - లింగ సమానత్వం పై అవగాహన



ప్రజాభూమి, వేంపల్లె

లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సమైక్య అసిస్టెంట్లకు లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై.తిరుపాల్ నాయక్ హాజరై మాట్లాడుతూ శక్తి యాప్, ఆన్ లైన్ మోసాలు,1930, చైల్డ్ లైన్ 1098, మహిళలు మరియు పిల్లలు వేధింపులకు 1091 నంబర్లకు సంబంధించి ఫోన్ చేసినచో తక్షణమే రక్షణ కల్పిస్తామని తెలిపారు. మహిళల భద్రతపై ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. లింగ సమానత్వమును ప్రోత్సహించడమే జెండర్ కాంపెయిన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. అంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ద్వారా లబ్ధి పొందాలని తెలియజేశారు. లింగ సమానత్వం మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, నాయకత్వం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ రామలింగయ్య, సీసీలు అనిల్, బాబు, జయలక్ష్మి, సదాశివుడు, రెడ్డయ్య, అకౌంటెంట్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎయిడ్స్ నిర్మూలన దిశగా.. తొండూరులో జన జాగరణ ర్యాలీ"

ప్రజాభూమి తొండూరు:




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ప్రజల్లో ఎయిడ్స్ మరియు హెచ్ఐవీపై స్పష్టమైన అవగాహన పెరగాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ ఆరిఫుల్లా మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఎయిడ్స్, హెచ్ఐవీ పరీక్షలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయి. రోగిని ఆదరించడం మన బాధ్యత, రోగాన్ని తరిమికొట్టడం మన లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ, ఆశా వర్కర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతో ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం




ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

అవగాహనతో ఎయిడ్స్ ను నిర్మూలించవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రేగుల సురేష్ బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. యువత ఎయిడ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ నిర్మూలన అవగాహనతోనే సాధ్యమన్నారు. విద్యార్థులు, యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకొని ఈ వ్యాధి నివారణకై తమ వంతు కృషి చేయాలన్నారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కో - ఆర్డినేటర్ బసెట్టి క్రిష్టయ్య మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ ఎంత ప్రమాదకరమో అందరూ తెలుసుకోవాలన్నారు. ప్రజా చైతన్యం ద్వారానే ఎయిడ్స్ నిరోధము సాధ్యమన్నారు. ఎయిడ్స్ సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు .

ఎయిడ్స్ పై పూర్తి అవగాహన పెరిగితే ఎయిడ్స్ నివారణ సాధ్యమవుతుందన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధిని, అనైతిక లైంగిక చర్యల కారణంగా హెచ్ఐవి వ్యాధి వస్తుందని ,కావున ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు .కావున ఎయిడ్స్ వ్యాధి వ్యాపించే విధానంపై ప్రజలకు అవగాహన కలిగించాలని విద్యార్థులకు సూచించారు. రసాయనిక శాస్త్రం అధ్యాపకులు ఖాజావలి మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఎయిడ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శివయ్య, నాగార్జున అధ్యాపకులు వెంకటసుబ్బమ్మ, సువర్ణ దేవి, వరలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయతీ లోని మరాఠీ కాలనీ, 16 డివిజన్ లోని బాబా నగర్, 38వ డివిజన్ కొవ్వూరు నగర్ లలో పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి వారి స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత పాలనలో వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని తాము అధికారంలోకి వచ్చాక ఒక్క సంతకంతోనే వెయ్యి రూపాయలు పింఛన్ పెంచినట్టు చెప్పారు. అలాగే కీలకమైన ఐదు హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవతో పాటు అనేక హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు.



ఇటీవల విశాఖలో నిర్వహించిన సమ్మిట్ లో 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని 16 లక్షల 32వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కియాతో పాటు అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తున్నారన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ను ఏర్పాటు చేసి ప్రతి ఇంట ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. కింది స్థాయి దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ బాలస్వామి, ఎంపీడీవో దివాకర్, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, బాబు, ఎంపీటీసీ మహబూబ్బీ, మెడికల్ హరి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు నడపాలి

### -పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

### -ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ సంస్థ బస్సులను నడపాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్కే యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ విద్యార్థులకు ఈ నెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు డిగ్రీ ద్వితీయ సంవత్సరం, తృతీయ సంవత్సరం విద్యార్థులకు మూడు, నాలుగవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానునట్లు తెలిపారు. ఈ డిగ్రీ విద్యార్థుల పరీక్ష సమయానికి కనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, అదే విధంగా డిగ్రీ కళాశాల ఫీజులకు సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి హాల్ టికెట్లు ఇవ్వాలని, హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బంది పడుతున్న యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు, యూనివర్సిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అలాంటి విద్యాసంస్థల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

అలాగే డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ చేయాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల ఫీరీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, మహేష్, అఖిల్, సంతోష్, యశ్వంత్, నంజుండేశ్వర, నవీన్, మహేష్, లక్ష్మీపతి, రోహిత్, సందీప్, లిఖిత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో పాల్గొన్న సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని కడవకల్లు గ్రామంలో సోమవారం ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పేరుతో అమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ను పంపిణీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అవ్వ తాతలకు అండగా నిలిచేందుకు 3000 ఉన్న పెన్షన్ ని నాలువేలుకు పెంచడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుపుకున్నారన్నారు అంతే కాకుండా అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'ఎన్టీఆర్ భరోసా' కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పేరుతోఅమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. ఈ మేరకు పట్టణం లోని 31వ వార్డు పరిధిలోని భాగ్యనగర్ కాలనీ లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వృద్దులకు, వికలాంగులకు పింఛను మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు అవ్వా తాతలకు అండగా నిలిచేందుకు కుటుంబ పెద్దగా ఉండి రూ.3వేలు ఉన్న పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ మేరకు గెలిచిన వెంటనే ఇచ్చిన మాట మాటను నిలుపుకున్నారన్నారు. అంతే కాకుండా అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితం అయిన వారికి రూ. 15వేలు, వికలాంగులకు రూ.6వేలు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని స్థానిక వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, వార్డు ఇంచార్జు రామ రాజు యాదవ్, ప్రభాకర్, టీడీపీ నాయకుడు నాగేష్, మున్సిపల్ అధికారులు సిబ్బంది, సచివాలయ సిబ్బంది,గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

### సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం అందరూ ఐక్యంగా కృషి చేద్దామని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయ క్, జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంధ పురస్కరించుకొని స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించి అంటువ్యాధి కాదన్నారు. అయితే వ్యాధి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏదో ఒక నిదానంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఏడాది "అంతరాయాన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం" అనే నినాదంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి ఉన్న హక్కులను కూడా వివరించాలన్నారు. నలుగురితో పాటు వారికి కూడా జీవించే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వల్లనే ఈ వ్యాధి సంక్రమిస్తుందని, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించే విధంగా వైద్యులు తగిన సూచనలు చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ప్రధానంగా ఎయిడ్స్ వ్యాధిని అదుపు చేయడంలో దేశంలోనే రాష్ట్రం రెండవ స్థానంలో ఉండడం ఎంతో శుభ పరిణామంగా పేర్కొన్నారు. అనంతరం చికిత్స పొందుతున్న బాధితులకు పండ్లు, పంచిపెట్టారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎయిడ్స్ నివారణ ర్యాలీని న్యాయమూర్తితో పాటు, సూపరింటెండెంట్ అన్నపూర్ణ తదితరులు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర, మురళి, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన న్యాయమూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం జిల్లాస్థాయి ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం చేశారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన న్యాయమూర్తి అక్కడ ఉన్న రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆరోగ్యవంతులైన మానవులు రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. అయితే రక్తదానంపై ఉన్న అపోహలను విడనాడాలన్నారు.

## కబ్జాదారుల నుండి సూగూరు చెరువు కాపాడండి

### -అధికారులకు విన్నవించిన కెవిపిఎస్ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలో ఉన్న సూగూరు చెరువు రోజురోజుకు కబ్జాకు గురవుతోందని, కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలని సోమవారం కెవిపిఎస్ నాయకులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ, సూగూరు చెరువు కట్టను జెసిబి సాయంతో తవ్వేస్తూ కాలువను పూడ్చి వేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 20 మీటర్ల దూరం చెరువు భూమిని ఆక్రమించి ప్లాట్లు వేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న చాలామంది ఆ భూమిని కబ్జా చేస్తున్నారు వాపోయారు. ప్రభుత్వం సర్వే చేసి ఆ భూమిని కాపాడాలని చెరువును పరిరక్షించాలని విన్నవించారు. లేనిపక్షంలో చెరువుకు చిరునామా లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఏ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ సహించము

### సాక్షి పేపర్ ను ప్రజలు, అధికారులు బహిష్కరించాలి:. చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాల యం నందు సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. సాక్షి పేపర్లో మామిడి చెట్లు కొట్టారని కూటమి నాయకుల గురించి అసత్య ఆరోపణలు చేస్తూ ఇష్టం వచ్చినట్టు వార్తలు రాస్తే చూస్తూ సహిం చమని అన్నారు. అక్రమ సొమ్ముతో వైయ స్ జగన్మోహన్ రెడ్డి భార్య వైయస్ భారతి స్థాపించినటువంటి సాక్షి పేపర్ ను ప్రజ లు, అధికారులు బహిష్కరించాలని అన్నా రు. సాక్షి విలేక రులను ప్రజలు దేహశుద్ధి చేసే రోజులు దగ్గరలోనే ఉందన్నారు. తప్పుడు వార్తలు రాసి అధికారులు చర్యలు తీసుకోలేద నడం హేయమైన చర్యని అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో పనిచేసే వారందరూ మంచి వారిని గత వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన వారిలా ఇప్పుడు ఉన్న అధికారులు తప్పుడు పనులు చేయలేదన్నారు. కాబట్టి అధికారులు మీద నిందలు వేసి వారిని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తే సహించబోమని మండిపడ్డారు. అదే విధంగా సాక్షి విలేఖరులు గత ఐదు సంవత్సరాల్లో కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదించారని వారి మీద కూటమి ప్రభుత్వం విచా రణ జరిపిస్తామన్నారు. అవసరమైతే దానికి నేను ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, హోం మంత్రిల దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మారి అంతం



**హెచ్ఐవి బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం**

**ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్**

**ప్రజా భూమి ప్రతినిధి – రామచంద్రపురం**

ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత లేకుండా వారికి చేయూత, సంరక్షణ అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏరియా ఆసుపత్రి నుంచి మెయిన్ రోడ్ మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు చేరుకుని అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవి పరీక్ష చేయించుకోండి.. హెచ్ఐవి పట్ల అవగాహన పెంచుకోండి.. సురక్షితంగా ఉండండి అనే నినాదంతో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందన్నారు. ఎయిడ్స్ నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉండటం ఆనందకరమన్నారు. భవిష్యత్తులో ఎయిడ్స్ మరణాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి ద్వారా 3449 మందికి ఏఆర్టి డ్రగ్స్ ఇస్తున్నామన్నారు. వీరిలో పురుషులు 1425 మంది, మహిళలు 2004 మంది, ట్రాన్స్ జెండర్లు 6, చిన్నపిల్లలు 14 వరకు ఉన్నారన్నారు. వీరందరికీ ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేస్తుందన్నారు. ఎయిడ్స్ నిర్మూలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానవ హక్కులను ప్రోత్సహించడం, పరిరక్షించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చక్రధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్ జయప్రద, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పలు నర్సింగ్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు పెన్షన్ అందించిన టిడిపి శ్రేణులు



**ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం**

మండలంలోనీ టేకులబోరు గ్రామంలో గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుడు దయాలసిస్ సంబంధించిన కోడి భాస్కరరావు.. నిరుపేద కుటుంబం చెందిన వ్యక్తి రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లోవీరి వైద్యం ఎలా చేయించాలని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న సమయంలో మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన అటువంటి ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ గత నెల ఆన్లైన్ చేయించగా ఈనెల పెన్షన్ ఆమోదం చెంది ఆ వ్యక్తి టేకులబోరు గ్రామంలోని పదివేల రూపాయలు అందుకోవడం జరిగింది దీనికి సంతోషంగా కుటుంబ సభ్యులు మన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి అలాగే మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు టిడిపి శ్రేణులకు ఎంతో రుణపడి ఉంటామని తెలియజేశారు,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన కార్యదర్శి నాచుపల్లి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ ఉప కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ

**కూటమి నాయకులతో కలిసి అందజేత**



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరు పి.ఏ.సి. ఎస్.త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీర భద్రరావు, చాగంటి సతీష్,ఉంగ రాల వీర్రాజు, దవులూరి శ్రీను, వార్డు సభ్య లు చోడిశెట్టిపాండురంగారావు తదితర కూటమి నాయకులు అందరూ కలిసి వృద్ధా ప్య, అంగ వైకల్యం,వితంత పింఛన్లు అందజే శారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నర హరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## వర్క్ షాపులు పగడ్బందీగా నిర్వహించాలి. జె. సి. టి నిశాంతి

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**



నవంబర్ మూడో తేదీ బుధ వారం రైతు సేవా కేంద్రం పరిధిలో వర్క్ షాపులు పకడ్బందీగా నిర్వహించి రైతు సమస్యలను తెలుసుకుని క్రోడీకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వ్యవసాయ మత్స్య ఉద్యా న శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత నెల 24 నుండి ఆరు రోజులు పాటు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 22 మండ లాలలో, 1,45, 345 రైతు కుటుంబాలను గుర్తించి ఫోటోలుతో సహా డేటా బేస్ సర్వర్లో క్యాప్చర్ చేయడం జరిగిందన్నారు. రైతు సేవా కేంద్రాల వారిగా వర్క్ షాపులు నిర్వహించి రైతు సమస్యలను గుర్తించి క్రోడీకరించి నివేదిక రూపొందించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత రబీ రాబోయే ఖరీఫ్ రాబోయే రబి రైతు వారీగా సమస్యలను అడిగి తెలుసుకుని పంటలు మార్పిడి విధానం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానాల పట్ల రైతాంగం అన్ని విధాల మక్కువ చూపేటట్లు ప్రోత్సహించాల న్నారు.రబీ సీజన్లో బోరు బావుల కింద వరి సాగును చేయరాదని సూచించారు. పంటల సాగు ద్వారా దిగుబడిని పెంచడం పెట్టుబడి వ్యయాన్ని తగ్గిం చాలని సూచించారు. గో ఆధారిత సేంద్రీయ ప్రకృతి సాగు విధానాల ద్వారా సేంద్రియ ఉత్పత్తుల తయారీకి ప్రత్యేక చొరవ చూపాలని తద్వారా స్థూల విలువను పెంచాలని సూచించారు సేంద్రియ ఉత్ప త్తులతో మానవుని జీవన ప్రమాణాలు పెరిగి ఆరోగ్యాలు మెరుగుప డతాయన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రెండవ దఫా వినియోగించే యూరియా వినియోగంలో 20 శాతం తగ్గించి దాని స్థానే నానో యూరియాను ప్రోత్సహిం చాలన్నారు . మత్స్యశాఖ కార్యకలాపాలపై సమీక్షిస్తూ గ్రామాల వారిగా లక్ష్యాలు నిర్దేశించి చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జా యింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లాఉద్యాన అధికారి బీవీ రమణ జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకట రామారావు తదిత రులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలి



**ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ**

**టి రాజా చింతపల్లి అజయ్ కుమార్ డిమాండ్**

నెల్లూరు జిల్లాలో గంజాయి అమ్మకాలు అడ్డుకున్న పెంచలయ్య పై అత్యంత దారుణంగా కత్తులతో దాడి చేసి చంపిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వలస పాకల సిఎస్టియుసి కార్యాలయంలో పలువురు పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి రాజా చింతపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం పేరుతో డ్రగ్స్ మాఫియా అరికట్టాలని నెల్లూరు జిల్లాలో యువకుల్ని ఐక్యం చేసి చైతన్యవంతం చేస్తున్న కే. పెంచలయ్య పై గంజాయి ముఠా దాడి చేసి చంపిందని వారు ఆరోపించారు. సుందరయ్య కాలనీలో ఉన్నా బాలబాలికలు, కార్మికులు, మహిళలు, యువకులు అందరూ కలిసి పెంచలయ్య కి నివాళులుగా కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో రాష్ట్రంలో గంజాయి ముఠా విపరీతంగా పెరిగిపోతుంది వారు అన్నారు. డ్రగ్స్ మాఫియా అరికట్టాలని నెల్లూరు జిల్లాలో యువకులను ఐక్యం చేసి ఆందోళన చేస్తున్న కే. పెంచలయ్య పై గంజాయి ముఠా కత్తులతో అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేయడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతామని సభల్లో ప్రకటిస్తున్న గ్రామాల్లో, వార్డుల్లో గంజాయి విచ్చలవిడిగా అమ్ముడైపోతుంది అన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాఫియా అరికట్టాలి. పెంచలయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సాయం చేయాలి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కాలనీ యూత్ అనిల్, నాగేంద్ర, రామకృష్ణ, శ్రీహరి, నూకరాజు, సింహాద్రి, సురేంద్ర, విశ్వనాథ్, కృష్ణ, శ్రీను, త్రిమూర్తులు, బాలబాలికలు నిత్యశ్రీ, యేసు, తేజశ్రీ, దుర్గాప్రసాద్, రిషిత, దీక్షిత, యక్షిత, ప్రత్యూష, చెర్రీ, తరుణ్, కావ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై దుర్గా శ్రీనివాస్ చేతుల మీదుగా 100 మంది నిరుపేదలకు సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి – సఖినేటిపల్లి**



రామేశ్వరం విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ డిసెంబర్ ఒకటవ తేదీన 13 సంవత్సరాలు పూర్తి చేసుకొని 14వ వ వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా వార్షికోత్సవము పురస్కరించుకొని సఖినేటిపల్లి ఎస్సై దుర్గ శ్రీనివాస్ చేతుల మీదుగా 100 మంది నిరుపేదలకు సహాయం 5 కేజీల బియ్యం 100 రూపాయల నగదు 8 రకాల నిత్యావసర వస్తువులు పేదలకు అందించడం జరిగింది. ఈ విధంగా గత 13 సంవత్సరాల నుండి అందించడం జరుగుతుంది. కేవలం దాతల సహాయ సహకారాలతో ఇటువంటి బృహత్తర కార్యక్రమం జరుపుతున్నారు. ఈ యొక్క కార్యక్రమం సర్పంచ్ కట్టా ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన ట్రస్ట్ సభ్యులు సరెళ్ల విజయ్ ప్రసాద్ ( రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రెసిడెంట్ ) సరేళ్ళ మధురజు, లచ్చిబాబు మరియు బళ్ళ విజయసారధి,వీర త్రినాద్,ఈద రవిరెడ్డి, మంగేన శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు చెల్లింగి శ్రీనివాస్ గ్రామ టీడీపీ అధ్యక్షులు దొంగ నాగార్జున పెద్దలు కొణతం నరసింహా రావు, పాతబల్ల సూరిబాబు, వడ్డి నెహమ్య రాజు, బళ్ళ బాలకృష్ణ, బళ్ళ చరణ్, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, పాతబల్ల పెద్దిరాజు, ఏ. ఎస్. ఐ. సత్యారావు, నల్లి విజయారత్నం, ఉయ్యూరి నారాయణ రాజు, వాసు దదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరు భాగస్వామ్యం అవుదాం

**ప్రజా భూమి ప్రతినిధి – ఏలేశ్వరం**



**ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత**

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్సి ఆద్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించ బడుతుందన్నారు.ఈ రోజు యొక్క ప్రధాన ఉద్దేశ్యం హెచ్. ఐ. వి. ని ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, బాధితులకు మద్దతు గా నిలవడం, సమాజంలో జరుగుతున్న అపోహల నుంచి ప్రజలకి అవగాహన కల్పించి ఎయిడ్స్ అనేవి హెచ్ ఐ వి వైరస్ వల్ల వచ్చే వ్యాధుల సమాహారమన్నారు. ఇది మన శరీరం లోని రోగనిరోధక శక్తిని బలహీన పరుస్తుందన్నారు. హెచ్. ఐ. వి. కి రక్షణ లేకుండా సంపర్కంచేయడం,బాధితుల రక్తంతో సంబంధం పెట్టుకోవడం, వారు వారు వాడిన సూదులు, ఇంజెక్షన్లు పంచుకోవడం చేయరాదన్నారు . గర్భధారణ ప్రసవ సమయంలో తల్లి నుంచి శిశువుకు వ్యాప్తి చెందుతుందనే అపోహ తొలగించాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ఇది చేతులు కలపడం,ఆహారం నీరు పంచుకోవడం, దోమలు కాటు, ఆలింగనం, దగ్గరగా కూర్చోవడం వల్ల వ్యాప్తి చెందదని ప్రజల కి అవగాహన కల్పించాలన్నారు. భద్రమైన ప్రవర్తన, రక్షణ తీసుకోవడం, రక్తం, అవయవ దానం పొందేటప్పుడు స్క్రీనింగ్ చేయబడిన రక్తమే పొందాలన్నారు. ఒక్కో వ్యక్తి తన ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండడం హెచ్.ఐ.వి. టెస్టులను వివాహమునకు ముందుగా చేయించుకోవడం భాద్యతగా బావించి ముందుకు సాగాలని కోరారు. మనందరం కలిసి ప్రజల కి ఎయిడ్స్పై అవగాహన పెంచి, అపోహలను తొలగించి, బాధితులకు మద్దతుగా నిలద్దమని అన్నారు. అవగాహనే రక్షణ జీవితాలను కాపాడేది మన జాగ్రత్త అంటూ తెలియ చేసారు.అనంతరం ఏలేశ్వరం పట్టణ వీదుల్లో విద్యారు లందరూ ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగేటట్లు స్లోగాన్స్ ఇస్తూ బాలాజి చౌక వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ ఆర్. ఆర్.సి కొ–ఆర్డినేటర్ డా. ఎస్కే మదీనా, అధ్యపకులు వి రామ రావు , కె. సురేష్. డా. శివప్రసాద్. వీరభద్ర రావు, శ్రీ లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన శ్రీమతి పుష్పా శ్రీ సతీశ్ మరియు అధ్యపకేతర సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కాకినాడలో...**

## జాగ్రత్తలు పాటిద్దాం!! ఎయిడ్స్ నిర్మూలిద్దాం!!!

**డి ఎం అండ్ హెచ్ ఓ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకొంటే ఎయిడ్స్ మహమ్మారి దరి చేరదని కాకినాడ జిల్లా డిఎం అండ్ హెచ్.ఓ నరసింహ నాయక్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక పిఆర్ కాలేజ్ నుండి ఎయిడ్స్ నిర్మూలిద్దాం అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో నరసింహ నాయక్, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి సూర్య చలమయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, చర్మ వ్యాధులు మాదిరిగా ఒకరి నుండి మరొకరికి వ్యాపించదని అన్నారు. కండోమ్ని వినియోగించు కున్నట్లయితే ఎయిడ్స్ వ్యాధి దరి చేరదని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వ్యాధిగ్రస్తులలో 99.06 పర్సెంట్ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందిన వారు సుఖ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన వారిని అంటరాని వారిగా చూడరాదని, అలా చూసినట్లయితే వారిలో ఆత్మస్థైర్యం కోల్పోయి , ఎయిడ్స్ నిర్మూలన కోసం వాడిన ఔషధాలు పనిచేయక వ్యాధి వృద్ధి చెందుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి ఆత్మస్థైర్యం గా భావించిన వారికి నిర్మూలన మందులు తొందరగా పని చేస్తాయని వివరించారు. ఎయిడ్స్ లేని సమాజం దేశానికి ముఖ్యమని, దీనిని దృష్టిలో ఉంచుకుని కండోమ్ ఉపయోగించుకొని సుఖ జీవనం సాగించాలని ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. అనంతరం ర్యాలీ కాకినాడ కలెక్టరేట్ కి చేరుకొని ఎయిడ్స్ వద్దు కండోమ్ ముద్దు అంటూ నినా దాలు చేశారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పిఆర్ కాలేజ్ విద్యార్థులు. వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చ కార్యదర్శి సతీష్ రావు కు ఘన సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ ,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావును సచివాలయం, రెవిన్యూ,ఆరోగ్య డ్వాక్రా తదితర సిబ్బంది కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సిబ్బంది గ్రామానికి సర్పంచ్ చేస్తున్న సేవలను కొనియాడుతూ రైతు విభాగంలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించినందుకు సర్పంచ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి ,వి.ఆర్.ఓ. నరహరశెట్టి సత్తిబాబు, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, సచివాలయం రెవిన్యూ పంచాయతీ ఆరోగ్య డ్వాక్రా ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.సిబ్బంది,కొత్తాల రాంబాబు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఐ.ఎఫ్.ఎల్ సంస్థ గృహోపకరణాలు, నగదు వితరణ



**వి.ఆర్.పురం – ప్రజాభూమి ప్రతినిధి**

మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఐ.ఎఫ్.ఎల్ సంస్థ సోమవారం బాధితులకు గృహోపకరణాలు, ఆర్థిక సాయం అందించారు. ఐ.ఎఫ్.ఎల్ సంస్థ ఎండీ బొమ్మగాని బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆ సంస్థ డైరెక్టర్లు అబ్దుల్ రెహమాన్ బాబా, ఎస్.కే. భాషా, అత్తిలి వీరబాబు, ఎస్.డి. మేహబూబ్ లు స్వయంగా వెళ్లి బాధితులకు ముప్పై వేల రూపాయల విలువైన గృహోపకరణాలు ఇతర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఐ.ఎఫ్.ఎల్ సంస్థ సురక్షితమైనదని, నిరుపేద ప్రజల అభివృద్ధి కోసం బొమ్మగాని బాలకృష్ణ ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం, పేదలను ఆర్థికంగా బలపరచడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలు తమ సంస్థ నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, ఐ.ఎఫ్.ఎల్ సంస్థ లీగల్ అడ్వైజర్స్ బైగానీ రంగారావు, కారంకి ప్రసాద్, సాయి, వర ప్రసాద్, సీనియర్ మెంబెర్ జి.వరలక్ష్మి, పొడియం శ్రీరామమూర్తు, గుండుపుడి లక్ష్మణరావు, పంకు సత్తిబాబు, శ్రీరపు తాతబాబు, సంస్థ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**ఆరోగ్యమే మహాభాగ్యం – నిరోధక చర్యలే రక్షణ**

**ప్రజాభూమి ప్రతినిది – ఏటపాక**



మండలంలో లక్ష్మీపురంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నుండి అవగాహనా ర్యాలీ నిర్వహించ బడింది. ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్పై సరైన అవగాహన పెంచడం, అపోహలను నివారించడం, నిరోధక చర్యలను ప్రోత్సహించడం అనే విషయాలపై పెద్ద సంఖ్యలో ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని ఎయిడ్స్ పై అవగాహనను విస్తృతంగా ప్రచారం చేసారు . ఈ రోజు యొక్క ప్రధాన ఉద్దేశ్యం హెచ్. ఐ. వి. ని ఎయిడ్స్ గురించి ప్రజల్లో ఉన్న భయ ఆందోళనలను తొలగించి, బాధితులకు మద్దతు గా నిలవడం, సమాజంలో జరుగుతున్న అపోహల నుంచి ప్రజలకి అవగాహన కల్పించినారు. ఈ సందర్భంలో డా . పుల్లయ్య గారు ,డిప్యూటీ డి యం హెచ్ ఓ చింతూరు , డా మురళీకృష్ణా , డా.ప్రసన్నలక్ష్మి , మెడికల్ సిబ్బంది , ఆశావర్కర్లు , స్కూల్ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు .

ప్రజాభూమి



మంగళవారం 1, డిసెంబర్ 2025

# నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా

- పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం
- అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పింఛన్లు పంపిణీ లో మంత్రి సుభాష్

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

ఎన్టీఆర్ భరోసా నిరుపేదల బతుకుల్లో ఆసరాగా, అండగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేకుండా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని 5, 6 వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల కాలంలోనే రూ. 50,763 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా అందించామన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా అభి వర్ణించారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాం గులకు రూ.15 వేలు పింఛను అందిస్తూ దేశంలోనే ఎక్కువ పెన్షన్ అందించే రాష్ట్రంగా నిలిచామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి , తల్లికి వందనం పథకం అమలు చేశామ న్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం గా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల కడుపు నింపుతు న్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు



జరిగేలా చేసామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, పడాల బాబి, చప్పిడి సతీష్, పంపన శ్రీను, ఏసుదాస్, వాసంశెట్టి చంద్రశేఖర్, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా 100 మంది నిరుపేదలకు సహాయం



**ప్రజాభూమి ప్రతినిధి – సఖినేటిపల్లి**

రామేశ్వరం విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ డిసెంబర్ ఒకటవ తేదీన 13 సంవత్సరాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా వార్షికోత్సవము పురస్కరించుకొని సఖినేటిపల్లి ఎస్సై దుర్గ శ్రీనివాస్ చేతుల మీదుగా 100 మంది నిరుపేదలకు సహాయం 5 కేజీల బియ్యం 100 రూపాయల నగదు 8 రకాల నిత్యావసర వస్తువులు పేదలకు అందించడం జరిగింది. ఈ విధంగా గత 13 సంవత్సరాల నుండి అందించడం జరుగుతుంది. కేవలం దాతల సహాయ సహకారాలతో ఇటువంటి బృహత్తర కార్యక్రమం జరుపుతున్నారు. ఈ యొక్క కార్యక్రమం సర్పంచ్ కట్టా ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన ట్రస్ట్ సభ్యులు సరెళ్ల విజయ్ ప్రసాద్ ( రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రెసిడెంట్ ) సరేళ్ళ మధురజు, లచ్చిబాబు మరియు బళ్ళ విజయసారధి,వీర త్రినాధ్,ఈద రవిరెడ్డి, మంగేన శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు చెల్లింగి శ్రీనివాస్ గ్రామ టీడీపీ అధ్యక్షులు దొంగ నాగార్జున పెద్దలు కొణతం నరసింహ రావు, పాతబల్ల సూరిబాబు, వడ్డి నెహమ్య రాజు, బళ్ళ బాలకృష్ణ, బళ్ళ చరణ్, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, పాతబల్ల పెద్దిరాజు, ఏ. ఎస్. ఐ. సత్యారావు, నల్లి విజయారత్నం, ఉయ్యురి నారాయణ రాజు, వాసు దదితరులు పాల్గొన్నారు.

## వెల్ల పిహెచ్‌సిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల, భీమాభాయ్ మహిళా మండలి ఆధ్వర్యంలో వెల్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించినారు. ఈసందర్భంగా డాక్టర్ వి స్వాతి భవాని మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వలన ఈ వ్యాధి వస్తుందని వ్యక్తి యొక్క రోగ నిరోధక శక్తి వ్యాధులతో పోరాడలేని బలహీనంగా మారుతుందని తెలిపారు. ఏ ఆర్ టి సెంటర్ ద్వారా వ్యాధిగ్రస్తులకు చికిత్స, సంరక్షణ ,సహాయం అందిస్తున్నారని తెలిపారు. భీమా భాయ్ మహిళా మండలి కోఆర్డినేటర్ డి అర్జునరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మా సంస్థ ద్వారా పోషకాహారం అందిస్తున్నామని, 116 మందికి ఆరు నెలలకు ఒకసారి బియ్యం, కందిపప్పు, నూనె, చోడి పిండి మొదలగునవి అందిస్తున్నామని, వారి పిల్లలకు న్యూట్రిషన్ అందిస్తున్నామని, ఏ ఆర్ టి సెంటర్ కి వెళ్లడానికి ట్రావెలింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అనూష సైకాలజీ కౌన్సిలర్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, డి. వైకుంఠ రావు ఎంపీహెచ్ఈఓ, సూపర్వైజర్ లు గెడ్డం రత్నం, డి రాజేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వి అనంత కుమారి, డి లోవకుమారి, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్‌ను ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు రాము, ఉప సర్పంచ్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, దేవరపల్లి వీరేష్ కుమార్, మంద గెద్దయ్య, మాడ మాధవి, మూతబత్తుల రమణ, పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, పేరాబత్తుల నాగభూషణం, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, విత్తనాల ప్రసాదు, కుడుపూడి నారాయ ణమూర్తి, కేత దుర్గారావు, నాగబత్తులు సాంబమూర్తి, పిండి సీతారామయ్య, కాంద్రేకుల రాంబాబు, నల్లా చిట్టి, కొడమంచిలి సత్యనారా యణ,కేతా శివన్నారాయణ, కేతా శ్రీనివాసరావు, కేతా వీరస్వామి నాగబత్తుల ఏడుకొండలు మరియు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ అడ్డాలో విద్యార్థులపై కుల వివక్ష.

### ఆందోళన చేపట్టిన విద్యార్థులు, తల్లిదండ్రులు

**ప్రజాభూమి ప్రతినిధి – యు. కొత్తపల్లి**



ఏపీ డిప్యూటీ సీఎం పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ అడ్డాలో కుల వివక్ష కలకలం రేపింది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఎండపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో దళిత విద్యార్థులను దూరం పెట్టి ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు పట్ల అసభ్యకరంగా మాట్లాడినట్టు తెలుస్తుంది. తమను కులం పేరుట దూషించినట్లు విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో స్కూల్ ఆవరణలో కూర్చుని విద్యార్థులతో తల్లిదండ్రు లు ఆందోళన చేపట్టారు.కులం పేరుతో దూషిస్తున్న ఉపాధ్యాయు లపై ఉన్నతస్థాయి జిల్లా విద్యా శాఖ అధికారులు వచ్చి ఉపాధ్యా యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న యు కొత్తపల్లి పోలీసులు ఎండపల్లి హైస్కూల్ వద్దకు చేరుకున్నారు. జరిగిన విషయంపై మండల విద్యాశాఖ అధికారి, పోలీసులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.,

## ప్రజా ఫిర్యాదులు వేదికలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలి

- కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు ఆదేశం
- పీజీఆర్ఎస్ కు 388 అర్జీలు



**ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ**

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్, డీపీవో వి.రవికుమార్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని డీఆర్వో వెంకటరావు అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 388 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కరం కోరుతూ అందించిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని డీఆర్వో వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ మెడికల్ కళాశాలల్లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

### కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు

**ప్రజాభూమి ప్రతినిధి –అమలాపురం**

ఫిబ్రవరి 28, మార్చి1 తేదీలలో అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్ చైతన్య రాజు తెలిపారు. ఏర్పాట్లపై కిమ్స్ మెడికల్ కాలేజీ ఆడిటోరి యంలో రాజకీయ నేతలతోపాటు పట్టణ ప్రముఖులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు మాట్లాడుతూ హిందీ పండిట్ పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసన్న, స్పోర్ట్స్, సైన్స్ రంగానికి సంబంధించిన ప్రొఫెసర్లను తీసుకువచ్చి సెమినార్లను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యకమంలో కిమ్స్



సంస్థల అధినేత కె వి వి సత్యనారాయణ రాజు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందారావు,దాట్ల సుబ్బరాజు, ఏమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అల్లాడి సోంబాబు, మెట్ల రమణబాబు, పిచ్చేట్టి విజయలక్ష్మి, కరాటం ప్రవీణ్, ఇసుకబట్ల రఘుబాబు, పెన్మాత్స జగ్గప్పరాజు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ముద్రగడ చంటి



**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

కాజులూరు మండలంలో గ్రామ సచివాలయాలు , వార్డ్ సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవో గా నియమించిన ముద్రగడ సత్యనారాయణమూర్తి ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో జేయ రాంబాబు ని కలిసి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు ఆయనని ఆహ్వానించే అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాలలో కార్యక్రమాలను పర్యవేక్షించే క్రమంలో నిర్ణయించిన వ్యవస్థలోని సేవలు తోపాటు కార్యక్రమాల అమలును పర్యవేక్షించే క్రమంలో మండల స్థాయిలో డిప్యూటి యం.పి.డి.ఓ అధికారులను ప్రభుత్వం నియమించిదని పేర్కొన్నారు. ఈ క్రమంలో గతంలో పంచాయతి గ్రేడ్ వన్ సెక్రటరీగా కె. గంగవరం మండలం నందు విధులు నిర్వహించిన యం. సత్యనారాయణ మూర్తి ని కాజులూరు మండలానికి డిప్యూటి యం.పి.డి.ఓ నియమించడం జరిగినదని పేర్కొన్నారు. సోమవారం సత్యనారాయణ మూర్తి పదోన్నతిపై డిప్యూటి యం.పి.డి.ఓ గా విధులలో జాయిన్ అవుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబుకి తన జాయినింగ్ రిపోర్ట్‌ను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు డిప్యూటీ ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముద్రగడ సత్యనారాయణ మూర్తికి అభినందనలు తెలియజేస్తూ జి ఎస్ డబ్ల్యు ఎస్ వ్యవస్థలో కీలక పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ మూర్తిని పంచాయతీ కార్యదర్శుల డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి, జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు స్వాగతం పలికి ఆయన మర్యాదపూర్వంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## గ్రామ వార్డు సచివాలయం అధికారిగా శ్రీనివాసరావు

**ప్రజాభూమి ప్రతినిధి – యు కొత్తపల్లి**

మండల స్థాయి గ్రామ, సచివాలయాల అధికారిగా ఎన్ శ్రీనివాసరావుని సోమవారం నియమితులైనట్లు ఎంపీడీవో లక్ష్మి రెడ్డి తెలిపారు. ఉప్పాడ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావును మండల గ్రామ వార్డ్, సచివాలయం అధికారిగా నియమించడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలిపారు



## పెద్దేవం ప్రజలను మభ్యపెడుతున్న వైసిపి నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

నిధులు మంజూరు కానీ, తీర్మానాలు కానీ లేకుండా, పెద్దేవం గ్రామ ప్రజలను మభ్యపెడుతూ డ్రైన్ నిర్మాణాలకు గోతులు తీసి వదిలి పెట్టి, ఎమ్మెల్యే అభివృద్ధి పనులు ఆపివేసారంటూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై బురద జల్లటం సరైన పద్ధతి కాదని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. తాళ్లపూడి మండలం లో 56 లక్షల రూపాయల విలువైన డ్రైన్స్ పనులకు ఎమ్మెల్యే సోమవారం భూమి పూజ చేశారు. మలకపల్లి లో ఎస్సి ఏరియా లో 20 లక్షలతో డ్రైనేజీ పనులు కు శ్రీకారం చుట్టారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కు టీడీపీ, ఎన్డీయే కూటమి నాయకులు స్వాగతం పలికారు. ఆనంతరం ఆయన గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ ఉత్సవం నేపథ్యం లో అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

### ఆరోగ్యమే మహాభాగ్యం – నిరోధక చర్యలే రక్షణ



**ప్రజాభూమి ప్రతినిది – ఏటపాక**

మండలంలోలక్ష్మీపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అవగాహనా ర్యాలీ నిర్వహించబడింది. ప్రజల్లో హెచ్ ఐ వి ఎయిడ్స్ పై సరైన అవగాహన పెంచడం,అపోహలను నివారించడం, నిరోధక చర్యలను ప్రోత్సహించడం అనే విషయాలపై పెద్ద సంఖ్యలో ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహనను విస్తృతంగా ప్రచారం చేసారు. ప్రధాన ఉద్దేశ్యం హెచ్. ఐ. వి. ని ఎయిడ్స్ గురించి ప్రజల్లో ఉన్న భయ ఆందోళనలను తొలగించి, బాధితులకు మద్దతుగా నిలవడం, సమాజంలో జరుగుతున్న అపోహల నుంచి ప్రజలకి అవగాహన కల్పించినారు. ఈ సందర్బంలో డా . పుల్లయ్య, డిప్యూటీ డి యం హెచ్ ఓ చింతూరు, డా మురళీకృష్ణా , డా.ప్రసన్నలక్ష్మి , మెడికల్ సిబ్బంది , ఆశా వర్కర్లు , స్కూల్ విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు .

## నూతన పెంక్షన్ పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం**

మండలం వడ్డెగూడెం పంచాయతీలోని రాజా సాయి లక్ష్మికి ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్ మంజూరు కావడం జరిగింది, దీంతో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ లబ్ధిరాలికి కొత్త పెంక్షన్ ను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిరాలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదు కోవాలంటే, ఆ చల్లని చంద్రుడు ఈ రాష్ట్రాన్ని పరిపాలించాలని ఇది ముమ్మాటికి మంచి ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, బోర్ర నరసింహారావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముత్యాల సత్యనారాయణ, ముత్యాల చంద్రశేఖర్, బొర్రా ఆదినారాయణ, విష్ణు, అప్పాజీ, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ వైద్యాధికారిగా సౌజన్య



**యు.కొత్తపల్లి – ప్రజా భూమి**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బెస్ట్ వైద్యాధికారిగా నాగులపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సౌజన్యకు అవార్డు కాకినాడ కలెక్టరు కార్యాలయంలో సోమవారం అందుకున్నట్లు తెలిపారు. హెచ్ఐవి టెస్టులు చేయడంలో జిల్లాలో బెస్ట్ వైద్యాధికారిగా ఎంపిక కావడంతో అసిస్టెంట్ కలెక్టర్ మనిషా చేతుల మీదగా అవార్డు అందుకోవడంతో నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్కు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి వరి కంకుల మాలతో స్వాగతం పలికిన పెదపాడు రైతులు



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

రైతన్నల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో వరికంకుల మాలతో రైతన్నల ఘన స్వాగతం పలికారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయాన్ని అందిస్తూ, మరోవైపు ధాన్యం కొనుగోలు చేసిన గంటల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లో ధాన్యం సొమ్మును జమ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తున్న సందర్భంగా ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన రైతన్నల అందరి తరపున పలువురు కూటమి నాయకులు, రైతులు వరి కంకులతో చేసిన మాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం. బొరగం శ్రీనివాస్, ఏపీ ట్రైకర్ చైర్మన్..



ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని స్థానిక పాత పోలవరంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వచ్చాక పెంచిన పింఛన్లను తెల్లవారక ముందే అవ్వ తాతలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లి దీవెన, మహిళలకు ఉచిత గ్యాస్ బండ పథకం, బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాతలకు సుఖీభవ, కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పోలవరం మండల టిడిపి అధ్యక్షులు మంగిన వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, పోల వరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, తెలుగుదేశం నాయకులు నల్ల రాంబాబు, ఆకుల రాజా, పట్నాల నారాయణరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి రబీ సాగుకు నీరు విడుదల

- డెల్టా ఆధునికీకరనే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద తూర్పు డెల్టాకు రబీసాగు నీటి విడుదల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని, ముందుగా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోదావరి నదీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గోదావరి డెల్టాను పరిరక్షించుకోవడంతో పాటు పూర్తిగా ఆధునికీకరణ చేయాల్సిన అవసరం ఉందనీ, రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తూర్పు డెల్టా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, సహచర ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ధవళేశ్వరం బ్యారేజ్ మరమ్మతులు జరగలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రైడర్ సర్వే పూర్తయ్యాక లాకులు, స్లూయిజ్లు, యూటీలు, మురుగు నీటి పారుదల వ్యవస్థతో సహా మొత్తం గోదావరి డెల్టాను ఆధునికీకరించే పనులు చేపడతామని తెలిపారు. పుష్కరాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రస్తుత పాలనలో ధాన్యం విక్రయాలపై రైతులకు 48 గంటల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పినా, నాలుగు, ఐదు గంటల్లోనే వ్యవధిలోపే రైతుల ఖాతాల్లో జమ డబ్బులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు.

## అమ్మాజీ సేవలు అందరికీ ఆదర్శనీయం

ఇంటర్ విద్యా అధికారిణి ఐ.శారద



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ మరియు కాకినాడ జిల్లా ఇంటర్ విద్యా అధికారిణి ఐ. శారద అధ్యక్షతన కళాశాల అటెండర్ " కారి అమ్మాజీ" పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు కాకినాడ జిల్లా ఇంటర్ విద్యా అధికారిణి ఐ. శారద మాట్లాడుతూ అమ్మాజీ 30 సంవత్సరాలు అటెండర్ గా విద్యాలయాలకు విశేషమైన సేవలు అందించారని, ఆమె సేవలు అందరికీ ఆదర్శనీయం అన్నారు. కాలేజీల సేవలకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సేవా మూర్తి అని పేర్కొన్నారు. అమ్మాజీ తన భర్త మరణం అనంతరం సెప్టెంబరు4, 1995లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అమలాపురంలో అటెండర్ గా ఉద్యోగ జీవితానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆతరువాత రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోనూ అటెండర్ గా పని చేసి 2021 లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ధవళేశ్వరం వచ్చారన్నారు. ఇలా 30సంవత్సరాలు ఎంతో నిబద్ధత క్రమశిక్షణతో విరామం మేరగని సేవలు అందించిన అమ్మాజీ ధీరురాలు అని కొనియాడారు. ఆమె సేవలు అభినందనీయం అన్నారు. ఆయా కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్ళు,అధ్యాపకులు అమ్మాజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు సూర్యనారాయణ రెడ్డి, పి.త్రినాథ రాజా, ఆర్జేడీ ఆఫీసు సిబ్బంది, డీవీఈఓ ఆఫీసు సిబ్బంది మరియు అధ్యాపకులు బంధు మిత్రులు, శ్రేయోభిలాషకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజయకేతనం పుస్తకాలు పంపిణీ చేసిన ట్రైకార్ చైర్మన్ బొరగం






ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పదవ తరగతి విద్యార్థులకు విజయకేతనం అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి,చక్కని మంచి మార్కులు సాధించడానికి ప్రభుత్వం విజయకేతనం అనే ఒక మంచి పుస్తకాన్ని జరిగిందని అన్నారు. విజయకేతనం పేరుతో ప్రభుత్వం అందిస్తున్న ఈ పుస్తకంలో అన్ని సబ్జెక్టులు ఉంటాయని, విద్యార్థులకు అన్ని రకాలుగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు చక్కగా నేర్చుకొని, చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని, చక్కగా చదువుకొని హై స్కూల్ కు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విజయకేతనం అనే పుస్తకం ఎంతోమంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేయడం జరిగిందని, పుస్తకంలో తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు ఎలా సంపాదించుకోవాలో పుస్తకంలో తెలియజేయడం జరిగిందని విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో పోలవరం సర్పంచ్ పాదుం పుష్ప, ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, పోలవరం మండల టిడిపి అధ్యక్షులు మంగినకొండ, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, వింజరం నీటి సంఘం అధ్యక్షులు పాయం వెంకట సాయి, నల్ల రాంబాబు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, భవాని తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా అమర్నాథ్ చౌదరి బాధ్యతలు



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – మండల సచివాలయ ఉద్యోగుల విభాగంలో డిప్యూటీ ఎంపీడీవో గా వి.అమర్నాథ్ చౌదరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ ఉద్యోగుల పదోన్నతులలో భాగంగా జెడ్ మేడపాడులో గ్రేడ్– 1 కార్యదర్శిగా పనిచేస్తున్న అమర్నాథ్ చౌదరికి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. దీనిలో భాగంగా సోమవారం ఎంపీడీవో సిహెచ్ సుబ్రహ్మణ్యం కు అమర్నాథ్ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన కాపీని అందజేసి విధుల్లో చేరారు. దీంతో ఆయనను ఏవో మంగతాయారు, కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

## జనార్ధన స్వామి రథానికి కొత్త హంగులు

### –భీష్మ ఏకాదశికి సిద్ధం



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

ఆలమూరు – ఆలమూరులో ప్రసిద్ధ శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయంలోని రథం ఆధునిక హంగులతో ముస్తాబవుతోంది. వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ప్రారంభం కానున్న కల్యాణ మహోత్సవం, భీష్మ ఏకాదశి, రథ సప్తమి ఉత్సవాల నాటికి రథాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. స్థానిక ఎంపీడీఓ ఏ.రాజు కుటుంబ సభ్యులతో కలసి వ్యక్తిగతంగా సమకూర్చిన 1.5 లక్షల వ్యయంతో రథ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం రథంపై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పనులకు శ్రీకారం చుట్టారు.కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓబి. నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమం జరిగింది. రథాన్ని సప్తవర్ణాల డిజైన్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారని, భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఉత్సవాలకు అందుబాటులోకి తెస్తామని కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, మహిళా భక్తులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న జాతీయ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

### 12 అంశాలపై సమీక్ష సమావేశం

### జాతీయ దళిత నేత పొలిమేర హరికృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు

పార్టీలకతీతంగా ప్రజాసంఘాల నాయకులు,ఉద్యమ నాయకులతో 12 అంశాల ఎజెండా తో, డిసెంబర్ 9వ తేదీన జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు, జాతీయ సీనియర్ దళిత నేత అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డా"పొలిమేర హరికృష్ణ స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్.విజేత గ్రాండ్ ఏ/సీ ఫంక్షన్ హాల్లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.ఏపీ విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు పెంపు,ఎస్సీ బ్రైట్ స్టూడెంట్స్ పథకం, ఎన్ఎస్ఎఫ్డిసి పథకం,కుల వివక్ష, రాజ్యాంగ పరిరక్షణ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్స్, దళిత వాడ లలో స్మశాన వాటికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ అమలు తీరు తెలుగు రాష్ట్రాలలో సోదర ఉపకులమైన రెల్లి సోదరుల రాజకీయ ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చ జరిపి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు బృందంగా ఏర్పడి నివేదించనునట్లు హరికృష్ణ తెలియజేశారు.జాతీయ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు మాట్లాడుతూ జాతీయస్థాయి ప్రజా సంఘాల నాయకులతో జరిగే జాతీయ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ,రాయలసీమ,వివిధ జిల్లాల నాయకులు పాల్గొంటున్నారని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోగ. మధుసూదన్ రావు,యర్రా.నాగ మల్లేశ్వరరావు,ఉండి నాగేశ్వరరావు,వెంట్రపాటి సురేష్,కుల వృక్ష పోరాట సమితి నాయకులు పరిసపోగు బాలరాజు, కె.జయప్రకాష్ , మాజీ కార్పొరేటర్ రాయి విమలాదేవి,సీనియర్ జర్నలిస్ట్ యర్రా.జయదాసు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ గోడ పత్రికలను పలువురు నేతలు ఆవిష్కరించారు.

## భవిష్యత్ తరాల కోసమే.... చంద్రబాబు తపన

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- రాష్ట్రం కోసం కష్టపడుతున్న చంద్రబాబుకి మద్దతుగా నిలుద్దాం.
- గొల్లగూడెంలో పెన్షన్ల పంపిణీ, పీ4 సభల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు
- మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వమే ఉండాలి.
- సీఎం సహకారంతో ఏలూరు అభివృద్ధికి బాటలు.
- చింతలపూడి ఎత్తిపోతలు, కొల్లేరు, జంగారెడ్డిగూడెం రోడ్డు, ఏలూరు పట్టణంలో డ్రైనేజీ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఏలూరు ఎంపీ.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.సోమవారం ఉంగుటూరు మండలంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, పీ4 సభల్లో ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గొల్లగూడెం ప్రజా వేదిక సభలో ప్రసంగించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు, ఉద్యోగులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలూ స్వేచ్ఛ, సంతోషాలతో ఊపిరి పీల్చుకుంటున్నారనటంలో సందేహం లేదన్నారు. తాను ఎంతో అభిమానించే నేత చంద్రబాబు అన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ఏడాది పొగాకు, పామాయిల్, ఆక్వా రైతులకు మంచి ధర ఇప్పించగలిగామన్నారు. పొగాకు రైతులకు అత్యధికంగా కేజీకి రూ. 460, ఆయిల్ పామ్ కు క్వింటాలుకు 19,000 పైగా ధర లభించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. ఆలాగే కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆక్వా రైతులు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్ కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని కొన్ని ప్రధాన సమస్యలను, ప్రజల కోరికలను, సమస్యలను పుట్టా మహేష్ కుమార్ ముఖ్యమంత్రి ముందు ప్రస్తావించారు. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పిన ఎంపీ, ఏలూరు–జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా విస్తరించవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఏలూరు పట్టణ ప్రజల చిరకాల కోరికగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు డిమాండ్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏలూరు జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సహకారంతో నూజివీడులో ఇప్పటికే ఒక ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వచ్చిందని, మరికొన్ని పరిశ్రమలకు కూడా త్వరలోనే శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో 13 ఆర్వోబీలకు అనుమతులు తీసుకువచ్చామన్నారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,900 కోట్లు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు.

ఇలాంటి ప్రభుత్వాన్ని నిరంతరాయంగా కనీసం మరో 20 ఏళ్లు కొనసాగిస్తే మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1 గా మారుతుందన్న



ఎంపీ, ఇతరుల చేతికి అధికారం ఇచ్చి రాష్ట్రం కష్టాల్లో పడిన తర్వాత ప్రజలకు చంద్రబాబు గుర్తుకు వస్తారని, ఇది కరెక్టు కాదని, రాష్ట్ర అభివృద్ధి కోసం, వచ్చే తరాల గురించి కూడా ఆలోచిస్తూ నిరంతరం కష్టపడుతున్న చంద్రబాబుకి ప్రజలంతా మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. నెత్తిపై ముద్దులు పెట్టి మోసపు మాటలు చెప్పే పార్టీల ఉచ్చులో పడకుండా, చంద్రబాబుకి మద్దతుగా నిలిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి మన పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని, ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలని కోరారు. గుజరాత్ రాష్ట్రాన్ని ఉదాహరణగా చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 27 ఏళ్లుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అక్కడ అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.

అంతకు ముందు ఉదయం 11.00 సమయంలో గొల్లగూడెం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, డా. కామినేని శ్రీనివాస్, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ మురళీకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపి భవన నిర్మాణ కార్మిక, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ ఇతర నేతలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

మంగళవారం 1, డిసెంబర్ 2025

## రాష్ట్ర మంత్రి లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సోమవారం మంగళగిరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. పిఠాపురం తెలుగుదేశం పార్టీ చేస్తున్న కార్యక్రమాలు కోసం చర్చించారు మరియు కార్యకర్తే అధినేత గ్రీవెన్స్ కార్యక్రమం ప్రతి శుక్రవారం ఏర్పాటు చేసి, క్యాడర్ మీటింగ్ కూడా ఏర్పాటు చేస్తునట్లు తెలియజేసారు.

## గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

గ్రామాలలో సంక్షేమంతో పాటుగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని పెద్దేవం, మలకపల్లి గ్రామాలలో డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి కి మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గారావు అద్వర్యం లో ఎన్డీయే కూటమి నాయకులు స్వాగతం పలికారు. పెద్దేవం, మలకపల్లి గ్రామం లో మండల పరిషత్ నిధులుతో మూడు చోట్ల 16 లక్షల రూపాయల విలువైన డ్రైన్ పనులకు భూమి పూజ చేయగా, ఎస్సి ఏరియా లో 20 లక్షల రూపాయలతో నిర్మించే డ్రైన్ పనులకు కూడా భూమి పూజ చేశారు. ఈ నేపధ్యం లోనే ఎమ్మెల్యే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో మాట్లాడుతూ ఏ పనులకు ఎంపీపీ తీర్మానం చేసారో ఆ పనులు అన్నిటినీ పూర్తి చేయాలని ఆ పనులు వివరాలను ఎంపీపీ తో సైతం చర్చించి భూమిపూజ చేశారు. దీనితో గ్రామం లో విమర్శలకు తావిచ్చిన అన్ని డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టారు. మలకపల్లి లో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, పెద్దేవం లో ఎంపీపీ పోసిరాజు, ఎన్డీయే కూటమి నాయకులు తీగిరిపల్లి గోపి, శంకరం, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలుగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, రేకపల్లి ముత్యాలరావు ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఆర్.ఐ సాహిత్య, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ సూర్జహాన్, వెలుగు ఏ.పి.ఎం మంగాయమ్మ, ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ రమాదేవి, కార్యదర్శులు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో గీత జయంతి



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

మానవాళిని విష్ణు పదానికి చేర్చే మహోన్నత గ్రంథం భగవద్గీత గీతా జయంతి సందర్భంగా అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమలాపురం గాంధీ సెంటర్ గడియారస్తంభం వద్ద సోమవారం ఉదయం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం పట్టణ సిఐ పి. వీరబాబు హాజరై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ ముఖ్య సలహాదారు వరదా సూరిబాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అర్జునునికి ఉపదేశించి ప్రపంచం మానవాళి అంతటికి అందించిన మహాగ్రంథము గీత అని ప్రతి ఒక్కరూ భగవద్గీత లోని అంశాలను ఆచరించి వారి వారి జీవితాలను సక్రమ పద్ధతిలో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భగవద్గీత 18 అధ్యాయాలను 700 శ్లోకాలను తాత్పర్య సహితంగా ప్రతి హిందూ దేవాలయంలోనూ ప్రతిరోజు ఆడియో రూపంలో భక్తులకు వినిపించే విధంగా చూడాలని కోరుతూ త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం అందించనున్నట్లు సూరిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నూలు కృష్ణ, చక్క వేంకటరత్నం పాల్గొని వారి సేవలు అందించారు.

## జిల్లా నోడల్ అధికారిని కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలు



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామ, వార్డు సచివాలయాలు (జిఎస్ డబ్ల్యూఎస్) ఇన్చార్జ్ నోడల్ అధికారిగా ఉన్న కొత్తపేట డిఎల్డివో రాజేశ్వరరావును నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవోలు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పరిచయం చేసుకున్నారు. మండల స్థాయి, గ్రామ సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవోలుగా జిల్లా కలెక్టర్ ఇటీవల 22 మందిని నియమించిన విషయం తెలిసిందే. వారంతా సోమవారం ఆయా మండలాలలో భాధ్యతలు చేపట్టి అనంతరం కొత్తపేటలో రాజేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోలు ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఆయనను కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలలో వెంటూరి అమరనాథ్ చౌదరి (రావులపాలెం), జిఎస్ నారాయణ (కొత్తపేట), ఎస్ అనిల్ కుమార్ (మండపేట), వివిఆర్‌కె రాజు (రాయవరం), వి. శ్రీరామచంద్రమూర్తి (కపిలేశ్వరపురం), రాజమోహన్ (అయినవిల్లి), అబ్బాస్ అలీ (అంబాజీపేట) తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో విమాన సర్వీసుల అభివృద్ధిపై దృష్టి సారించండి

- కోరంగిలో విమానాశ్రయం ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి
- విమానయాన శాఖ మంత్రిని కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



అమలాపురం - ప్రజాభూమిప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సర్వీసులు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయాలలో విమానాశ్రయాలలో విమాన రాకపోకలు, ఎక్కువ మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాలు, విపరీతంగా పెరిగిన టికెట్ ధరల కారణంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను మంత్రి తో చర్చించినట్లు చెప్పారు. మన రాష్ట్రాన్ని వారణాసి, సూరత్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు ప్రత్యేక సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. తిరుపతి వంటి క్షేత్రానికి పెరుగుతున్న రద్దీ దృష్ట్యా విమాన సర్వీసులు డిమాండ్ కూడా పెరుగుతుందని అలాగే రానున్న పుష్కరాలకు రాజ మండ్రి విమానాశ్రయానికి కూడా డిమాండ్ ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుకు కృషి చేయాలని హరీష్ మంత్రిని కోరారు. అలాగే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు మండలం కోరింగ గ్రామంలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడును కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి వెల్లడించారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్ ను సన్మానించిన బాషో ఉపాధ్యాయులు



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

ఉపాధ్యాయుల శ్రేయోభిలాషి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ని ఘనంగా సన్మానించి ఇటీవల డీఈఓ పూల్ నుండి విముక్తి పొంది స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన భాషోపాధ్యాయులు.2019 నవంబర్ నుండి 2025 అక్టోబర్ వరకు గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత జీవో 77 వల్ల నష్ట పోయి ఇప్పటి వరకు ప్రతీ బదిలీ సందర్భంగా జిల్లా మారు మూల ప్రాంతాలకు బలవంతంగా నెట్టి వేయబడుతూ అటు తాము సెలెక్ట్ అయిన ఎల్ పి కేడర్ లేక స్కూల్ అసిస్టెంట్ కి వ్యతిరేకంగా పని చేస్తూ నానా అగచాట్లు పడుతున్న డీఈఓ పూల్ పండితులు పేరాబత్తుల రాజశేఖరం ని కాకినాడలో వారి పార్టీ ఆఫీసు నందు కలిసి విషయం తెలియప రిచినదే తడవుగా మిగతా టీడీపీ ఎమ్మెల్సీ లు వేపాడ చిరంజీవి , రాంభూపాల రెడ్డి , కంచర్ల శ్రీకాంత్ మరియు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి మానవ వనరుల శాఖ మంత్రి యువనేత నారా లోకేష్ వివరించి భాషా పండి తులు కల నెరవేర్చిన ఎమ్మెల్సీ రాజశేఖరం కి కృతజ్ఞతా పూర్వక సన్మానం.వేగిరాజు నారాయణ రాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఐ పోలవరం నందు రాజ పత్ర ప్రధానో పాధ్యాయులు వీధి సురేష్ బాబు చేతులు మీదుగా మద్ది రెడ్డి కుమార్ ఆధ్వర్యంలో సన్మానించుకొని తమ అభిమానాన్ని చాటుకున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా భాషా పండితులు. ఈ కార్యక్రమంలో భాషా పండితుల అడపా సూర్యకుమారి, కొల్లు సుజాత, షరీఫ్ దంపతులు, పద్మ, పద్మా రవిశంకర్, చాముండే శ్వరి, కర్రా చిన్నారెడ్డి, ఎస్.కె సాదిక్, సిహెచ్. వెంకట రాణి, సుందరి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్ టి యు అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ , పోతంశెట్టి దొరబాబు, శివప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, పల్లంరాజు మరియు ఇతర ఎస్ టి యు, టి ఎన్ యు ఎస్ మరియు పండిత మిత్రులు పాల్గొని పేరాబత్తుల రాజశేఖరం ని ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ కళాశాలలో రంగవల్లి ద్వారా ఎయిడ్స్ అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం



రామచంద్రపురం ప్రభుత్వ కళాశాలలో "అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం" నిర్వహించారు ఈ సందర్భంగా ఎయిడ్స్ అవగాహన కొరకు విద్యార్థులు రంగవల్లి ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ విద్యార్థులను ఉద్దే శించి సత్ప్రవర్తనతో ఉండాలని, కుటుంబం పట్ల బాధ్యతాయుతంగా, ఆరోగ్య వ్యవహారాలు పట్ల శ్రద్ధతో ఉండాలని ,చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా విద్యార్థులు జీవితాన్ని కొనసాగించాలని ఇలాంటి ఎయిడ్స్ మహమ్మా రుల బారిన పడకుండా మెలగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి యూపీహెచ్సి హెల్త్ విభాగం నుంచి విచ్చేసిన సూపర్వైజర్, ఏ.ఎన్.ఎం శేషమని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిలక్షణాలు ఏ విధంగా ఉంటాయి, నివారణ చర్యలు, తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, ఆసుపత్రిలో చేసే టెస్టుల గురించి, ఇచ్చే మందుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఎన్ .సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రెసెంటేషన్ ,ముగ్గుల పోటీ వంటి కార్యక్రమాల్ని నిర్వహించి విద్యార్థుల్లో ఎయిడ్స్ పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించే విధంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ , డాక్టర్ ఎన్వి రమణ, డాక్టర్ పి.సారా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాలుపంచుకున్నారు రెడ్ క్రాస్ విద్యార్థులు ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ప్రపంచ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డిసెంబర్ 1 ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉందాం, మహమ్మారిని తరిమికొడతాం అనే నినాదంతో డిసెంబర్ 1 ఎయిడ్స్ ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పిఠాపురం పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి విజయ కామేశ్వరి విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ వి.కేశవరావు మరియు ప్రభుత్వ హాస్పటల్ సూపరెంటెంట్ కీర్తి ప్రియ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, కావాలని అంటించుకుంటే వచ్చే వ్యాధిని అన్నారు.హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వ్యక్తులు దగ్గర ఉండడం వలన హెచ్ఐవి ఇతరులకు సోకదని తెలిపారు. కౌగిలించుకోవడం లేదా ముద్దు పెట్టుకోవడం ద్వారా హెచ్ఐవి రాదని అన్నారు.రక్తం మార్పు వలన హెచ్ఐవి సోకే అవకాశం ఉందని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వ్యక్తులు మందులు క్రమం తప్పకుండా వాడాలి.మనసు శాంతిగా ఉండాలి.ఎటువంటి ఆందోళనకు గురవకూడదుని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కేశవరావు.జూనియర్ సివిల్ జడ్జి విజయరామేశ్వరి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జ కుమార్,వేణుం సురేష్,డాక్టర్స్ రవికుమార్, ఆనంద్ కుమార్ ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది, కాలేజీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## సమాజ పరివర్తనమే హిందూ సమ్మేళనం లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో దేశవ్యాప్తంగా జరుపుకునే హిందూ సమ్మేళనాళలో భాగంగా 2025 డిసెంబర్ 28వ తేదీన మన పిఠాపురంలో జరగనున్నది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంపూర్ణ సమాజాన్ని సంఘటిత పరచి నిలకడ అయిన పరివర్తన తీసుకురావడమే ఈ హిందూ సమ్మేళనం ఉద్దేశ్యము. అని ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్‌కుటుంబ సంయోజక్ పెమ్మ రాజు సత్య రామచంద్రరావు తెలిపారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి అతి థిగా ఎన్ ఈ ఓ డైరెక్టర్ డాక్టర్ బుర్ర దివ్యరాజు ని మరియు అధ్యక్షులుగా బాదం ఉదయ సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా మొగలి శివ కార్తికేయ హాస్పిటల్ చైర్మన్,మహిళా ఉపాధ్యక్షులుగా తోలేటి శిరీష, 20 మంది సభ్యులతో కమిటీని నియామకం చేసుకోవడం జరిగింది. డాక్టర్ బుర్ర కృష్ణం రాజు భారతీయ జనతా పార్టీ సభ్యులు పిఠాపురం శ్రీ సూర్యాయ విద్య గ్రంథాల కార్యదర్శి కొండేపూడి శంకర్రావు రాజ మండ్రి జి ఎస్ ఎల్. సీ ఈవో గోవిందరాజు పిఠాపురం బిజెపి పట్టణ కార్యదర్శి కంబాల నాగేశ్వరరావు నాలం నారాయణ రావు పిఠాపురం గోకులం రెసిడెన్సి అధినేత తదితర పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో నాలుగో రోజు స్వామివారికి లక్ష తులసి అర్చన



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం నందు సోమవారం శ్రీదత్త జయంతి సప్తాహ మహోత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు స్వామి వారికి లక్ష తులసి అర్చన పూజ జరిగినది. ఈవో సౌజన్య ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానంలో మహారాష్ట్ర నుంచి వేల మంది భక్తులు వస్తుంటారు అలాగే స్థానిక ప్రజలు స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూజా కార్యక్రమాలు చేసుకునేటట్టు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పాదగేయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామివారికి పూల అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక పాత గేయ క్షేత్రంలో సోమవారం స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామివారికి శ్రీ దత్త జయంతి సప్త మహోత్సవాలు సందర్భంగా స్వామివారికి లక్ష పువ్వులతో తులసిమాలతో అర్చన పూజ అలంకరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ15వ వార్డు మోహన్ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగంగా వంటాకుల సూర్రావు అకాల మరణం చెందడంతో ఆయనకు వస్తున్న ఫంక్షన్ పౌచ్ పెన్షన్ కింద భార్యకి వంటాకుల రమణమ్మ కి ఈరోజు15 వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు టిడిపి నాయకులు నాలంస్వామి సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రాఘవులు. డేటా ఆపరేటర్ సెక్రటరీ రాజకుమార్. ఆధ్వర్యంలో ఈరోజుఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది.

## పిఠాపురంలో జనసేన పార్టీ వీర మహిళ బుర్ర దివ్య రాజ్ ఆధ్వర్యంల ఉచిత మెగా దంత శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం స్థానిక రాజుగారి కోటలో రెడ్డిరాజ కళ్యాణ మండపంలో గత 3 రోజుల నుండి పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు జనసేన అధినేత శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన మహిళ నాయకురాలు బుర్ర దివ్య రాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా దంత వైద్య శిబిరానికి పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అందరూ దంతాలకు సంబంధించి పరీక్షించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్థానిక ప్రజలు ఇలాంటి క్యాంపు ఏప్పుడు కూడా ఎవరు పెట్టలేదని అన్నారు . ఈ మెగా జరిగింది 3వ రోజు ముఖ్య అతిథిలుగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు విచ్చేసి,దంత పరీక్షలు చేసుకుని అర్హులైన మహిళకు చైర్మన్ చేతుల మీదగా దంతాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు మాట్లాడుతూ వరుసగా 3 రోజులపాటు జరుగుతున్న ఈ క్యాంపును నిర్వహించిన బుర్ర దివ్య రాజుకు పిఠాపురం ప్రజలు రుణపడి ఉంటారని సుమారు 6000 మందికి పైగా ఉచితంగా దంత వైద్యం అందించి వాళ్ళకి రెండు కోట్లు రూపాయలు విలువచేసే పరికరాలను ఉచితంగా ప్రజలకు ఇవ్వడం సంతోషం అని అన్నారు. అనంతరం బుర్ర దివ్యరాజు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకొని తమ నిజాయితీ సేవా దృక్పథంతో ప్రజల పట్ల ఉన్న ప్రేమను మనసులో నింపుకొని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలనీ, పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 2వ తారీఖున మొదలైన మెగా డెంటల్ క్యాంప్ మూడు నెలలుగా కొనసాగుతున్న ఈ మెడికల్ క్యాంపును ఎంతో మంది మెడికల్ డాక్టర్స్, నాన్ టీచింగ్ మొత్తం స్టాఫ్ కి మెమొంటోస్ జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది.

# ఖబర్దార్ చంద్రబాబు... నీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

**మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ హెచ్చరిక**

ప్రజాభూమి, పుట్లూరు

అనంతపురం జిల్లాలో రోడ్డెక్కిన అరటి రైతులుగిట్టుబాటు ధర పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణుల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.జేఎన్టీయూ నుంచి కలెక్టరేట్ వరకూ రైతులు అరటి గెల్లలతో భారీ ర్యాలీ ర్యాలీగా రావడంచంద్రబాబు సర్కార్పై తీవ్ర వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.గిట్టుబాటు ధర ఇవ్వకపోతే అనంతపురం జిల్లాలోని నలుమూలలను మొత్తం దిబ్బంధం చేస్తాం" అని శైలజానాథ్ హెచ్చరించడం జరిగినది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు" అంటూ విమర్శిస్తూరైతుల కడుపుపై కొడుతున్న చంద్రబాబు సర్కార్ రాబో యే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదు అన్నారు.రైతులు పండించిన అరటి పంటను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేసి న్యాయం చేయాలి" అంటూ డిమాండ్ చేయడం జరిగినది.కేజీ రెండు రూపాయలకు అరటి పండు అమ్ముకోవాల్సి వస్తోంది... ఇది రైతుల జీవితం పోయినట్లే" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కడుపు కేకలు చంద్రబాబుకు వినిపించట్లా?" అని ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు చేతుల ప్రభుత్వం కాదు... మాటల ప్రభుత్వం మాత్రమే" అంటూ రైతుల పక్షాన ఆలోచించే బుద్ర లేదు చంద్రబాబుకు... కొనుగోలు చేస్తామని చెబుతారు కానీ సహాయం చేయలేని పరిస్థితికూటమి ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించదు... 'వ్యవసాయం దండగ' అని




మాట్లాడిన చంద్రబాబు రైతుల సమస్యల్ని పట్టించుకోవడం లేదనిఅబద్ధాలతో చంద్రబాబు పరిపాలన సాగుతోంది... ఇక ఇలా సాగనివ్వం" అంటూ రైతుల పక్షాన వైయస్ఆర్సీపీ ప్రభుత్వం నిలుస్తుంది అని అన్నారు.దాదాపు 2.5 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. అందులో కనీసం రూ.10,000 కోట్లు రైతులకు ఇవ్వండిగతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు ఎలా న్యాయం చేశారో ఆయనను చూసి నేర్చుకోండి అంటూ హితవు పలికారు.రైతులు పండించిన పంట గొర్రెలకు వేయాల్సిన పరిస్థితి వచ్చింది... ఒకసారి రైతు కడుపుకోత చూడండి చంద్రబాబు అంటూ ఆగ్రహం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నేరుగా పంట కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసింది... మీరు కూడా రైతుల పంట కొనాలి అంటూ డిమాండ్ చేయడం జరిగినది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కుసొంత శాఖ పట్టదు... రైతుల సమస్యలు పట్టవు... అవసరం ఉన్నప్పుడు మాత్రమే బయటికి వస్తారుమొద్దు నిద్ర మాని రైతుల ధరలు పెంచి న్యాయం చేయండి" అంటూ మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్లో జరుగుతున్న గ్రీవెన్స్లో కలెక్టర్ ఓ. ఆనంద్కు రైతుల గిట్టుబాటు ధరలు పెంచాలని వినతిపత్రం సమర్పించడం జరిగినది.

# ప్రజాభూమి

## జనరల్

మంగళవారం, డిసెంబరు 02, 2025 — 17



## సత్య ప్రకాష్ మృతి పట్ల సంతాపం

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి

సినీ హీరో చిరంజీవి అభిమాన సంఘం ప్రతినిధి హోటల్ సత్య ప్రకాష్ స్వామి మృతి చెందగా వివిధ వర్గాలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు దీపు, మల్లెపూల మధు, జమీల్, ఇనాయత్ తదితరులు ప్రకాష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. చిన్న వయసులో అయన మృతి చెందడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. భార్య, 16 ఏళ్ల కుమార్తె, 14 ఏళ్ల కుమారుడు ఉండడం... ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందున తమ చిరంజీవి అభిమాన సంఘం తరుపున తమ వంతుగా సహాయం చేస్తామని పేర్కొన్నారు.

## కార్మికులందరికీ వేతనాలు పెంచాలి

-చట్టబద్ధమైన సెలవులు, భద్రత అమలు చేయాలి

-మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు విన్నవించిన సిఐటియు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రస్తుతం పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారంఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలకు కార్మిక సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. ఆర్ రాము, మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 12వ పిఆర్సీ కమిటీ నియమాకం ప్రకారం కార్మికులందరికీ జీతాలు పెంచాలని కోరారు. గత జులైలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీర్ కార్మికుల 10 రోజులు, పారిశుద్ధ్య కార్మికులు 7 రోజుల సమ్మె చేశారని, ఈ సమ్మె కాలపు జీతం చెల్లించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, ఇందుకు సంబంధించి జీవో జారీ చేయాలన్నారు. 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11 వరకు జరిగిన మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా ఆప్కాస్ ద్వారా రిటైర్డ్ అవుతున్న కార్మికులకు పదవీ విరమణ ప్రయోజనాలు 10 సం. ఉంటే రూ.75,000 అదనంగా ఉంటే ప్రతి సం. 2000 అదనం చెల్లింపులకు సంబంధించి జీవో జారీ చేయాలని, ఎక్స్ గ్రేషియా రూ. 5లక్షల నుండి రూ.7 లక్షలకు జీవో జారీ చేయాలని కోరారు. దహన సంస్కరణకు రూ.15,000 నుండి రూ. 20 వేలకు జీవో జారీ చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం తో పాటు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బదిలీ కోవిడ్ కార్మికుల ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన జీతం చెల్లించాలని లేదా మున్సిపల్ డిపార్టుమెంటు 2013లో జారీ చేసిన జీవో ఆర్టీ నెంబర్ 16 15 ప్రకారం పిఆర్సీ జీతాలు, డిఏ, మధ్యంతర భృతి, ఇంజనీర్ కార్మికులకు టెక్నికల్ జీతాలు చెల్లించాలని పేర్కొన్నారు.అలాగే గ్రాట్యూటి చెల్లింపు వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, సిక్ డెత్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పిల్లలకు పని కల్పించాలని, పట్టణ విస్తరణకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు, భద్రత, సౌకర్యాలు సకాలంలో అందించాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలన్నారు. కల్పించాలి ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి చంద్ర, బాలాజీ, మంజునాథ, శ్రీరాములు, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, మూర్తి, రంగనాథ్, నాగేష్, మహిళా నాయకులు కవితమ్మ, గంగరత్న, సుబ్బలమ్మ, బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-సిఐటియూ, సిపిఎం నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజానాట్యమండలి గాయకుడు పెంచ లయ్య హత్య చేసిన నింది తులను కఠినంగా శిక్షించాలని సిఐటియూ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెంచలయ్య హత్యను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో సిఐటియూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించి పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ప్రజానాట్యమండలి గాయకుడు, సిపిఎం పార్టీ కార్యకర్త పెంచలయ్యను అతి కిరాతకంగా నెల్లూరు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద హతమార్చడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాదాపు పదిమంది మోటార్ బైక్ లతో వచ్చి ఢీ కొట్టి కత్తులు కొడవళ్లతో చంపడం సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పెంచలయ్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ గంజాయి కు వ్యతిరేకంగా తన పాటల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరసన పోరాటాలు చేశారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని అక్కడున్న గంజాయి బ్యాచ్ పెంచలయ్య పై కక్ష పెంచుకొని పథకం ప్రకారం అతి ఘోరంగా చంపడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి నుండి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ హోం మంత్రి అనిత గంజాయిని అంతం చేస్తామని, అసాంఘిక కార్యకలాబాలను అడ్డుకుంటామని, ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలిగించినా ఉక్కు పాదంతో అణచివేస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణలో గంజాయి, డ్రగ్స్ కార్యకలాపాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటల్లో కాకుండా ఆచరణలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పెంచలయ్య ను హత్య చేసిన గంజాయి బ్యాచ్ ని కఠినంగా శిక్షించి, పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల చెల్లించాలని, ఐదు ఎకరాల పొలం, భార్యకు ఉద్యోగం, బిడ్డల చదువుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, నరసింహమూర్తి, శ్రీరాములు, మంజు, రామాంజినప్ప, చంద్ర, బాలాజీ, నాగేష్, రంగనాథ్, గంగ రత్నమ్మ, కవితమ్మ, సుబ్బలమ్మ, బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతి బాధాకరం



ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి

మూడు దశాబ్దాలకు పైగా వివిధ ప్రముఖ దినపత్రికల్లో పనిచేసిన కాలవ రమణ మృతి చాలా బాధాకరమని జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట ఆంజనప్ప, మున్సిపల్ చెర్మన్ డిఇ రమేష్ కుమార్ తదితరులు పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ అనంతపురంలో రమణ మృతి చెందారు. హిందూపురం, అనంతపురంలలో పనిచేసిన అయన ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్నో కథనాలు వ్రాసి మన్ననలు పొందడంతో పాటు అవార్డులు కూడా పొందాడని తెలిపారు. అదేవిధంగా పాత్రికేయ వృత్తి లో చేరిన యువ జర్నలిస్ట్ లకు మంచి సలహాలు ఇచ్చి ప్రేరణ కల్పించారన్నారు. కాగా రమణ మృతి పట్ల స్థానిక పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేస్తూ... నివాళులు అర్పించారు.

## నేడు విద్యుత్ అంతరాయం



ప్రజాభూమి తొండూరు:

మంగళవారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00గంటల వరకు 11కెవి మల్లెల టౌన్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా 33/11కేవి మల్లేల సబ్ స్టేషన్, పరిధిలోని మల్లెల టౌన్ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నానని విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు తెలిపారు.

## లేబర్ నాలుగు కోడ్లను రద్దు చేయాలి

-తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలుగచేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని తూముకుంట పారిశ్రామిక కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో సోమ వారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు రవికుమార్ మాట్లాడుతూ, లేబర్ నాలుగు కోడ్లు నేటి ప్రభుత్వాలు అమలు చేయడం చాలా బాధాకరం. గతంలో ప్రాణాలను త్యాగం చేసి కార్మికులు సాధించుకున్న 29 చట్టాలను అమలు చేయాల్సింది పోయి ఈ ప్రభుత్వాలు వాటిని కనుమరుగు చేసి నాలుగు లేబర్ కోడ్లను నిర్ణయించి కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టడం అప్రజాస్వామ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న చట్టాలను అమలు చేయలేని ఈ ప్రభుత్వాలు నూతనంగా ఈ లేబర్ కోడ్లను తెచ్చి పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా నడుచుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్న చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, లేబర్ నాలుగు కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు సత్యనారాయణ, హరీష్ రెడ్డి, రామాంజనేయులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

**ఎమ్మెల్యే బండారు శ్రావణి కి వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య**



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లురు మండలంలోని కడవకల్లు గ్రామానికి పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి సిపిఐ పార్టీ ద్వారా గ్రామాలలోని SC, కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి, డి పెద్దయ్య మాట్లాడుతూ!పుట్లూరు మండలంలోని తక్కల్లపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సచివాలయాల వద్ద నిరసన తెలిపిన స్పందన కరువైందన్నారు. అలాగే పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో ను స్వయంగా మేము సమస్యల వద్దకి తీసుకువెళ్లి మురికి నీళ్లు, కంపచెట్లు, వీధిలైట్లు లేవని చూపించి నప్పటికి సమస్యలు పరిష్కారం చేయలేదు. కాలనీలో సైడ్ కాలువలు లేక మురికి నీరు ఎక్కడ చూసినా దర్శనమిస్తుందన్నారు. అలాగే అంగనవాడి స్కూలు వద్ద మరి దారుణం. స్కూల్ పక్కనే మురికి నీరు ఒక చిన్న కుంటను తలపిస్తుందన్నారు. అంగన్వాడీ స్కూల్ టైం అంత ఆ పిల్లల దుర్వాసనతో దోమకాటుతో ఉండాల్సి వస్తున్నది. కాలనీలోని ఇళ్ల మధ్యలో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు కంప చెట్లు ఉన్నాయి.ఎక్కడ చూసినా మురికి నీటి గుంతలు ఉన్నాయి. వీధిలైట్లు లేక కాలనీలో కంప చెట్లు పిచ్చి మొక్కల వల్ల విషపురుగులు ( పాములు ) వీధిలో తిరుగుతున్నాయి. రాత్రిపూట వృద్ధులు చిన్నపిల్లలు ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కావున సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి, బాలు, డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, నడిపి నారాయణ, సూర్యనారాయణ, చింతకుంట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఐ.ఎస్.రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి

-కరపత్రాల విడుదల చేసిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం నగరంలో ఈనెల 10, 11వ తేదీలలో జరగనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏ.ఐ.ఎస్.బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ పిలుపునిచ్చారు. హిందూపురం పట్టణంలో గల బాలయేసు డిగ్రీ కళాశాల ఆవరణలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను సోమవారం విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోషలిజం, శాంతి, అభ్యుదయం లక్ష్యాలుగా సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకోసం 1951 జూన్ 25 న ఏర్పడిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థులను పోరాటాల్లో భాగస్వామ్యం చేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను పెంచి పోషిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను కార్పొరేటర్లకు కట్టబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రతిష్టంగా తీర్చదిద్ది రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించి, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జీఓ నెంబర్ 77 ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీని మార్చారని తెలిపారు. ఇప్పటికైనా జీవో నెంబర్ 77 రద్దు చేసి ఉన్నత విద్యను కాపాడాలని కోరారు. అంతేకాకుండా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 107,108లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని హామీ ఇచ్చి రద్దు చేయకుండా ప్రభుత్వం మెడికల్ కళాశాలను పిపిపి విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తోందన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కళాశాలకు సంబంధించి జీవో లను రద్దు చేసి పిపిపి విధానాన్ని విరమించుకొని ప్రభుత్వమే మెడికల్ కళాశాల నడపాలని కూటమి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ ప్రభుత్వ విధానాల నుండి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతోందని, అధిక సంఖ్యలో విద్యార్థుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు పవన్, గోపి, వినోద్, గిరి, రాంబాబు, మునిరాజు, సాకీబ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సప్తగిరి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు సప్తగిరి జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మంజునాథ్, కళాశాలల ఏవో బి.గంగి రెడ్డి, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు టి .నాగేంద్ర , జి.ప్రకాష్ విద్యా ర్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, పరిపాలన అధికారి మాట్లాడుతూ, డిసెంబర్ 1 1988 నుండి ప్రతి సంవత్సరమ ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ వ్యాధికి నివారణ లేదని, ఇది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధని తెలియజేశారు. సురక్షితం కాని లైంగిక సంబం ధాలు, సురక్షితం కాని వ్యక్తులు రక్తమార్పిడి, సురక్షితం కాని సూది మందుల వల్లల మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందని, వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధి నిరోధకతను తగ్గిస్తుందని, సమాజంలో ఎయిడ్స్ బాధితు ల ను దూరంగా ఉంచకుండా వారితో కలిసిమెలిసి తిరగడం వల్ల ఇది వ్యాప్తి చెందదని, వారితో కర చాలనం చేయడం, భోజనం చేయడం, పానీయాలు సేవించ డం వల్ల వ్యాధి వ్యాప్తి చెందదని, సరై న పోషక ఆహారం, సమయానికి మందులు తీసుకోవడం వల్ల బాధితుల జీవిత కాలాన్ని పెంచవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంకాక్ సిలాట్ లో ఎల్.ఆర్.జి. విద్యార్థులకు స్వర్ణ పతకాలు -అభినందించిన పాఠశాల యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ సమీపం లోని ఎల్ఆర్జి పాఠశాల విద్యార్థినిలు నెల్లూరు పట్టణంలో జరిగిన అస్మిత పెంకాక్ సిలాట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించారు. పాఠశాల విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల నుండి పోటీల్లో పాల్గొన్న రుచిత టాండింగ్ విభాగంలో స్వర్ణం, కృష్మిత టాండింగ్ విభాగంలో బ్రాంజ్ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు సుధ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తూ మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు శ్రమ, కృషి ద్వారా తమ ప్రతిభను ప్రతి స్థాయిలో నిరూపించుకున్నారని, క్రీడలో ఆచరించుకున్న ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందని, విజయానికి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఓ.డి హరినాథ్, ఎన్.ఐ.ఎస్ కోచ్ ఎన్.ఆర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**సహ్ ప్రాంత ప్రచారక్ జనార్ధన్**

**ఘనంగా హిందూ సమ్మేళనం, 1500 మంది విద్యార్థులతో సహస్రగళ సామూహిక యువగీతా పారాయణం**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**

శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆర్ ఎస్ ఎస్ పనిచేస్తోందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సహ్ ప్రాంత ప్రచారక్ జనార్దన్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఏలూరులోని దత్తక్రమంలో సోమవారం హిందూ సమ్మేళనం తోపాటు గీతా జయంతి సందర్భంగా హైందవి, తపన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులతో సహస్రగళ సామూహిక యువగీతా పారాయణం ఘనంగా నిర్వహించారు. సహస్రగళ సామూహిక యువగీతా పారాయణం లో ఏలూరులోని వివిధ పాఠశాలలకు చెందిన 1500 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యువగీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా, దేశం యొక్క శ్రేయస్సు అదే అందరికీ మొదటి లక్ష్యం కావాలి అని వ్యక్తి ప్రయోజనం కంటే జాతీయ ప్రయోజనం ఎప్పుడూ గొప్పది అని అన్నారు. ముఖ్య వక్త జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి హిందువు తన సంస్కృతి, చరిత్ర, ధార్మిక విలువలను తెలుసుకోవాలి అని వాటి పట్ల స్వాభిమానంతో ఉండాలి అని అన్నారు మన వారసత్వం యొక్క గొప్పదనాన్ని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. హిందూ సమ్మేళనం యొక్క ప్రధాన సందేశం సమరసతతో కూడిన శక్తివంతమైన హిందూ సమాజం నిర్మాణం అని ఆయన అన్నారు. భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం అని ఇంట్లో రోజువారీ ఆచారాలు, ప్రార్థనలు, సంస్కారాలను పాటించడం ద్వారా పిల్లలకు ధార్మిక జ్ఞానాన్ని అందించి, సత్ప్రవర్తనను నేర్పాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార, ఆధ్యాత్మికవేత్త వేణుగోపాల్ లునాని, మాననీయ జిల్లా సంఘచాలక్ గద్దమణుగు సత్యనారాయణ, విభాగ్ సహ్ కార్యవాహిక శ్రీమతి నీరజ, జిల్లా ప్రచారక్ విశ్వనాథ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఎంతో సంతృప్తినిచ్చిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**ప్రజాభూమి,వేలేరుపాడు**



వేలేరుపాడు మండలం లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛనుపంపిణీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు బత్తిన వెంకటేశ్వరరావు (బాబ్జి) బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి, మండల టీడీపి పార్టీ అధికార ప్రతినిధి అమర వడపు. వెంకన్న, మండల జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల. క్రాంతి కుమార్ పాల్గొనటం జరిగినది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ను వృద్ధులకు నాలుగు వేలకు, వికలాంగుల ఆరు వేలకు పూర్తి అంగ వైకల్యం మునకు పది వేల రూపాయలను పెంచిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్య, అందరి గురించి ఆలోచించి వారు ఆర్థికంగా బలపడటానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది టి. బాలకృష్ణ వి ఆర్ ఓ, ఏ.ఓ. జయరాజు డిజిటల్ అసిస్టెంట్, టి. భవాని ఇంజనీరింగ్ అసిస్టెంట్, కె. అనిత కుమారి వెల్ఫేర్ అసిస్టెంట్, కె. రాంబాబు వెటర్నరీ, కె. బేబీ రాణి ఏ ఎన్ ఎం, పి. నాగేంద్రబాబు సర్వేయర్ పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తోలకాలను అడ్డుకున్న ఇరిగేషన్ అధికారులు

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



అక్రమ మట్టి తోలకాలతో చెలరేగిపోతున్న మట్టి మాఫియాకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఇరిగేషన్ శాఖ అధికారులు అడ్డుకట్ట వేశారు. మండలంలోని బూసరాజుపల్లి సమీపంలోని చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టును సోమవారం మట్టి మాఫియా కు చెందిన కొందరు అక్రమంగా జెసిబి తో తవ్వి, టిప్పర్ తో తరలిస్తుండగా, సమాచారం తెలుసుకున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను పట్టుకున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వైనంపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జేఈఎం.నాగరాజు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మట్టి తోలకం సంఘటనను మాఫీ చేయడానికి కొందరు పైరవీ కారులు సంబంధిత కార్యాలయాల దగ్గర, అధికారులతో మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## ఫోక్సో చట్టం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ప్రజాభూమి,కుక్కునూరు**



కుక్కునూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లైంగిక నేరాలు నుండి పిల్లల రక్షణ చట్టం మరియు సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కుకునూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై దిశా నిర్దేశం చేశారు లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించేందుకు ఉద్దేశించిన ఈ చట్టం ప్రాముఖ్యతను ఎస్ఐ వివరించారు మంచి స్పర్శ చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం ఎవరైనా వేధించిన లేదా బెదిరించిన వెంటనే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయడం ఎంతో అవసరమని తెలిపారు పిల్లలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేయాలని ప్రోత్సహించారు అదేవిధంగా సైబర్ నేరాలపై కూడా విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు స్మార్ట్ ఫోన్ల వినియోగం సోషల్ మీడియా వాడకం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల గురించి విద్యార్థులను అప్రమత్తం చేశారు ఆన్లైన్ వ్యక్తిగత సమాచారాన్ని అనగా ఫోన్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్ నెంబర్లు ఆధార్ వివరాలు పాస్వర్డ్ చిరునామాలు ఫోటోలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు ఫిషింగ్ నకిలీ లింకులు ఆన్లైన్ బెదిరింపులు వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటి భారిన పడితే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు అపరిచితుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ ను లేదా మెసేజ్లను అంగీకరించవద్దని ఇంటర్నెట్ను సురక్షితంగా ఉపయోగించుకోవాలని సూచించారు వీటి నివారణకు సహాయక వ్యవస్థ ఉంటుందని ఏదైనా సమస్య వచ్చినప్పుడు పిల్లలు సంప్రదించాల్సిన ముఖ్య నంబర్లు 112 పోలీస్ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులలో చట్టాలపై మరియు ఆన్లైన్ భద్రతపై మరింత స్పష్టతను పెంచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు విద్యార్థులు అడిగిన సందేహాలకు ఎస్సై నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాల ప్రచారం

**ప్రజాభూమి దెందులూరు ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో మహిమ విశిష్టతగల గాలాయగూడెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి 69వ వార్షికోత్సవములు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది. శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాలపై ప్రచారంలో భాగంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ జనవరి 24 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు అత్యంత వైభవముగా జరుగుతున్నాయన్నారు.ప్రతిరోజు ఉదయం 6 గంటలకు కుంకుమ పూజలతో పాటు ప్రతీ రోజు సాయంత్రం కోలాటం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా కనుల పండుగగా ఈ ఉత్సవములు జరుగుతాయి ఉత్సవాలలో లైటింగ్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణ గా ఉంటాయి ఉత్సవాలలో ఆఖరి రోజు అయిన ఫిబ్రవరి 1 తేదీ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి "అగ్నిగుండ ప్రవేశం" జరుగుతుంది. ఈ తొమ్మిది రోజులు ఉత్సవముల తరువాత పదవరోజు ఫిబ్రవరి 2న తేదీన వేలాది మంది భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని అన్ని ప్రాంతాల్లో అమ్మవారి భక్తులు ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ కోరింది.

## నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు



**స్వయంగా పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం ప్రజా భూమి ప్రతినిధి**

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.సోమవారం భీమవరం పట్టణం గునుపూడి 11వ వార్డులోని అరుందతిపేట ప్రాంతంలో వృద్ధాప్య, దివ్యాంగ, వితంతు పింఛన్లను జిల్లా కలెక్టర్ చదలవాడ స్వయంగా అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారా, సకాలంలో అందుతుందా, ఎంత ఇస్తున్నారు, ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. పెన్షన్ల మొత్తంలో కొంత పొదుపు చేసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పథకం కింద జిల్లాలో సోమవారం 2,26,995 మందికి ఉదయం 6.00 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పింఛన్ల కింద జిల్లాకు రూ.97.29 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు . పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి ఆలోచన మేరకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎం మురళీకృష్ణ, మున్సిపల్ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, తహసిల్దార్ రావి రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారిని కలిసిన చిన్నర్క్కూర్ బాధితులు..

**కూనవరం ప్రజాభూమి ప్రతినిధి:**



మండలంలోని చిన్నర్క్కూర్ పంచాయతీ సర్పంచ్ సున్నం.అభిరామ్ .పిసా ఉపాధ్యక్షులు కారం. దారయ్య ,వెంకన్నగూడెం గ్రామస్తులు ధవలేశ్వరం పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి కలవడం జరిగింది వెంకన్నగూడెం గ్రామాన్ని 2021లోమా భూములకు లక్ష 15వేల రూపాయలు ఇచ్చి ఉన్నారు ఇళ్లకు సంబంధించిన సర్వే కూడా చేసి ఉన్నారు నేటికీ 16 సంవత్సరాలు సంవత్సరాలు గడుస్తుంది .ప్రతి సంవత్సరం బ్యాక్ వాటర్ రెండు మూడు వరదలతో మేము చాలా ఇబ్బంది పడుతున్నాము. ఇంకా ఈ బాధలు మాకు చాలు వర్షాలు వచ్చే నాటికి వరదలు వచ్చి వ్యవసాయం చేసే పరిస్థితి లేదు .మా గ్రామాన్ని తక్షణమే సర్వే చేసి 41.5 లో చేర్పించవలసిందిగా అధికారులకు తెలియపరచడం జరిగింది. రంపచోడవరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషనర్ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో చిన్నర్క్కూర్ సర్పంచ్ సున్నం. అభిరామ్,పిసా ఉపాధ్యక్షులు కారం.దారయ్య, వార్డు మెంబర్ గుజ్జా రాజమ్మ, రాజు, కుడియం. రామ్,సున్నం.నాగరాజు,కారం.దారయ్య చిచ్చాడి.మహేష్,కుడియం. నరసింహారావు, కుడియం. శాంతమ్మ, పండా.మహాలక్ష్మి, కుడియం. సత్తిబాబు,కుంజా. సంతోష్, కుంజా. సావిత్రి,విజయం, లక్ష్మి, సుబ్బలక్ష్మి,చంద్రయ్య, కనితి. మల్లయ్య, అనిల్,విజయ్, శివకృష్ణ,కారం.సీతయ్య,కారం.సత్యం,సోడే. నాగరాజు,కారం.వినోద్ సీతయ్య, రాధిక, సున్నం. ముత్తమ్మ, విజయం,రతీష్, బంధం.వీరభద్రం కుడియం.భద్రమ్మ కోర్స. సుబ్బమ్మ,బూబామ్మ, కారం. లక్ష్మణ్,జానకమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

.

## అంధుల మహిళా క్రికెట్ గెలుపులో కరుణ కుమారి కీలక పాత్ర, రాష్ట్రానికి గర్వకారణం..



**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..**

**ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం**

అంధుల మహిళా క్రికెట్లో భారత్ విశ్వవిజతగా నిలవడం దేశానికి గర్వకారణమని, క్రికెటర్ కరుణ కుమారి ఆ గెలుపులో కీలక పాత్ర పోషించడంఆంధ్ర ప్రజలు, మహిళలు గర్వించదగ్గ విషయమనిఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.అంధుల మహిళా క్రికెట్లో భారత్ విశ్వవిజతగా నిలిచిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు విచ్చేసిన ఆంధ్ర రాష్ట్రానికి చెందినక్రికెటర్ కరుణ కుమారి కి విజయవాడ ఎయిర్పోర్ట్ లో ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవి నాయుడు,డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,సంతోష్ కుమార్ ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూఅంగవైకల్యం శరీరానికే కానీ విజయానికి అడ్డు కాదని కరుణ కుమారి నిరూపించింది అన్నారు. అంధులకే కాదు యావత్ మహిళ లోకానికి కరుణ కుమారి ఆదర్శం,మార్గదర్శమని కొనియాడారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూఅన్ని రకాలగా అండగా ఉంటుందని అన్నారు. క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడం, క్రీడా కిట్లను సంపూర్ణంగా అందించడం, మంచి శిక్షణ నైపుణ్యం అందించడంతో పాటు అర్హులైన క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడారంగం ఎంతగానో అభివృద్ధి చెందిందని నైపుణ్యమైన శిక్షణ అందిస్తూ రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడం జరుగుతుందన్నారు.

## ఎయిడ్స్ అనేది ఒక అనారోగ్యం మాత్రమే !నేరం కాదు

**దెందులూరు నర్సింగ్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం**

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి**



స్థానిక బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని పి. రోషిని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. హెచ్ఐవి అనేది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను బలహీనపరిచే వైరస్. ఎయిడ్స్ అనేది హెచ్ఐవి సంక్రమణ యొక్క చివరి దశ .హెచ్ఐవి సోకే మార్గాలు ఆసురక్షిత లైంగిక సంబంధం, కలుషితమైన సూదులు, చిరంజీవిల వాడకం, తల్లి నుండి బిడ్డకు సంక్రమించడం, వైరస్ ఉన్న రక్తం ద్వారా వ్యాపిస్తుంది అని తెలియజేసింది.

**వ్యాపించని మార్గాలు:**సాధారణ స్పర్శ, ఆలింగణం ,దగ్గటం ,తుమ్మడం, ఒకే మరుగుదొడ్డిని వాడటం ద్వారా హెచ్ఐవి వ్యాపించదు.ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం ,వ్యాధి సోకిన వారి పట్ల సామాజిక వివక్షను తొలగించడం. ఎయిడ్స్ అనేది ఒక అనారోగ్యం మాత్రమే ,నేరం కాదు 2025 థీమ్ అంతరాయాలను అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం విద్యార్థులు రెడ్ రిబ్బన్ తో ఎయిడ్స్ ఆకారంలో నిలబడి చక్కటి అవగాహనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న మెగా పిటిఎం

**ప్రజాభూమి కుక్కునూరు**



మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని డిసెంబర్ 5న నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది అని దీనిలో భాగంగా కుక్కునూరు మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలో మెగా పేరెంట్ సమావేశానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణ ప్రసాద్ తెలిపారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో రెండో మెగా పి టీఎం నిర్వహించగా ఇప్పుడు మూడో పి టీఎం జరగనుందని రాష్ట్రంలో ని జూనియర్ కాలేజ్ ల తో పాటు సుమారు 45 వేల ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో పిటీఎం నిర్వహిస్తారు మెగా పిటీఎం నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ జారీ చేసింది అన్ని తరగతుల విద్యార్థులకు హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఈ కార్యక్రమంలో అందజేస్తారని తెలిపారు వాటిని తల్లిదండ్రులకు క్లాస్ టీచర్ చూపించి వ్యక్తిగతంగా వారితో మాట్లాడతారని తెలిపారు ఈసారి కూడా మెగా పిటీఎంలో దాతలు పూర్వ విద్యార్థులు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణ ప్రసాద్ తెలియజేశారు

## కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

**రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో కౌలు రైతులు నిరసన.**

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు**



కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఇవ్వాలని, కృష్ణా డెల్టా పరిధిలో రెండవ పంట సాగుకు అపరాల విత్తనాలు సబ్సిడీపై అందించాలని,మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం– ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో కౌలు రైతులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కౌలు రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయంలో ఎంతో కష్టపడుతున్న, నష్టపోతున్న కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని కోరారు. కృష్ణా డెల్టా పరిధిలో రెండో పంట సాగుకు అపరాల విత్తనాలు సబ్సిడీపై కొద్దిమంది రైతులకు మాత్రం అందించి చేతులు దులుపుకోవడం తగదన్నారు. రైతులందరికీ మినుములు, పెసలు విత్తనాల సబ్సిడీ అందించాలని కోరారు.మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల నాయకులు పల్లపోతు రెడ్డియ్య, ఆవాల మోహనరావు పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

## పారా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం**




ఏపీ రాష్ట్ర స్థాయి పారా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025 గుంటూరులో బిఆర్ స్టేడియం నందు సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రాధికార సంస్థ చైర్మన్ తో పాటు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని పారా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఏపీ స్టేట్ లెవెల్ పారా బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు ఉత్తమ ఆట తీరును కనబరిచి విజయదులుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సూచించారు.

## మంత్రి రామానాయుడుకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వినతిపత్రం అందజేత

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



శాఖాగ్రంథాలయ స్థల సేకరణకు కృషి చేయాలంటూ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు స్థానిక శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వినతిపత్రం అందజేశారు. గత 50 ఏళ్లుగా శాఖా గ్రంథాలయం అద్దె భవనాల్లో ఉంటూ కార్యకలాపాలు కొనసాగిస్తుందని, పాఠకులు ముఖ్యంగా విద్యార్థులు వయోవృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా స్థలాన్ని కేటాయించాలంటూ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, సభ్యులు మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో స్థల సేకరణ చేసే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. స్థల సేకరణ అనంతరం భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు, ఉపాధ్యక్షులు పీతల ఆనంద్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి. సీతారాం, కోశాధికారి మరియు కన్వీనర్ వర్ధనపు శాంతకుమారి ( లైబ్రేరియన్ ), పిఆర్ ఓ ఎం.ఎస్. వి. సాంబశివరావు, సభ్యులు సరిదే మాధవి, బైలా శ్రీధర్, మజ్జి సన్యాసినాయుడు, కొప్పినీడి కళ్యాణ కుమార్, మాడభూషి కృష్ణ ప్రసాద్, పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, చందాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మండల కమిటీ సమావేశం..


**ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం**



పోలవరం మండలం కన్నాపురం అడ్డరోడ్ సమీపంలో ఉన్న ఎస్ ఎస్ ఎస్ కళ్యాణ మండపం లో సోమవారం జనసేన పార్టీ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. పోలవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుణపతి చిన్ని అధ్యక్షతన జరిగిన సమావేశంలోజనసేనపార్టీ మండల కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు , సీనియర్ నాయకులు తో కలిసి పలు కీలక అంశాలను చర్చించారు. గ్రామ , మండల కమిటీ నిర్వహణ గురించి సూచనలు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామ , మండల కమిటీ , జనసేన నాయకులు కార్యకర్తలు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. జనసేన జెండా, పవణ్ కళ్యాణ్ సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకు తీసుకు వెళ్లే విధంగాజనసేన నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపతి చిన్ని, పార్టీ మండల ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి, నాయకులు కొణతాల ప్రసాద్, నియోజకవర్గ ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఆటపాక వెంకటేశ్వరరావు (ఏవి) కాకి మణికంఠ, మామిడిపల్లి వరప్రసాద్, కరిబండి గన్నిరాజు, సిద్ధన రామకృష్ణ,పాయం వెంకట సాయి,, మామిడిపల్లి స్వాతి, అని శెట్టి రాదయ్య, బర్రి పోసారావు, సిహెచ్ సీతయ్య, కాకిమళ్ల మణికంఠ, సతీష్, కొల్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

## నూతన నిర్మాణ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

**ప్రజాభూమి ప్రతినిధి,పోలవరం**



పోలవరం మండలం పోలవరం పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నూతనంగా నిర్మించే డ్రైనేజీ పనులను ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. పెద్ద రామాలయం వీధిలో డ్రైనేజీ నిర్మాణ పనులకు ట్రైకార్ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. పోలవరం పంచాయతీ పరిధిలో డ్రైనేజీల నిర్మాణం కోసం జిల్లా పరిషత్ నిధులనుండి 50 లక్షల రూపాయలు వ్యయంతో 11 చోట్ల పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప, టిడిపి పోలవరం మండల అధ్యక్షులు మంగిన కొండ, జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, కృష్ణారావుపేట సొసైటీ అధ్యక్షులు కొనతాల ప్రసాద్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, టిడిపి నాయకులు ఆకుల రాజా, పట్నాల నారాయణరావు, నల్లా రాంబాబు, ఎడ్ల వినోద్, బెజవాడ గోపి, కూటమి నాయకులు పాల్గొన్నారు..

ప్రజాభూమి
జనరల్ 19
మంగళవారం 02 ,డిసెంబర్ 2025

## ప్రభుత్వ వైద్య రంగంలోకి సేవలందించేందుకు ముందుకు రావాలి



**మంత్రిగా తాను కూడా మెడికల్ స్టూడెంట్‌నే- మంత్రి సత్యకుమార్ యాదవ్**
**వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు**
**ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ**

వైద్య విద్యను పూర్తి చేశాక ప్రభుత్వ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. నిరుపేదలకు సేవ చేసే భాగ్యం ప్రభుత్వ వైద్య రంగంలో కలుగుతుందన్నారు. 'నన్ను డాక్టర్ ని చేయాలని నా సోదరి తపన పడింది...కానీ ఆరోగ్య శాఖా మంత్రినయ్యాను. మంత్రి అయ్యాక వైద్యారోగ్య శాఖకు సంబంధించి అనేక విషయాల్ని డాక్టర్లు, ప్రొఫెసర్లు, సిబ్బంది నుంచి ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. నేను కూడా మెడికల్ స్టూడెంట్‌నే...' అని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. కృష్ణా జిల్లా చిన అవుట్‌పల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్దార్ధ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వైద్యరంగానికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.సమాజంలో ఏ వృత్తికీ లేనంత గౌరవం, ప్రాధాన్యత వైద్య వృత్తికి ఉందన్నారు. రానురాను వైద్య వృత్తిలో విలువలు తగ్గుతున్నాయని, వ్యాపారమైపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య విద్యనభ్యసించిన మీరంతా అంకిత భావంతో పనిచేయాలన్నారు. వైద్య వృత్తికి మానవతావాదాన్ని, సేవాభావాన్ని అద్ది ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడిననాడే వైద్యులకు గౌరవం పెరుగుతుందన్నారు. పదేళ్ల కాలంలో 73,000 ఎంబిబియస్ సీట్లు రావడంలోనూ, పీజీ సీట్లు రెండు రెట్లు పెరగడంలోనూ ప్రధాని మోడీ కృషి ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ స్కీంను తీసుకొచ్చి, ఖరీదైన చికిత్సల్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ దిశానిర్దేశంలో 2047 నాటికి అభివృద్ధిలో దేశం రెండో స్థానానికి చేరుకోవడం ఖాయమన్నారు. జీవితంలో వినోదం అవసరమని, వినోదమే జీవితం కాదనే వాస్తవాన్ని నేటి యువత తెలుసుకోవాలని, భారత నిర్మాణంలో యువతే కీలక పాత్ర పోషించాలని మంత్రి హితవు పలికారు. యువత గురుతర బాధ్యతను గుర్తు చేసిన మంత్రి వైద్య విద్యార్థుల్ని తన ప్రసంగంతో ఎంతగానో ఉత్తేజపరిచారు.

**పునాదుల్లోనే మెడికల్ కాలేజీలు:**గత ప్రభుత్వ హయాంలో అట్టహాసంగా చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అరకొర వసతులు నెలకొన్నాయని, మరికొన్ని కాలేజీలు పునాదులకే పరిమితమయ్యాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా దుయ్యబట్టారు. రూ.8,500 కోట్లకు గాను, కేవలం రూ.1550 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఖర్చుపెట్టిందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. పేద వైద్య విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యనందించాలన్న ఉద్దేశంతోనే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పీపీపీ విధానంలో చేపట్టడం వల్ల గతంలో ఉన్న ఆలిండియా కోట్ల సీట్ల కేటాయింపు ఉండదని, దీంతో 110 సీట్లు అదనంగా రాష్ట్ర విద్యార్థులకు దక్కుతాయన్నారు. ప్రస్తుతమున్న ప్రభుత్వాసుపత్రుల్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని మంత్రి స్పష్టం చేశారు. డాక్టర్ పిన్నమనేని సిద్దార్ధ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ (మేజర్) ఎమ్మీ భీమేశ్వర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.అనిల్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ సీవీ రావు, సిద్దార్థ అకాడమీ ప్రెసిడెంట్ మాలినేని రాజయ్య, సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.వైద్య విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## గద్దలా పంచాయతీ నిధులు తన్నుకుపోయాడు

**జగన్ పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విసుర్లు**
**సానిపల్లిలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత**
**రూ.38 లక్షలతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం**

**ప్రజాభూమి ప్రతినిది,రొద్దం/పెనుకొండ** : సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో పంచాయతీలకు ఎప్పటికప్పుడు నిధులందిస్తూ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ గద్ద పంచాయతీల నిధులు తన్నుకెళ్లిపోయిందని విమర్శించారు. పెనుకొండ నియోజక వర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 18 విలేజ్ క్లినిక్ లకు కూటమిప్రభుత్వం రూ.10.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ప్రతి నెలా ఒకటో తేదీన సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారని తెలిపారు. రొద్దం మండలంలోని సానిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి మంత్రి సవిత పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.38 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పెన్షన్ల పండుగ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో భాగంగా 63.26 లక్షల మందికి రూ. 2,738 కోట్లు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 2.63 లక్షల మందికి రూ.115 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.18 కోట్లు పంపిణీ చేశామన్నారు. రొద్దం మండలంలో 7,325 మందికి రూ.3.50 కోట్లు, సానిపల్లిలో 346 మందికి రూ.15 లక్షలు అందజేశామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన అందజేసే ఈ పెన్షన్ల పండగ కార్యక్రమంలో స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు పాల్గొని లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పెన్షన్లు అందజేస్తుంటారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా అందజేసిన సందర్భాల్లేవన్నారు.

**త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్లు అందజేస్తాం**రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 8,190 మందికి స్పౌజ్ పెన్షన్లు అందజేశామని మంత్రి సవిత తెలిపారు. జిల్లాలో 435 మందికి, పెనుకొండ నియోజక వర్గంలో 56 మందికి స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. ఇంకా అర్హులున్నారని, వారందరికీ త్వరలో నూతన పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. పెన్షన్లతో పాటు ఇళ్లులేని పేదలకు సొంతిల్లు కట్టించి ఇస్తామని, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు.

**18 విలేజ్ క్లినిక్ లకు రూ.10.50 కోట్లు మంజూరు:**నియోజక వర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 18 విలేజ్ క్లినిక్ లకు కూటమి ప్రభుత్వం రూ.10.50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి సవిత తెలిపారు. నల్లూరులో రూ.20 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మిస్తున్నామన్నారు. వాటితో పాటు రొద్దంలో రూ.8.50 కోట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత 73 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తొమ్మిది ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, 44 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. నల్లూరు నుంచి కల్లుకుంట్ల కు రూ.4.50 కోట్ల వంతెన నిర్మించామన్నారు. కల్లుకుంట్ల నుంచి పెద్దగువ్వలపల్లి వరకూ 75 లక్షలతో సీసీ రోడ్డు, డీఆర్ కొట్టాలలో రూ.2.03 కోట్లతో వంతెన, రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.2.50 కోట్లతో రొద్దం-చిన్నగువ్వలపల్లి చేపట్టిన రోడ్డు పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు. ఆసుపత్రికి అదనపు గది నిర్మాణానికి రూ.50 లక్షలు వెచ్చిస్తున్నామన్నారు. దొడగడ్డలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. %ూ+దీ% నగర్ నుంచి మడకశిర వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద రొద్దం మండలంలో 86 మందికి రూ.కోటీ 10 లక్షలు అందజేశామన్నారు. సానిపల్లిలో ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చితీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**జగన్ గద్ద పంచాయతీ నిధులు తన్నుకెళ్లిపోయింది**గత ప్రభుత్వం జగన్ గద్ద పంచాయతీ నిధులను తన్నుకెళ్లిపోయిందని మంత్రి సవిత విమర్శించారు. దీనివల్ల జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. దీనివల్ల పంచాయతీల్లో అభివృద్ధి పనులు జోరందుకున్నాయన్నారు.

**ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు**అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, ఫ్రీ బస్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటుతో తమ బిడ్డలకు ఉపాధి లభిస్తోందని, వలస వెళ్లాల్సిన దుస్థితి తప్పిందని సానిపల్లి గ్రామస్తులు ఆనందం వెలిబుచ్చినట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంవిజయవంతం.!



**ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి**

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి బైపాస్ రోడ్డు లోని వై ఎస్ ఎం ఆర్ కళ్యాణ మండపము నందు సోమవారంకాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఐరాల లోకేష్ రెడ్డి అధ్యక్షతననిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ,చిత్తూరు జిల్లా అబ్జర్వర్ డాక్టర్ జయకుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్‌లోకేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు బలోపేతం చేస్తూ రాబోవు రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గాన్ని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని తెలియజేశారు.అనంతరంముఖ్య అతిథిగావిచ్చేసిన డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఇన్చార్జిగా ఎవరైతే మీకు బాగుంటుంది అనిపిస్తే వారి పేర్లు మా దగ్గర ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లోకేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ పి సి సి వైస్ ప్రెసిడెంట్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ దుర్గారెడ్డి రాంభూపాల్ రెడ్డి,ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్‌డాక్టర్ దామోదర్ , చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ పోటుగాడి భాస్కర్, చిత్తూరు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మరియు చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ టిక్కీ రాయల్ తోపాటు నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి పింఛన్లు అందిస్తున్నాం..

**అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్..**
**నగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**
**ప్రజాభూమి ప్రతినిది,మచిలీపట్నం**



పింఛనుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పింఛన్లు అందిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సోమవారం ఉదయం మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ తదితర నాయకులతో కలిసి నగరంలోని 16వ డివిజన్లో పర్యటించి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. డయాలసిస్ పేషంట్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రూ. 10 వేలు, అదేవిధంగా పక్షవాతం బాధితుడు చందాల ఆదినారాయణ వరప్రసాద్ కు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 15 వేల పింఛను అందించారు. మంత్రి లబ్ధిదారులతో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు డివిజన్లోని ఐదు రోడ్ల




సెంటర్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన పల్లపోతు సురేంద్ర, మానేపల్లి పుల్లారావు అనే ఇరువురు లబ్ధిదారులకు సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను అందించారు.అనంతరం మంత్రి పింఛన్ లబ్ధిదారుడు చందాల ఆదినారాయణ వరప్రసాద్ గృహం వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రతి నెలలో మొదటి తారీకునే తెల్లవారుజాము నుంచి పింఛన్ల పంపిణీ పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మొదటి తారీఖున ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు వస్తే దానికి ముందు రోజునే ప్రభుత్వ యంత్రాంగం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 64 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా 2,730 కోట్లతో సంవత్సరానికి దాదాపు రూ. 35 వేల కోట్లను పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలుపుతూ, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కృష్ణాజిల్లాలో 2.30 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెల పింఛన్లు అందిస్తున్నామని, బందరు పట్టణంలో దాదాపు 18 వేల పింఛన్లు, బందరు మండలంలో 12వేల పింఛన్లు తెల్లవారుజామున మొదలుపెట్టి మధ్యాహ్నానికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు.దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు, డయాలసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, వితంతువులు, వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు చొప్పున పేదలకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆదాయ వనరులను పెంచుకొని సమయానికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలుపుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, విద్యార్థులకు తల్లికి వందనం, రైతన్నకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించి సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.పర్యటనలో భాగంగా మంత్రి ఐదు రోడ్ల సెంటర్లో హనుమకొండ లక్ష్మి నడుపుతున్న అయ్యప్ప టీ స్టాల్ ను సందర్శించి తేనీటిని సేవించారు. ఆమెతో ముచ్చటిస్తూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నాటి రోజులను గుర్తు చేసుకుంటూ డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ టీ షాపులో స్వయంగా కాఫీని తయారు చేసి వినియోగదారులకు అందించారు. సహాయంగా మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కాఫీ తయారీ ముడి పదార్థాలను డీసీఎంఎస్ ఛైర్మన్ కు అందించారు.

## మచిలీపట్నంలో అంబేద్కర్ భవనం నకు నిధులు

**త్వరలో బ్రహ్మాండమైన భవనం అంబేద్కర్ పేరుమీద నిర్మాణం**
**ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ భవన నిర్మాణం**
**అందరి అవసరాల మేరకు అంబేద్కర్ భవనం తీర్చిదిద్దుతాం**
**ప్రజాభూమి ప్రతినిది,మచిలీపట్నం**

ఎన్నాళ్ళుగానో మచిలిపట్నం పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణం నకు అడుగులు పడ్డాయి. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి ఢిల్లీలో తన పలుకుబడిని ఉపయోగించి కోల్ ఇండియా లిమిటెడ్ వారి చేత నిధులు మంజూరు చేయించి , చెప్పిన మాట మేరకు 10 కోట్ల రూపాయలతో ఒక మంచి భవనం నిర్మించబోతున్నారు.ఇందులో భాగంగా మొదటి విడతగా కోల్ ఇండియా లిమిటెడ్ వారి నుండి 4 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ కృష్ణ కలెక్టర్ గారికి ఉత్తర్వులు వెలువడ్డాయి.కేవలం మాటలు చెప్పి కాలం గడుపుకునే ఈ రోజుల్లో, చెప్పిన మాట మిద నిలబడి, మచిలీపట్నం పట్టణ ప్రజల కోరిక మేరకు ముఖ్యంగా ఎస్ సి సోదరుల కోరిక మేరకు అందరికి అందుబాటులో అన్ని రకాల వసతులతో రాజ్యాంగ నిర్మాత, మహా మనిషి, డాక్టర్ అంబేద్కర్ గారి పేరు మిద ఒక బ్రహ్మాండమైన భవన నిర్మాణం కాబోతుంది. దీనిని అందరి అవసరాలను మేరకు తగిన విధంగా తీర్చి దిద్దటానికి ఎంపి బాలశౌరి నడుం కట్టారు.

గతంలోనే పెర్కొనినట్లు సదరు భవనంలో అన్ని రకాల వసతులను, ఒక స్టడీ సర్కిల్ , సెమినార్ లు నిర్వహించడానికి అవసరమైన హాలు, స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కు, సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ నిర్వహణకు, విద్యార్థులకు, ఉద్యోగార్థులకు అవసరమైన గదుల నిర్మాణం, జరగనున్నది.గతంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి భవన్ నిర్మాణం నకు స్థానిక రాజకీయాలతో ముడిపెట్టి ఎంతకూ అవసరమైన అనుమతులు మంజూరు చేయకుండా అడ్డుపడిన వైనం మచిలీపట్నం ప్రజలందరకు తెలుసు. ఈసారి అటువంటి ఇబ్బందులు లేకుండా, స్థానిక నా.యకులు, అంబేద్కర్ గారి అభిమానులతో చర్చించి త్వరలోనే పనులకు శంకుస్థాపన గావించి భవన నిర్మాణ పనులను మొదలు పెడతామని ఎంపి బాలశౌరి ఢిల్లీ నుండి తెలియపరిచారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అంబేద్కర్ భవనం నకు మొదటి విడతగా 4 కొట్ల రూపాయలు మంజూరు చేయించిన ఎంపి బాలశౌరి కి మచిలీపట్నం పట్టణ ప్రజలు, ఎస్ సి సోదరులు, నాయకులు తమ కృతజ్ఞతలు తెలియపరిచారు.

## టిడిపివాణిజ్య విభాగ నియోజకవర్గ అధ్యక్షులుగా ఇమ్మడి రత్నాజీ

**ప్రజాభూమి దెందులూరు ప్రతినిధి**



టిడిపి వాణిజ్య విభాగగోపాలపురం నియోజకవర్గ అధ్యక్షులుగా ఇమ్మడి రత్నాజీ నియమితులయ్యారు. సోమవారం ఆయనను దెందులూరు బి.ఆర్.డి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గి శెట్టి నూకరాజు శాలువా పూలదండలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి సంఘానికి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిల్వనాధ్ మణి గుప్త సంఘ నాయకులు ఉన్నారు.

## నూతన ఫుడ్ సూపర్ మార్కెట్ షాప్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్మ సతీమణి లక్ష్మీదేవి

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రాజావారి కోటలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం క్రింద నూతనంగా ఫుడ్ సూపర్ మార్కెట్ మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సతీమణి శ్రీమతి లక్ష్మీ దేవి రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. అనంతరం షాపులో వున్న ఫుడ్ ఐటమ్స్ పరిశీలించి చాలా తక్కువ రేటుకి ఇవ్వటం చాలా బాగుంది, తక్కువ రేటుకి ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ నూతన వ్యాపారం దినదినాభివృతి జరగాలని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కొండేపూడి సూర్య ప్రకాష్ మాజీ చైర్మన్ పాద గయ క్షేత్రం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బొజ్జ సతీష్ పదో వార్డ్ కౌన్సిలర్ అన్నవరపు నగేష్ సెక్రటరీ కొరుప్రోలు శ్రీను సూరిబాబు మాజీ వైస్ చైర్మన్ పిల్లి చిన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ కేశవరపు కృష్ణ టౌన్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబు కృష్ణ సోనా బాబు డైరెక్టర్ ప్రకాష్ అధికసంఖ్యలో పాల్గొన్నారు

## నారాయణ కాలేజీలో మెరిసిన ధ్రువతార

**ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ**



**ఇంటర్ లో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన సుహాసిని**

ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ మొదటి ర్యాంక్ పొందిన సుహాసిని చౌదరి తల్లి తండ్రులను సత్కరించిన మొగలరాజపురం నారాయణ కాలేజ్ అమరావతి కాంపెస్ యాజమాన్యంఈ రోజు ఉదయం మొగలరాజపురం పి బి సిద్దార్థ కాలేజీ లో విద్యార్థిని సత్కరించిన కాలేజ్ యాజమాన్యంఅతిధులుగా పాల్గొన్న త్రి టౌన్ ట్రాఫిక్ సీఐ కిషోర్ బాబు,ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ సీఐ రామారావుమొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థి సుహాసిని చౌదరి వాయిస్ నా తల్లితండ్రుల టీచర్స్ సపోర్ట్ తో నాకు ర్యాంక్ రావడం 470 కి 468 మార్కులు రావడం సంతోషంగా ఉందినా విజయం కి కారణం అయిన నారాయణ కాలేజ్ కి నా కృతజ్ఞతలుఆబ్జెక్టివ్, ఐపీ రెండు కష్టంగా ఉన్నా ప్లానింగ్, తో విజయం సాధించాను

## నేడు ప్రదోష పూజలు, హనుమాన్ చాలీసా

**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు**

మండలం లోని సిద్ది రాజు కండ్రిగ గ్రామపంచాయతీలో కొలువై ఉన్న శ్రీ గౌరీ సమేత సోమనాధేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రదోషం పూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త జ్యోతి రాజు ప్రకటనలో తెలిపారు అదేవిధంగా గోవర్ధనగిరి గ్రామంలో వెలసిఉన్న శ్రీకృష్ణ భజన మందిరంలో కుంభాభిషేకం వార్షికోత్సవం దినం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు వైదిక మంత్రోచ్చారణ మధ్య భజనలు, పారాయణాలు జరుగుతాయని, గ్రామ ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృప పొందాలని వారు సూచించారు.

## నెల్లూరులో నాలుగో సింహం లేచింది..ఇక వేట స్టార్ట్

**నెల్లూరులో పోలీసు యాక్షన్ స్టార్ట్**
**కాలర్ ఎగరేసే పేరు మోసిన రౌడీ షీటర్లను నెల్లూరు నగర వీధుల్లో వూరేగింపు**
**ఇక పై మళ్ళీ నేరాలు చేస్తే ఖబడ్దార్**
**నెల్లూరు వి.ఆర్.సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు రౌడీ షీటర్లను నడిపించిన పోలీసులు**
**నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత పై జిల్లా వ్యప్తంగా ప్రశంసలు వర్షం**
**ఇప్పటి వరకు నెల్లూరు పోలీసు ఓ ఎత్తు..ఇక పై మరో ఎత్తు..పోలీసుల పై పెరిగిన గౌరవం**
**ఈ ఒక్క చర్యతో జిల్లాలో నేరగాళ్ళు, రౌడీలు, గూండాల గుండెల్లో గుబులు**
**ఇప్పటి వరకు నేరగాళ్లకు వార్నింగ్, కౌన్సిలింగ్ లే ఇక కర్ర క్యారియింగ్ లే..పోలీసు కోటింగ్ లే..**
**నెల్లూరులో నేరగాళ్ళు కత్తి వదిలేయండి లేకుంటే కౌంట్ డౌన్ స్టార్ట్ అయినట్టే**
**నెల్లూరు జిల్లా చరిత్రలో గుర్తుండి పోయే దినం**
**ప్రజల మీద కత్తులు దూసారు, పోలీసుల పై కత్తి దూస్తే ఇంక అంతే సంగతులు**
**ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్**



నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. నెల్లూరు నగర వ్యాప్తంగా ఉన్న పోలీసు సర్కిల్స్ లో పదే పదే నేరాలు చేస్తూ పోలీసులకు ప్రజలకు తల నొప్పిగా మారిన సుమారు 50 మంది రౌడీ షీటర్లను నగర వీధుల్లో బహిరంగంగా నడిపించారు. గత కొన్ని నెలలుగా నెల్లూరు నగరంలో వరుస హత్యలు నేరాలు జరుగుతుండడం కొన్ని సందర్భాల్లో నేరగాళ్లు ఏకంగా పోలీసుల పైనే హత్యాయత్నాలకు పాల్పడడంతో పోలీసులు సీరియస్ అయ్యారు, నెల్లూరు జిల్లాలో నేరాలు అరికట్టేందుకు గట్టిగా చర్యలు చేపడుతున్న జిల్లా ఎస్పీ అజిత మరో అడుగు ముందుకు వేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యంగా నెల్లూరు నగరంలో రౌడీ షీటర్లుగా ఉంటూ పదే పదే నేరాలకు పాల్పడుతున్న కొందరిని గుర్తించి వారిని నగరం నడి బొడ్డున ఉన్న విఆర్సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రధాన రహదారిలో నడిపిస్తూ ఇంకెవరైనా తప్పులు చేయాలన్న నేరగాళ్ల పక్కన నిలబడాలన్న అసహ్యించుకునేలా లేదా భయపడేలా రౌడీ షీటర్ల ను నగర వీధుల్లో నడిపించారు. పోలీసు యాక్షన్ లో ఇది కేవలం ఒక శాంపిల్ మాత్రమేనని ఇక మీదట ఎవరైనా నెల్లూరు నగరంలో నేరాలు చేయాలన్న కత్తి పట్టాలన్న ఒకటికి పది సార్లు ఆలోచించుకునేలా నేరగాళ్ల పై ఉక్కు పాదం మోపేలా పోలీసు చర్యలు ఉండబోతున్నాయని సంకేతాలు తెలియచేశారు.. ఒకటవ, ఐదవ, ఆరవ పట్టణ పోలీస్ స్టేషన్స్ లలోని యాక్టీవ్ గా రిపీటెడ్ గా నేరాలు చేస్తున్న సుమారు 45 మందికి పైగా నేరగాళ్ల ను రోడ్డుల మీద ఊరేగింపుగా నడిపించారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ కోటేశ్వరరావు, ఐదో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు,ఆరో పట్టణ సీఐ సాంబశివరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...